# "బాప్‌దాదా ఆశ - ఇప్పుడు బ్రహ్మాబాబా సమానంగా సంపన్నంగా మరియు సంపూర్ణంగా అయ్యే అడుగును ఉల్లాస ఉత్సాహాలతో తీవ్రం చెయ్యండి, ఇందుకు విశేషమైన ప్లాన్‌ను తయారు చెయ్యండి "

ఈరోజు బాప్‌దాదా తమ మధురాతి మధురమైన, ప్రియాతి ప్రియమైన పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. అందరి హృదయాలనుండి వాహ్ బాబా వాహ్ అని వెలువడుతుంది, అలాగే బాబా నోటినుండి కూడా వాహ్ పిల్లలు వాహ్ అన్న మాటలే వెలువడుతున్నాయి. ఈరోజు నలువైపుల ఉన్న పిల్లలను కూడా బాప్‌దాదా చూస్తున్నారు, అందరి మనసులలో బ్రహ్మాబాబా పట్ల స్నేహము కనిపిస్తుంది. అందరి హృదయాలలో ప్రేమ అలలు కనిపిస్తున్నాయి. బాబా హృదయంలో కూడా పిల్లలందరి పట్ల ప్రేమ అలలు వస్తున్నాయి. ఈ ప్రేమ అలౌకికమైన ప్రేమ. మెజారిటీ పిల్లలు ప్రేమ శక్తితోనే నడుస్తూ ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. బాబాకు పిల్లలందరి పట్ల ప్రేమ కలుగుతుంది మరియు హృదయపూర్వకంగా పిల్లలందరి కోసం ఇదే వెలువడుతుంది - మధురమైన పిల్లలు, ప్రియమైన పిల్లలు. పిల్లలందరినీ బాబా మూడు సింహాసనాలకు అధికారులుగా చేసారు. తెలుసు కదా! పూర్తి కల్పంలో ఏ ఆత్మ కూడా మూడు సింహాసనాలకు యజమానిగా అవ్వలేదు కానీ శ్రేష్ఠ ఆత్మలైన మీరు మూడు సింహాసనాలకు యజమానులుగా అయ్యి ఎంతటి ఆత్మిక ప్రేమలో, నషాలో ఉంటారు! ప్రతి ఒక్కరూ స్వయాన్ని ప్రశ్నించుకోండి, ఇంతటి సంతోషము, ఇంతటి ఆత్మిక నషా సదా స్మృతిలో ఉంటుందా? 'సదా' అన్న పదము సదా గుర్తుంటుందా? బాప్‌దాదాకు 'అప్పుడప్పుడు' అన్న పదము ఇష్టముండదు.

మరి ఈరోజు అందరూ సమ్ముఖంలో ఉన్నవారైనా కావచ్చు, తమ తమ స్థానాలలో కూర్చున్న వారైనా కావచ్చు కానీ అందరినీ బాబా అయితే చూస్తున్నారు, దూరంగా ఉన్నాకానీ బాబా ఎదురుగా ఉన్నట్లే. పిల్లలందరూ ఈరోజు విశేషంగా బ్రహ్మాబాబా స్నేహంలో ఇమిడి ఉండటాన్ని బాబా చూసారు. కష్టాన్ని కూడా సహజంగా చేసేది స్నేహము. బాప్‌దాదా పిల్లలందరితో ఎంతో స్నేహము చేస్తారు. పురుషార్థీలే కావచ్చు కానీ బాబా పిల్లలే కదా. మరి పిల్లల నోటి నుండి 'సదా' అన్న పదము వెలువడాలని ఈరోజు బాప్‌దాదా ఆశిస్తున్నారు. వీలవుతుందా? ఇప్పటి నుండి 'సదా' అన్న పదము సహజము అని భావించేవారు, లక్ష్యము పెట్టుకుంటే లక్షణాలు వచ్చేస్తాయి ఎందుకంటే బాప్‌దాదా సహయోగిగా ఉన్నారు, అలా భావించేవారు చేతులెత్తండి. వాహ్ వాహ్! వాహ్ పిల్లలూ వాహ్! చప్పట్లు కొట్టండి.

బాప్‌దాదా కేవలం ఎదురుగా ఉన్నవారినే కాదు, నలువైపుల ఉన్న పిల్లలను చూసి ప్రేమతో వాహ్ పిల్లలు వాహ్! అని అంటున్నారు. ఎలా అయితే మెజారిటీ పిల్లలు బాప్‌దాదాపై హృదయపూర్వక ప్రేమలో నంబర్‌వన్‌గా ఉన్నారో అలాగే సదా విజయి, ఇందులో కూడా అప్పుడప్పుడు అన్న పదము తొలగిపోవాలి. ఇది వీలవుతుందా? వీలవుతుందా? ఇందులో చేతులెత్తండి. చేతులు పొడవుగా ఎత్తండి, ఊపండి. చేతులైతే చాలా బాగా ఊపుతున్నారు. బాప్‌దాదా పిల్లల ధైర్యాన్ని చూసి సంతోషిస్తున్నారు. పిల్లలు ఒక్కొక్కరిపై బాబాకు, ఇద్దరు బాబాలకు, బాప్‌దాదా ఇరువురికీ హృదయపూర్వక ప్రేమ సదా ఉంది మరియు సదా ఉంటుంది. ఒకవేళ నడుస్తూ నడుస్తూ కొంచెం మాయ దాడి చేసినా కానీ బాబా ప్రేమ మాత్రం సమాప్తం కాదు. పైగా, వీరికి ఎక్స్‌ట్రా సహయోగమును, ప్రేమను ఇచ్చి ఎగిరేట్లు చెయ్యండని తోటి పిల్లలకు బాప్‌దాదా చెప్తారు. ఇప్పుడు బాప్‌దాదా ఏమి ఆశిస్తున్నారంటే, సమయము గురించి అయితే అందరికీ తెలిసిందే. సమయము ఎక్కడకు వెళుతుంది అన్నది అందరికీ తెలుసు. కావున సమయాన్ని చూస్తూ బాప్‌దాదా 'అకస్మాత్తు' గురించి చెప్పిన విషయాలను గుర్తు చేసుకోండి. పిల్లలు ఒక్కరు కూడా వెనుక ఉండిపోకూడదు అన్నది బాప్‌దాదా మనసులోని ఆశ. కలిసి ఉండాలి, కలిసి వెళ్ళాలి. స్థూలంగా కలిసి ఉండటము కాదు, మనసు ద్వారా సదా శ్రీమతంపై నడవడమే సదా తోడుగా ఉండటము. ఇప్పుడు సమయ ప్రమాణముగా, ప్రేమ ఉన్నప్పుడు కలిసి ఉండాలి అని అనుకుంటారు కదా, కలిసి ఉండటము స్థూలంగా అయితే వీలు కాదు కానీ బాబా ఏదైతే కోరుకుంటున్నారో, పరివారం ఏదైతే కోరుకుంటుందో అందులో సమానంగా మరియు తోడుగా నడుచుకోండి, ఇదే కలిసి ఉండటము.

ఎలా అయితే బాప్‌దాదా వద్దకు నలువైపుల నుండి పిల్లలందరి ప్రేమ అలలు చేరుకున్నాయో అలాగే బాప్‌దాదా శుభ ఆశ ఏమిటంటే ప్రతి రోజూ అమృతవేళ నుండి రాత్రి వరకు మనసు, వాచ, కర్మణల ద్వారా ఏ కార్యాలైతే చేస్తారో వాటిలో 'బాబా చెప్పింది నేను చేసింది సమానంగా ఉందా' అన్నది పరిశీలించుకోండి. ఇది వీలవుతుందా? ఈజీయేనా? రోజూ మురళి బాబా చెప్పింది. మరి ప్రతి ఒక్కరూ 'బాబా చెప్పింది నేను చేసింది ఒకటిగా ఉందా' అని పరిశీలించుకోండి. ఇది కష్టమైతే కాదు కదా ఎందుకంటే ప్రతి ఒక్కరూ రాత్రి పడుకునే ముందు తమ రోజువారీ రిజల్టును పరిశీలించుకుంటూనే

ఉండి ఉండవచ్చు కదా. పిల్లలైన మీరు సంపన్నంగా అయ్యి సమయాన్ని సమీపంగా తీసుకురావాలని ఇప్పుడు బాబా కోరుకుంటున్నారు. 'రండి పిల్లలూ, కలిసి రాజ్యంలోకి వెళ్దాము' అని బ్రహ్మాబాబా కూడా ఆహ్వానిస్తున్నారు. ముక్తి ద్వారాలను తెరిపించి ఆత్మలను కూడా ముక్తి పాత్రను వహించనివ్వండి. కొందరికి రాజ్యము, కొందరికి ముక్తి.

ఈరోజు అమృతవేళ నుండి స్నేహ మాలలు అన్ని వైపుల నుండి చాలా చేరుకున్నాయి. బాప్‌దాదా అందరికీ, పంపిన వారికి అభినందనలు తెలుపుతున్నారు. ఇప్పుడు ఏమి చెయ్యాలి? సంపన్నంగా మరియు సంపూర్ణంగా అవ్వాలన్న బాప్‌దాదా మరియు పిల్లల కోరిక అనే అడుగును ఇప్పుడు తీవ్రం చెయ్యండి. మీకు కూడా ఇష్టమే కదా! తమ సోదరసోదరీల దుఃఖము, అశాంతులను వింటే మంచిగా అనిపించదు కదా. ఇప్పుడు పరస్పరం కలుసుకుని ఇతర విషయాలకు సమయము ఇవ్వకుండా ఈ ప్లాన్‌ను ఆలోచించండి. నలువైపుల సంపన్నంగా మరియు సంపూర్ణంగా అవ్వాలన్న ఉల్లాస ఉత్సాహాలు ఉండాలి. నా పిల్లలు ప్రతి ఒక్కరూ నా సమానంగా సంపన్నంగా అవ్వాలి అని బ్రహ్మాబాబా కోరుకుంటున్నారు. బ్రహ్మాబాబా యొక్క ఈ ఆశను పూర్తి చేస్తారు కదా! ఈరోజు బ్రహ్మాబాబా నలువైపుల ఉన్న పిల్లలపై స్నేహము మరియు శక్తుల అలలను మరియు శుభ సంకల్పాల అలను వ్యాపింపజేసారు. బాబా కూడా పిల్లలకు బ్రహ్మ బాబాపై ఉన్న ప్రేమను చూసి, ఈరోజు పూలు వెదజల్లే రోజు కదా, మరి బాబా కూడా శుభ ఆశల పూలను, "చెప్పడము మరియు చెయ్యడము" అనే ఆశల పుష్పాలు కాక తీవ్ర పురుషార్థము అనే పుష్పాలను నలువైపుల ఉన్న పిల్లలపై చల్లుతున్నారు. అచ్ఛా.

బాప్‌దాదా పిల్లలు ప్రతి ఒక్కరికీ, క్రొత్తగా వచ్చిన వారైనా కావచ్చు, మొదటి సారి వచ్చినవారు లేవండి. మెజారిటీ సగంమంది క్రొత్తవారే ఉన్నారు. వచ్చినవారు బాప్‌దాదా ప్రియస్మృతులను చాలా-చాలా స్వీకరించండి. బాప్‌దాదా సంతోషిస్తున్నారు కానీ అద్భుతము చేసి చూపించండి. అచ్ఛా. చూస్తున్నాము, పిల్లలందరినీ ఎదురుగా చూస్తున్నాము, అక్కడున్నా, చివరిలో ఉన్నాకానీ ఇందులో (బాప్‌దాదా ఎదురుగా టి.వి పెట్టి ఉంది) ఎదురుగా ఉన్నట్లుగానే కనిపిస్తున్నారు. పిల్లలు ఒక్కొక్కరూ బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులను స్వీకరించండి. ఇప్పుడు పరివర్తన త్వరత్వరగా చెయ్యాల్సి ఉంటుంది. వచ్చేసారు, ఇందుకు అభినందనలు, ఇప్పుడు పురుషార్థము చేసి ముందు నంబరు తీసుకుని అభినందనలు పొందండి. అచ్ఛా, కూర్చోండి. మంచిది, వస్తూ ఉండండి.

**సేవ టర్న్ పంజాబ్ జోన్ వారిది:-** మంచిది, వచ్చారు. పంజాబ్‌పై బ్రహ్మాబాబాకు చాలా ప్రేమ ఉండేది. ప్రత్యేకంగా పంజాబ్‌లో తిరుగుతూ ఉండేవారు. బ్రహ్మాబాబా అన్ని స్థానాలకు వెళ్ళలేదు కానీ కొన్ని స్థానాలకు వెళ్ళారు, అందులో కూడా పంజాబ్‌కు వెళ్ళినప్పుడు బాబా డైరెక్టుగా తమ వరదానాన్ని ఇచ్చారు. పంజాబ్ విశేషత ఏమిటంటే కుమారీలు, టీచర్లు చాలామంది తయారయ్యారు. ధైర్యమున్నవారు, భయపడేవారు కాదు. అంతే కదా టీచర్లూ! ధైర్యవంతులే కదా, భయపడేవారు కాదు కదా. లేదు కదా. చివరకు అందరూ, ఎంత పెద్దవారైనా చివరకు 'జై శివ శక్తులు' అని అనవలసిందే. సేవలో అయితే బాప్‌దాదా ప్రతి ఒక్కరినీ చూస్తున్నారు, అందరూ చేస్తున్నారు, చేస్తూ ఉంటారు కానీ ఒక్క విషయము అన్ని జోన్ల కోసం ఏదైతే బాప్‌దాదా చెప్పారో, సర్టిఫికేట్ తీసుకోవడం గురించి, అది ఇప్పటి వరకు ఏ జోన్ కూడా తీసుకోలేదు. ఇప్పుడు పంజాబ్ నంబర్ వన్‌లోకి వెళ్ళాలి. ఒకరు చెప్పడము, అందరూ ప్రేమతో చెయ్యడము. ఎలా అయితే స్థూలంగా ఒకరికొకరు సహకరించుకుంటారో అలాగే సంస్కారాల మిలనములో కూడా ప్రత్యక్ష ఫలాన్ని చూపించండి. సరేనా! ఇప్పుడు ఆ నంబర్ ఇంకా రాలేదు, ఇప్పటి వరకు ఏ జోన్ నుండీ ఈ రిజల్టు రాలేదు. పంజాబ్ చేస్తుంది. చేస్తుంది కదా? టీచర్లు చేతులెత్తండి. టీచర్లు చాలామంది ఉన్నారు. చాలా మంచిది. బాప్‌దాదా సంతోషిస్తున్నారు.

**డబుల్ విదేశీయులు:-** విదేశీయులు, కానీ బాప్‌దాదా విదేశీ పిల్లల ఉల్లాస ఉత్సాహాలను చూసి సంతోషిస్తున్నారు అంతే కాక మధువనానికి వచ్చి ప్రతి ఒక్కరూ తమ పురుషార్థంలో ఎడిషన్ చేసుకోవడాన్ని చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. మీరందరూ వచ్చినవారు విశేషంగా ఏదో ఒక విషయంపై అటెన్షన్ పెట్టారు కదా! ఇక ముందు ఇది చెయ్యాలి-ఇది చెయ్యకూడదు, రెండింటి స్పష్టీకరణ తీసుకుని వెళ్తారు. అటెన్షన్ ఇస్తారు కూడా మరియు నిమిత్తంగా ఉన్నవారు అటెన్షన్‌ను ఇప్పిస్తారు కూడా, ఇందుకు బాప్‌దాదా సంతోషిస్తున్నారు. అటెన్షన్ ఉంచి కొందరు పరివర్తన కూడా చెందుతున్నారు, ఈ రిజల్టును బాప్‌దాదా చూసారు. మధువనానికి రావడము అంటే ఏదో ఒక విషయంలో ప్రోగ్రెస్ జరగడము అని భవిష్యత్తు కోసం అటెన్షన్ ఉంచండి. చేతులెత్తండి. ఏదో ఒక పరివర్తన చేసుకుని వెళ్ళండి. సరేనా, సమ్మతమేనా? బాప్‌దాదా ప్రేమ కూడా ఉంది ఎందుకంటే డబుల్ సేవను చేస్తూ కూడా కొంతమంది పిల్లలు మంచి తీవ్ర పురుషార్థాన్ని చేస్తూ ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు, సదా మొదటి నంబరే తీసుకుంటూ ఉండండి. నడుస్తున్నాము, కాదు. నంబర్ ఏమిటి? వస్తున్నాము, క్లాసు వింటున్నాము అని కాదు. ప్రతిరోజూ ప్రోగ్రెస్ ఏమి చేసాము? మురళి వినడము,

ధారణ చెయ్యడము, ఇందుకు ప్రూఫ్ పరివర్తన. మంచిది, బాప్‌దాదా సంతోషిస్తున్నారు. చేస్తున్నారు, ఇక ముందు కూడా చేస్తూ ఉంటారు. మంచిది. చేతులు ఊపండి. బాప్‌దాదా అందరినీ చూస్తున్నారు ఎందుకంటే ఇందులో (టి.వి.లో) ప్రత్యేకంగా వస్తుంది కదా. చూడండి, డ్రామా అనుసారంగా పిల్లలు రావడానికి 100 సంవత్సరాల ముందే సైన్సు వృద్ధి చెందింది, ఇప్పుడు కూడా చూడండి, ఈ సైన్సు మీకు ఉపయోగపడుతుంది. మంచిది కదా. అచ్ఛా. పిల్లలందరూ, వెనుక ఉన్నవారు కూడా మేము బాప్‌దాదా ఎదురుగా ఉన్నాము మరియు బాప్‌దాదా మాకు ప్రియస్మృతులను తెలుపుతున్నారు అని భావించండి.

**కలకత్తావారు అన్ని స్థానాలలో పూలతో అలంకరణ చేసారు:-** బాగా చేస్తారు, మనస్ఫూర్తిగా చేస్తారు, కష్టపడతారు కూడా, కావున ప్రత్యేకముగా బాప్‌దాదా తరపున వీరికి రెండ్రెండు టోలీలు మరియు 6 పండ్లు ఇవ్వండి. ఎవరైతే శ్రమ చేసారో వారికి ఫలితము లభించవలసిందే కదా. ఇకపోతే అంతా బాగుంది, మనసుతో చేస్తారు, అది మనసుకు మంచిగా అనిపిస్తుంది. అభినందనలు. సేవ చేసారు, ఒకటి-వచ్చారు, రెండు-సేవ చేసారు, కావున అభినందనలు. అచ్ఛా.

ఇప్పుడు నలువైపుల ఉన్న పిల్లలను బాప్‌దాదా చూస్తున్నారు, వారు కూడా బాప్‌దాదాను చూస్తున్నారు, మరి అందరికీ చాలా-చాలా తీవ్ర పురుషార్థీ, ఆలోచించారు మరియు చేసారు, దీనినే తీవ్ర పురుషార్థము అని అంటారు. కావున ఎవరైతే తీవ్ర పురుషార్థీ పిల్లలు ఉన్నారో వారందరికీ బాప్‌దాదా తీవ్ర పురుషార్థమునకు అభినందనలు తెలుపున్నారు దానితో పాటు ముందుకు సాగేందుకు కూడా అభినందనలు తెలుపుతున్నారు. అచ్ఛా.

ఈరోజు అందరినీ కలిసాము కదా. చూడండి, ఒక్కొక్కరితో ఎదురుగా కలవడం కుదరదు కదా, ఒక్కొక్కరినీ దూరంగా కూర్చున్నవారిని కూడా ప్రక్కన అనుభవం చేస్తూ ప్రియస్మృతులను ఇస్తున్నారు. అచ్ఛా. ఇప్పుడు ఏమి చెయ్యాలి?

**బాప్‌దాదా దాదీ జానకి గారికి పూలమాలను వేసారు:-** ఏమి చెయ్యను, మీరు చెయ్యడం లేదు. అందరూ మంచిగా చేస్తున్నారు. ఎవ్వరైతే నిమిత్తంగా అయ్యారో వారు మంచిగా చేస్తున్నారు. విన్నారా! (దాదీ జానకిగారు కొంతమంది సోదరసోదరీల స్మృతిని బాబాకు అందించారు)ో, బాప్‌దాదా అమృతవేళ పర్యటనకు బయలుదేరినప్పుడు వారి వద్దకు వస్తారని వారికి చెప్పండి. (నారాయణ్ దాదా హాస్పిటల్‌లో ఉన్నారు) సేవ జాగ్రత్తగా చెయ్యండి మరియు ప్రియస్మృతులను కూడా ఇవ్వండి.

**మోహిని అక్కయ్య అహ్మదాబాద్ హాస్పిటల్ నుండి స్మృతిని పంపారు:-** ఎంతటి అనారోగ్యం ఉన్నాకానీ బాప్‌దాదా గుర్తుంటే అనారోగ్యం తగ్గిపోతుంది. ఎంతగా ప్రయత్నించి స్మృతిలో ఉంటారో, అంతగా రోగము సగం తగ్గిపోతుంది. ఆ మందుల్లాగా మొదటి మందు ఈ స్మృతి. చేస్తున్నారు, చేస్తూ ఉంటారు. మంచిది. అయినా కూడా ఇంత సహనం చేసే ధైర్యం ఉంది. బాగుంది, బాగైపోతారు.

**నిర్మల్‌శాంత దాదీ గదిలో ఉన్నారు:-** ఇప్పుడు కూడా గదిలో వింటారు. వారు గుర్తు చేస్తారు మరియు బాబా కూడా ప్రియస్మృతులను అందిస్తారు. నారాయణకు బాబా తరపునుండి టోలీ పంపండి.

అందరికీ బాబా స్మృతిని ఇస్తూ ఉండండి. మంచిది. ఢిల్లీవారు కూడా మంచి పురుషార్థాన్ని చేస్తున్నారు. (బ్రిజ్ మోహన్ అన్నయ్య శివ జయంతి కార్యక్రమం గురించి తెలియజేసారు) బాగా కలిసి చెయ్యడం వలన సందేశం వ్యాపిస్తుంది. మూలమూలల చేయవలసి ఉంటుంది కానీ కలిసి చేస్తే నలువైపులకు వ్యాపిస్తుంది. మంచిది, అందరికీ, ఢిల్లీవారందరూ 'నాకు ప్రియస్మృతులు లభించాయి' అని భావించండి. (రమేష్ అన్నయ్యతో) ఆరోగ్యం బాగుందా? చాలా మంచిది. (స్టూడియో సేవను ఎలా వృద్ధి చెయ్యాలి) అందుకోసం ఒక గ్రూపును తయారు చెయ్యండి. కొంతమందితో కూడిన సేవా కమిటీని తయారు చెయ్యండి. వారికి పైన ఎవరిని కావాలంటే వారిని ఉంచండి, తర్వాత రిజల్టును అడుగుతూ ఉండండి, అనుకున్నది జరిగిందా లేదా అని రిజల్టును చూడండి. ఏదైనా సమస్య ఉంటే వారు కూడా దాని పరిష్కారం చెయ్యవచ్చు. రాత్రి 5 నిమిషాలైనా కూర్చుని అభినందనలు తెలపండి, ఉల్లాసపడతారు. కృషి చెయ్యవలసి ఉంటుంది కదా. అచ్ఛా. అందరికీ స్మృతిని ఇవ్వండి.

యజ్ఞ నివాసి బాప్‌దాదా పిల్లలంటే అందరికీ ప్రేమ ఉంటుంది. బాప్‌దాదాకు నిమిత్తంగా అయిన పిల్లలు ఎవరైనా కావచ్చు, దాదీలు నిమిత్తమయ్యారు, వారికి కూడా బాబా విశేషంగా ఆశీర్వాదాలు ఇస్తారు. ఆశీర్వాదాలతోటే వారు నడుస్తున్నారు మరియు నడిపిస్తున్నారు. విశేషంగా ఆశీర్వాదాలు స్పెషల్‌గా నిమిత్తంగా ఉన్నవారికి, సోదరి కావచ్చు, సోదరుడు కావచ్చు, కానీ ఏ కార్యం కోసం నిమిత్తంగా అయినా కానీ వారికి స్పెషల్ ఆశీర్వాదాలు లభిస్తాయి, లభిస్తూ ఉంటాయి. అచ్ఛా.

# "తండ్రి స్నేహంలో ఇమిడిపోతూ, శక్తులతో మనసును నియంత్రిస్తూ సదా మన్‌జీత్, జగత్‌జీతులుగా అవ్వండి"

ఈరోజు బాప్‌దాదా పిల్లలు ప్రతి ఒక్కరినీ చూసి హర్షిస్తున్నారు. పిల్లలందరూ, సమ్ముఖంలో ఉన్నా, దూరంగా ఉన్నా కానీ బాప్‌దాదా స్నేహంలో లవ్‌లీనమై ఉన్నారు. బాప్‌దాదా కూడా పిల్లలందరి స్నేహాన్ని చూసి హర్షిస్తున్నారు. పిల్లలు ప్రతి ఒక్కరి ముఖము స్నేహములో ఇమిడి ఉంది మరియు బాప్‌దాదా కూడా పిల్లలందరినీ చూస్తూ, లవ్‌లీన్ పిల్లలను చూస్తూ, స్నేహంలో ఇమిడి ఉన్న పిల్లలను చూస్తూ సంతోషిస్తున్నారు. పిల్లలందరిలో మూడు వరదానాలను చూస్తున్నారు. ఒకటి, తండ్రి స్వరూపంలో వారసత్వపు వరదానము; రెండు, శిక్షకుడి రూపంలో శ్రేష్ఠమైన శిక్షణా వరదానము; మూడు, గురువు రూపంలో వరదానాల వరదానము. మూడు వరదానముల స్వరూపమును చూసి హర్షిస్తున్నారు. ఇక్కడ కూర్చున్నవారైనా, దూరంగా ఉన్నవారైనా కానీ పిల్లలందరూ స్నేహములో లవ్‌లీనమై ఉన్నారు. తండ్రి కూడా పిల్లల స్నేహంలో లవ్‌లీనమై ఉన్నారు. ఈ స్నేహము పిల్లలందరినీ లవ్‌లో లీనమైన అనుభవాన్ని చేయిస్తుంది. ఈ స్నేహము అశరీరిగా చేసేందుకు సాధనము.

బాప్‌దాదా పిల్లలందరినీ చూసి హర్షిస్తున్నారు. ఏ పాటను పాడుతారు? వాహ్ పిల్లలూ వాహ్! ఈ స్నేహము అశరీరిగా చేసేది. పిల్లలను చూసి బాబా ఏమంటారు? వాహ్ పిల్లలూ వాహ్! సదా ఈ స్నేహంలోనే ఇమిడి ఉండండి, ఈ పరమాత్మ స్నేహము ప్రతి ఒక్కరినీ పరమాత్మ ప్రేమలో ఇమిడ్చేది. పిల్లలు ప్రతి ఒక్కరి నయనాలలో బాప్‌దాదా పిల్లల భాగ్యాన్ని చూస్తున్నారు. ఈ ఒక్క జన్మలో 21 జన్మల భాగ్యాన్ని తయారు చేసుకుంటున్నారు. ప్రతి ఒక్కరి మనసులలో పరమాత్మ ప్రేమ అనుభవం అవుతుంది. ఈ పరమాత్మ ప్రేమ ఒక్క జన్మలోనే ఎంత శ్రేష్ఠంగా చేస్తుందంటే ఆత్మ లవ్‌లీన్‌గా అయ్యి, అశరీరిగా అయ్యి, తన ఇల్లు అయిన పరంధామానికి వెళ్ళడంతోపాటు తన రాజ్యానికి కూడా అధికారిగా అవుతుంది.

ఈరోజు బాప్‌దాదా పిల్లలకు విశేషమైన వరదానమును ఇస్తున్నారు - సదా బాబా స్నేహంలో ఇమిడిపోతూ మన్‌జీత్ జగత్‌జీతులుగా అవ్వండి. సదా మనసుకు యజమానిగా అయ్యి మన్‌జీత్‌గా అవ్వండి. మనసుకు యజమానిగా అవ్వడం కష్టమని కొందరు భావిస్తారు కానీ బాప్‌దాదా అంటారు, మనసును మీరు 'నా మనసు' అని అంటారు కదా, ఎలా అయితే నా కర్మేంద్రియాలు అన్నప్పుడు అవి కంట్రోల్‌గా ప్రతి కార్యాన్ని చేస్తాయో అలా మన్‌జీత్ జగత్‌జీతులుగా అవ్వడము కూడా కష్టము కాదు. ఈరోజు బాప్‌దాదా పిల్లలు ప్రతి ఒక్కరినీ మన్‌జీత్, జగత్‌జీతులుగా చేయాలనుకుంటున్నారు. మనసును శక్తులతో నియంత్రిస్తూ మన్‌జీతులుగా అవ్వవలసిందే. బాప్‌దాదా పిల్లలందరినీ ఈరోజు సదా మనసుకు యజమానులుగా, మన్‌జీత్ జగత్‌జీతులుగా చేయాలనుకుంటున్నారు. నాది, నా వాటికి యజమానిని, యజమానిగా అయ్యి ఎలా కావాలంటే అలా మనసును నడిపించండి, అప్పుడు సంతోషంగా ఉంటారు. ఎలా అయితే ఈ చేతులు, కాళ్ళను ఆర్డర్ అనుసారంగా నడిపిస్తారు కదా, ఎందుకంటే నావి కదా, అలాగే మనసును కూడా శక్తి స్వరూపమై నడిపించగలరు కావున యజమానిగా అయ్యి నడిపించండి అప్పుడు మన్‌జీత్ జగత్‌జీతులుగా అయిపోతారు. ఈ సంగమ సమయంలో పరమాత్మ తండ్రి ద్వారా వరదానాలు లభిస్తూ ఉంటాయి. వరదాత అయిన తండ్రి పిల్లలందరి జోలెను వరదానాలతో నింపుతారు. ఒక్క జన్మలో అనేక జన్మల భవిష్యత్తును తయారు చేసుకోవచ్చు.

అనేక ఆత్మలు ఈరోజు ఇంటికి చేరుకోవడాన్ని బాప్‌దాదా చూసారు. బాప్‌దాదా అందరికీ ఎంతో స్నేహము మరియు శక్తి రూపంలో అభినందనలు తెలుపుతున్నారు. దానితోపాటు వరదానాలను కూడా ఇస్తున్నారు. వరదానము ఏమిటి? సదా శక్తి స్వరూప ఆత్మగా అయ్యి ఈ కర్మేంద్రియాలను నడిపించే మాస్టర్‌గా అయ్యి, మన్‌జీత్ జగత్‌జీత్‌గా అయ్యి, సదా సంతోషంగా ఉండండి మరియు సంతోషాన్ని పంచండి ఎందుకంటే ఈరోజు విశ్వంలోని ఆత్మలు తమ తమ కార్యాలను చేస్తూ సంతోషానికి బదులుగా అనేక పరిస్థితులలో స్వయాన్ని బలహీనంగా భావిస్తున్నారు. బలహీనతను శక్తిగా మార్చండి. సంతోషాన్ని పంచండి. ప్రపంచ పరిస్థితినైతే చూస్తూనే ఉన్నారు కానీ స్వయాన్ని అతీతంగా మరియు తండ్రికి ప్రియంగా చేసుకుని ఆ ప్రేమలో లవ్‌లీన్ అవ్వండి. అచ్ఛా.

ఈరోజు వచ్చినవారు లేవండి. ఈరోజు ప్రత్యేక ఆహ్వానంపై వచ్చినవారిని లేపండి. (వి.ఐ.పిల పుష్పగుచ్ఛం వచ్చింది) తమ ఇంటికి వచ్చినందుకు బాప్‌దాదా పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. మీ ఇల్లుగా అనిపిస్తుందా? అనిపిస్తుంటే చేతులెత్తండి. పిల్లలను చూసి బాప్‌దాదా కూడా హర్షిస్తున్నారు మరియు వాహ్ పిల్లలూ వాహ్! అన్న పాటను పాడుతున్నారు ఎందుకంటే ఈరోజు మీ సంతోషకర జీవితము ప్రపంచానికి అవసరము. మరి ఒక్కొక్కరూ అనేక ఆత్మలకు పరిచయాన్ని ఇచ్చి ఒకప్పుడు భారతదేశము ఎలా అయితే ఉన్నతంగా ఉండిందో అలా తయారు చెయ్యండి. బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. మీరందరూ మీ పరివారాన్ని చూసి సంతోషిస్తున్నారు కదా! చూడండి, రెండ్రెండు చేతులెత్తుతున్నారు. చాలా మంచిది. మీ తండ్రిని, మీ పరివారాన్ని కలుసుకోవడానికి మీ ఇంటికి వచ్చారు. సంతోషాన్ని ఎప్పుడూ పోగొట్టుకోవద్దు; సంతోషంగా ఉండండి మరియు సంతోషాన్ని పంచండి - ఈ వరదానమునే బాప్‌దాదా ఇస్తున్నారు.

**సేవ టర్న్ కర్ణాటక జోన్ వారిది, 11 వేలమంది వచ్చారు:-** బాప్‌దాదా ఇంతమంది పిల్లలను చూసి వాహ్ పిల్లలూ వాహ్!

అన్న పాటను పాడుతున్నారు. ప్రతి ఒక్క జోన్ తమ జోన్‌ను ముందుకు తీసుకువెళ్ళే ప్రయత్నంలో ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. ఇలా జోన్లవారీగా వచ్చే సిస్టమ్ కూడా పిల్లలందరికీ అనేకమందిని తీసుకువచ్చే ఛాన్సును ఇస్తుంది. బాప్‌దాదా కూడా పిల్లలు ఒక్కొక్కరినీ చూసి సంతోషిస్తున్నారు. చూడండి, సగం క్లాసు ఒక్క జోన్‌నుండి వచ్చినవారే. బాప్‌దాదా కర్ణాటక జోన్‌కు విశేష వరదానమును ఇస్తున్నారు – సదా పరస్పరంలో కలుసుకుంటూ అద్భుతాన్ని చేసి చూపిస్తారు. ఏ ప్రోగ్రామును చేసినా అద్భుతంగా చేయండి. బాప్‌దాదాకు కర్ణాటక జోన్ అంటే ఎందుకు ఇష్టము? ఎందుకంటే కర్ణాటక నుండి సేవ ఎంతో విస్తారంగా పెరుగుతుంది, పెరుగుతూనే ఉంటుంది. కర్ణాటక వారికి బాప్‌దాదా ఇదే వరదానమును ఇస్తున్నారు–సదా సంతోషంగా కర్ణాటకలోని సోదరసోదరీలందరికీ పరమాత్మ సందేశాన్ని తప్పక అందించండి. ఎవ్వరూ మిగలకూడదు. సేవ చేస్తున్నారు, చేస్తూనే ఉంటారు, ఇందుకు బాప్‌దాదా సంతోషిస్తున్నారు. మంచిది. కర్ణాటకనుండి మొదటిసారి వచ్చినవారు నిల్చుని ఉండండి, మిగిలిన వారు కూర్చోండి. అచ్ఛా. సగం క్లాసు మొదటిసారి వచ్చినవారే ఉన్నారు. మంచిది. మీ ఇంటికి వచ్చారు కానీ బాప్‌దాదా నుండి పూర్తి వారసత్వాన్ని తీసుకుని వారసులుగా అయ్యే వెళ్ళండి. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. 'మన్‌జీత్, జగత్‌జీత్, మనసుకు యజమానులుగా అవ్వండి' అని బాప్‌దాదా ఏదైతే చెప్పారో ఆ టైటిల్‌ను ఇప్పుడు టీచర్లు తప్పకుండా తీసుకోండి. మన్‌జీత్ జగత్‌జీత్.

**డబుల్ విదేశీయులు:–** డబుల్ విదేశీయులు, బాప్‌దాదా ఇప్పుడు డబుల్ విదేశీయులు అని అనరు. డబుల్ పురుషార్థీలు అని బాప్‌దాదా అంటారు. విదేశాలు పురుషార్థంలో అటెన్షన్‌ను కూడా విశేషంగా ఇవ్వడాన్ని బాప్‌దాదా చూసారు. వచ్చిన డబుల్ విదేశీయులకు బాప్‌దాదా చాలా చాలా వరదానాలను ఇస్తున్నారు – సదా ముందుకు సాగుతూ ఉంటారు, అనేకులకు బాప్‌దాదా వరదానాలను ఇప్పిస్తూ ఉంటారు. సేవ పట్ల ఆసక్తి చాలా బాగా ఉంది, దానితోపాటు స్వయాన్ని ముందుకు తీసుకువెళ్ళే పురుషార్థము కూడా బాగా జరుగుతూ ఉండటాన్ని బాబా చూసారు కావున బాప్‌దాదా విశేషంగా డబుల్ ప్రేమను ఇస్తారు. ఎక్కడ ఎవరు ఉన్నాకానీ వారు అటెన్షన్ ఉంచి టెన్షన్ ఫ్రీగా ఉంటారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు, ముందుకు వెళ్తున్నారు, వెళ్తూ ఉంటారు. ఒక్క బాబా తప్ప మరెవ్వరూ లేరు, ఈ పురుషార్థంలో అటెన్షన్ ఉంది. ఈ అటెన్షన్ టెన్షన్‌ను సమాప్తం చేస్తుంది. కావున బాప్‌దాదా డబుల్ విదేశీయులకు డబుల్ ప్రేమను ఇస్తున్నారు.

మరి అందరూ భవిష్యత్తు కోసం ఏ లక్ష్యాన్ని తీసుకుంటారు? 'స్వయం శక్తిశాలిగా అయ్యి ఇతరులకు కూడా బాప్‌దాదా పరిచయాన్ని ఇచ్చి వారసులుగా చేసే సేవను చేస్తాము' అన్న లక్ష్యాన్ని అందరూ పెట్టుకోవాలి. ఇప్పుడు ప్రతి సెంటరుకు వచ్చే సోదరసోదరీలను వారస క్వాలిటీవారిగా తయారు చెయ్యండి. సదా బాబాతో కలిసి ఉంటూ అనేకులను కూడా బాబాకు సహచరులుగా చేసేవారే వారస క్వాలిటీవారు. నలువైపుల సేవను మంచిగా వృద్ధి చేస్తున్నందుకు బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ప్రతి ఒక్కరికీ ఉల్లాసము ఉంది. ఢిల్లీలో ప్రోగ్రామును తయారు చేసారని బాప్‌దాదా విన్నారు అలాగే శివరాత్రికి ప్రతి జోన్‌వారు కనీసం తమ పట్టణంలో శివరాత్రికి శివబాబాకు కనీస పిల్లలు తయారయ్యేలా ప్రోగ్రామును తయారు చెయ్యండి. ప్రోగ్రామునైతే అందరూ చేస్తారు కానీ ప్రతి ప్రోగ్రామునుండి ఎంతమంది వారసులు తయారయ్యారు, సమీపంవారు ఎంతమంది వచ్చారు, ఈ రిజల్టును కూడా తియ్యండి. ఇకపోతే, ఈరోజు బాప్‌దాదా చెప్పినట్లుగా అందరూ మన్‌జీత్, జగత్‌జీతులుగా తప్పకుండా అవ్వాలి. మనసులోని వ్యర్థ సంకల్పాలను సమాప్తం చేసి వ్యర్థానికి వీడ్కోలు ఇవ్వండి లేకపోతే వ్యర్థ సంకల్పాలు కూడా సమయాన్ని పోగొడ్తాయి. మరి ఈరోజు పాఠము–మన్‌జీత్ జగత్‌జీత్‌గా అవ్వవలసిందే. నా మనసు, మరి నా వాటిపై రాజ్యము ఉంటుంది. కావున ప్రతి ఒక్కరూ ఈ స్వరూపాన్ని తమదిగా చేసుకోండి మరియు ఇతరులకు కూడా సహకారాన్ని ఇవ్వండి. వచ్చిన అతిథులు, తమ ఇంటిని చూసినందుకు బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ఇప్పుడు ఏమి చేస్తారు? మరోసారి వచ్చినప్పుడు మీరు విజిటర్లుగా కాదు, ఇంటివారిగా అయ్యి మరింత మందిని ఇంటివారిగా చెయ్యాలి. సమ్మతమేనా! ఇష్టమేనా, చేతులెత్తండి. బాప్‌దాదా చూస్తున్నారు. మంచిది. ఇప్పుడు విజిటర్లు కాదు, ఇప్పుడు ఇంటి యజమానులు, బాలకులు సో యజమానులు. విజిటర్ స్వయాన్ని విజిటర్‌గానే భావిస్తున్నారా లేక ఇంటికి బాలకులు సో యజమానులుగా భావిస్తున్నారా! మేము బాలకులు సో యజమానులము అని భావించేవారు చేతులెత్తండి. బాప్‌దాదా మీకు వేయి రెట్లు అభినందనలు తెలుపుతున్నారు. మంచిగా అనిపిస్తుంది. చూడండి, వెరైటీ గ్రూపు ఇది. ఇతరుల సేవకు నిమిత్తమైన ఇద్దరూ లేవండి. (సభలో ఇద్దరు మహాత్ములు, సన్యాసులు ఉన్నారు) బాప్‌దాదాకు చాలా ప్రియమైనవారు కావున ఇతరులను కూడా బాప్‌దాదాకు ప్రియులుగా చేసేవారు. మంచిది, మీరు కూడా మీ అనుభవంతో అనేకులను అనుభవీగా తయారు చేసేవారు.

**కుంభ మేళాలో కూడా చాలా బాగా సేవలు జరుగుతున్నాయి:–** బాప్‌దాదా కూడా విన్నారు, నిమిత్తమైన బిడ్డకు (మనోరమ అక్కయ్య) బాప్‌దాదా కోటానుకోట్ల ప్రేమను అందిస్తున్నారు. అందరూ బాగా శ్రమిస్తున్నారు. బాప్‌దాదా బిడ్డను రోజూ అమృతవేళ గుర్తు చేసుకుంటారు ఎందుకంటే గుర్తు చేసుకుంటే తనలో ఉల్లాస ఉత్సాహాలు వస్తూ ఉంటాయి మరియు ఆ ఉల్లాస ఉత్సాహాలతో చేస్తున్నారు. బాప్‌దాదాకు ఈ సమాచారము లభిస్తూ ఉంటుంది. బిడ్డకు చాలా చాలా ప్రియస్మృతులు.

అచ్ఛా–అందరూ ఇక్కడినుండి వెళ్లగానే ఏమి చేస్తారు? తమ సమానంగా చేస్తారు కదా! మన గురించి ఎవరికైతే తెలియదో

వారికి పరిచయమునిచ్చి సందేశమునైతే ఇవ్వాలి, మీరైతే మాకు చెప్పనే లేదు అన్న ఫిర్యాదు రాకూడదు అని ప్రతి ఒక్కరూ సంకల్పించండి. మీపై ఉన్న ఫిర్యాదును తప్పకుండా తొలగించుకోండి. మీ సంబంధంలో ఉన్న ప్రతి ఒక్కరికీ సందేశమును ఇవ్వడం మీ బాధ్యత. ఇంత ఉందని మాకు తెలీదు అని చుట్టు ప్రక్కలవారు, సంపర్కంలోని వారు ఫిర్యాదు చెయ్యకూడదు. ప్రోగ్రాము చేస్తున్నారు, మంచిది. శివరాత్రికి, మీ పరిచయస్థులకు శివ పరమాత్మ కార్యం జరుగుతుందని కనీసం ఇదైతే తెలియాలి. మాకైతే మీరు చెప్పనేలేదు అని ఫిర్యాదు ఉండకూడదు ఎందుకంటే సమయంపై ఎటువంటి నమ్మకమూ లేదు. ఏది జరిగినా అకస్మాత్తుగానే జరుగనుంది. 'అకస్మాత్తుగా' అన్న విషయమును అందరూ మనసులో పెట్టుకోవాలి. మీ భవిష్యత్తును మరియు ఇతరుల భవిష్యత్తును ఎంతగా తయారు చేసుకోవాలనుకుంటే అందుకు ఇదే అవకాశము. బాప్‌దాదా పిల్లలు ఒక్కొక్కరికీ అభినందనలు తెలుపుతున్నారు. ముందుకు వెళ్తున్నారు కూడా కానీ వేగాన్ని మరింత తీవ్రం చెయ్యండి. నలువైపుల ఉన్న పిల్లలు స్మృతిలో చాలా కూర్చుంటారని బాప్‌దాదా చూసారు. బాప్‌దాదా అందరి వద్దకు వెళ్ళి పిల్లలందరికీ ప్రేమను కూడా ఇస్తున్నారు మరియు ప్రేమతో పాటు అభినందనలు కూడా ఇస్తున్నారు. నలువైపుల ఉల్లాసము మంచిగా ఉంది. ఇప్పుడు దుఃఖము నుండి విడిపించండి. ఇప్పుడిక మీ రాజ్యమును రానివ్వండి. పిల్లలందరికీ విదేశాలవారు కావచ్చు, దేశంవారు కావచ్చు, గ్రామం వారు కావచ్చు, పిల్లలు ప్రతి ఒక్కరికీ బాప్‌దాదా చాలా-చాలా-చాలా స్మృతి మరియు ప్రేమను ఇస్తున్నారు.

**దాదీ జానకిగారితో:-** (బాబా, మీరు కరిగించేస్తారు) ఇప్పుడు చాలా సేవను చేస్తారు. చేస్తూ ఉన్నారు, ఇంకా చేస్తారు కూడా. సేవకు నిమిత్తంగా ఉన్నారు. నడుస్తుంది, శరీరము నడుస్తుంది, బాగా నడుస్తుంది.

**మోహిని అక్కయ్య ఇప్పుడు లోటస్ హౌస్‌లో ఉన్నారు:-** మంచిది, లెక్కాచారాలను సమాప్తం చేసుకున్నారు, ఇప్పుడింకా డబుల్ పురుషార్థము చేసి ముందుకు వెళ్తారు. ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్ళవలసిందే. బాప్‌దాదా చాలా చాలా చాలా ప్రియస్మృతులను ఇస్తున్నారు. (మోహిని అక్కయ్యతో పాటు ఉన్న తోటి సేవాధారులు కూడా స్మృతిని ఇచ్చారు) సేవాధారులు ప్రేమతో సేవను చేసారు అందుకు అభినందనలు కానీ ముందు కూడా ఇలా నిర్విఘ్నంగా తయారు చేసి అసలు ఏమీ జరగలేదు అన్నట్లుగా తయారు చెయ్యండి.

**పర్‌దాదీతో:-** బాగున్నారు. మీ ముఖము బాబాను గుర్తు తెప్పిస్తుంది. మీరు మాట్లాడినా మాట్లడకపోయినా కానీ మీ ముఖము సేవ చేస్తుంది.

**నిర్వైర్ అన్నయ్యతో:-** ఇప్పుడు సేవ చెయ్యాలి, అలా సెలవు ఇవ్వము. వీరందరూ నిమిత్తము. సేవకు ఇంకా ఎంతో అవకాశము ఉంది. చెయ్యండి, బాగా చెయ్యండి. (మీరు తోడుంటే తప్పకుండా చేస్తాము) చెయ్యవలసిందే.

**కుంజ్ దాదీ అహ్మదాబాద్ హాస్పిటల్ నుండి స్మృతిని పంపారు:-** వారికి స్మృతిని ఇవ్వండి, మొదటినుండి వారు బాబాకు గారాల బిడ్డ. ఇప్పటికీ ప్రేమ మరియు గారాబము శరీరాన్ని నడిపిస్తున్నాయి. బాప్‌దాదా దృష్టి ఉంది, సేవ మంచిగా చేసారు.

(దేశ విదేశాలలోని అనేకమంది సోదరసోదరీలు స్మృతిని పంపారు) ఎవరైతే స్మృతిని పంపారో వారికి పదమా పదమా రెట్లు రెస్పాండ్ చేస్తున్నాము. అచ్ఛా.

**బృజ్ మోహన్ అన్నయ్యతో:-** ప్లాన్ మంచిగా తయారు చేసారు. సహజము కదా, అందరూ సంతోషిస్తారు. అహింస అనే మంచి అంశమును ఎంచుకున్నారు ఎందుకంటే ఇప్పటికీ అహింసను సగంమంది ఒప్పుకుంటారు. అహింస అని విని మరింత అటెన్షన్‌ను ఇస్తారు.

**రమేష్ అన్నయ్యతో:-** (నారి సురక్ష యాత్రను శివరాత్రినాడు ప్రారంభిస్తాము) మంచిది, సంగఠన రూపంలో సందేశాన్ని పెంచండి. ఈసారి అన్ని సెంటర్లు కలిసి ఉల్లాస ఉత్సాహాలతో సేవను చెయ్యండి. వర్తమాన సమయంలో ఏ టాపిక్ అయితే ఉందో దానిని తీసుకోండి. మీరు ఎలా ఆలోచిస్తున్నారో అది మంచిగా ఉంది. ఎటువంటి టాపిక్‌ను నలువైపుల ఎంచుకోవాలంటే వీరు ప్రపంచ వాతావరణాన్ని బాగు చెయ్యాలనుకుంటున్నారు అని అనిపించాలి. ఈరోజుల్లో బ్రహ్మాకుమారీలపై అందరికీ ప్రేమ ఉంది, ముందు వారేదైతే అనేవారో, ఇప్పుడు సేవను చూసి, వృద్ధిని చూసి సంతోషిస్తున్నారు.

(రమేష్ అన్నయ్య 80వ జన్మదినాన్ని జరపుకుంటున్నారు) అభినందనలు.

**డా. బనారసి అన్నయ్యతో:-** మీవంటి సహచరుడిని తయారు చెయ్యలేదు. ఇప్పుడు కూడా సహచరుడిని తయారు చెయ్యలేదు. వీరు తమవంటి సహచరుడిని తయారు చెయ్యాలి ఎందుకంటే ఎక్కడికి వెళ్ళినా కానీ వెనుక ఎవ్వరూ ఉండరు. అప్పుడు రోగులకు సౌకర్యంగా ఉండదు. (ప్రతాప్ అన్నయ్య ఉన్నారు) ప్రతాప్ అన్నయ్య అయితే తమ పనిలోనే ఉన్నారు కదా, వీరిలా ఫ్రీగా లేరు. సరేనా.

**"కర్మయోగి జీవితంలో తీవ్ర పురుషార్థం ద్వారా ప్రతి సబ్జెక్టులో సదా సంతుష్టంగా మరియు సంతోషంగా ఉండండి. తమ సంతోషమయ, దివ్యగుణ సంపన్న ముఖముతో సంతోషాన్ని అనుభవం చేయించండి"**

ఈరోజు బాప్‌దాదా ఖజానాలతో సంపన్నమైన తమ పిల్లలను చూసి హర్షిస్తున్నారు. ఆది నుండి ఎన్ని ఖజానాలు లభించాయి! మొదట జ్ఞాన ఖజానా లభించింది, దీనితో పిల్లలందరూ తాము నిండుగా అయ్యి ఇతరులను కూడా ఈ ఖజానాతో నింపుతున్నారు. జ్ఞాన ఖజానా – అందరినీ బంధించే బంధనాల నుండి ముక్తి చేసి బంధనముక్తిగా, దుఃఖము, అశాంతినుండి ముక్తి చేసేది. రెండవ ఖజానా యోగము, దీనితో అనేక శక్తులు ప్రాప్తించాయి. మూడవది ధారణ ఖజానా, దీనితో చాలా–చాలా గుణాల ప్రాప్తి కలిగింది. కానీ అన్నిటికన్నా అతి పెద్ద ఖజానా ఈ సంగమ సమయ ఖజానా. దీని మహత్వము చాలా గొప్పది ఎందుకంటే సంగమ సమయంలోనే తండ్రి శివబాబా, తండ్రి రూపంలోనూ లభిస్తారు, శిక్షకుని రూపంలోనూ లభిస్తారు మరియు సద్గురువు రూపంలోనూ లభిస్తారు. ఈ సంగమయుగంలో ఒక్క జన్మలో 21 జన్మల వారసత్వము లభిస్తుంది, ఆ వారసత్వంలో జన్మ జన్మలకూ ఎటువంటి దుఃఖము, అశాంతి ఉండదు. అంతే కాక సంబంధాల విషయంలో, ఏ పరివారమైతే లభిస్తుందో ఆ పరివారము అతీతంగా మరియు ప్రియంగా ఉంటుంది. పరస్పరంలో లభించే ఈశ్వరీయ స్నేహము పూర్తి కల్పంలో లభించదు. మరి సర్వ ఖజానాలతో నిండుగా అయినట్లే కదా! అయ్యారు కదా? చేతులెత్తండి.

కావున బాప్‌దాదా ఈరోజు ఖజానాలకు యజమానులు, ఖజానాలతో సంపన్నంగా ఉన్న పిల్లలను చూస్తున్నారు. హృదయంనుండి ఏమని వెలువడుతుంది? వాహ్ పిల్లలూ వాహ్! పిల్లలు ప్రతి ఒక్కరూ తండ్రికి ప్రియంగా అయ్యారు. పిల్లలైతే చాలామంది ఉన్నారు, వేర్వేరు స్థానాలలో కూర్చుని కూడా మిలనం చేస్తున్నారు. చూస్తున్నారు. కానీ బాప్‌దాదా ఈరోజు నలువైపుల దూరదూరాల వరకు, ఖజానాలతో సంపన్నంగా ఉన్న తమ పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. పిల్లలు కూడా ఖజానాలను చూసి సంతోషంగా ఉంటారు. సదా ప్రాప్తుల నషాలో సంతోషంగా ఉంటారు. బాబా కూడా పిల్లలను చూసి, పిల్లల సౌభాగ్యాన్ని చూసి సంతోషిస్తున్నారు.

చూడండి, ఈరోజు కూడా పిల్లలు ఎంతో సంతోషంగా ఇక్కడకు పరుగు పరుగున చేరుకున్నారని బాప్‌దాదా విన్నారు. (26 వేలమంది కన్నా ఎక్కువమంది సోదర సోదరీలు చేరుకున్నారు). ఎక్కువమంది వచ్చిన కారణంగా కొంతమంది పిల్లలు టెంట్‌లో పడుకోవలసి వచ్చిందని కూడా బాప్‌దాదా విన్నారు. బాప్‌దాదా అన్ని వైపుల ఉన్న టెంట్‌లను కూడా చూసారు. ఈ గ్రూప్ యొక్క ఒక విశేషత ఏమిటంటే చిన్నవారైనా, పెద్దవారైనా, విశేషమైనవారైనా, సాధారణమైన వారైనాకానీ ఎవ్వరూ టెంట్‌లో పడుకోలేదు, అందరూ సంతోషమనే పరుపుపై పడుకుంటున్నారు. అందరి మనసులలో వాహ్ బాబా వాహ్! అన్న పాట వినిపిస్తుంది. కొంతమందికి కష్టంగా ఉంది కానీ ఎక్కడ ప్రేమ ఉంటుందో అక్కడ నేలపై పడుకున్నా కానీ సంతోషాల ఆకాశంలో ఉన్నట్లుగా అనిపిస్తుంది. కావున బాప్‌దాదా ఈ గ్రూపుకు ప్రత్యేకమైన అభినందనలు తెలుపుతున్నారు. అందరి ముఖాలు సంతోషంగా కనిపిస్తున్నాయి. అందరూ ఎంతో ఉల్లాస ఉత్సాహాలతో క్లాసులు వినడాన్ని కూడా బాప్‌దాదా చూసారు. బాప్‌దాదా అన్నీ వింటారు. ఇక్కడకు జోన్ హెడ్స్ ఎవరైతే వచ్చారో వారందరూ లేవండి. జోన్ హెడ్స్. మీరు తీసుకువచ్చిన సోదర సోదరీలు సంతోషంగా ఉన్నారా? సంతోషంగా ఉన్నట్లయితే చేతులెత్తండి. మంచిది. బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు మరియు మీ అందరికీ విశేషమైన అభినందనలు కూడా తెలుపుతున్నారు. బాప్‌దాదా ఎవరికైనా భవిష్యత్తు కోసం అటెన్షన్ ఇప్పిస్తారు కానీ, వచ్చిన మీ పిల్లలందరి సహనశక్తిని చూసి బాప్‌దాదా పిల్లలు ఒక్కొక్కరికీ పదమారెట్ల ప్రేమను ఇస్తున్నారు. ఇప్పుడు ఎవరైతే వచ్చారో వారందరూ తమ సహనశక్తిని, సంతోషంగా ఉండే రికార్డును బాగా చూపించారు. ఎవరికైనా అనారోగ్యం కలిగిందా? ఒకరిద్దరికి అయ్యి ఉండవచ్చు. కానీ బాప్‌దాదా స్పెషల్‌గా అటువంటి పిల్లలకు తమ సహనశక్తికి బహుమతిగా హృదయపూర్వక అతి ప్రేమను అందిస్తున్నారు. ఇప్పుడు ఏమి చెయ్యాలి?

(సేవ టర్న్‌లో బెంగాల్, బీహర్, అస్సాం, ఒరిస్సా, నేపాల్, తమిళనాడు నుండి 18వేల మంది వచ్చారు)

ఇప్పుడు బాప్‌దాదా పిల్లలు ప్రతి ఒక్కరినీ తీవ్ర పురుషార్థిగా చూడాలనుకుంటున్నారు. తీవ్ర పురుషార్థి అంటే అన్ని సబ్జెక్టులలో తమ పురుషార్థంతో సంతుష్టంగా ఉండటము. ఇప్పుడు పిల్లలందరి ముఖములో శక్తులు మరియు సంతోషము కనిపించాలని బాప్‌దాదా పిల్లలందరినుండి ఆశిస్తున్నారు. ఎందుకంటే రోజురోజుకూ ప్రపంచంలో దుఃఖమైతే పెరగనుంది. కానీ ఇటువంటి దుఃఖ సమయంలో మీ సంతోషమయ, దివ్యగుణ సంపన్న ముఖమును చూసి వారికి కొద్ది సమయమైనా సంతోషము అనుభవమవ్వాలి. పిల్లలు ప్రతి ఒక్కరి ముఖములో ఆ ఈశ్వరీయ స్నేహము, ఈశ్వరీయ ప్రేమ, ధైర్యాన్ని పెంచే

ప్రేమ, సంతోషము అనుభవం అవ్వాలి. కొంతమంది అంటారు, మామూలుగా అయితే మేము సంతోషంగానే ఉంటాము కానీ కర్మయోగి జీవితంలో కొంచెం కర్మలో తేడా వస్తుంది అని. కర్మలో తేడా రాకూడదు. కర్మ చేస్తూ కూడా 'నేను కర్మయోగి ఆత్మను. శరీరాన్ని నడిపించే, శరీరానికి యజమానిని' అన్న అటెన్షన్ సదా ఉండాలి. కావున ప్రతి క్షణం, కర్మ చేసినా చేయకపోయినా కానీ కర్మ చేస్తున్న సమయంలో కూడా నేను కర్మను చేయించే ఆత్మను అని ఆలోచించండి. కానీ ఎటువంటి ఆత్మను? బాబాకు అతి ప్రియమైన సంతానమును. పరమాత్మకు ప్రియ సంతానమును. యజమానిగా అయ్యి ఈ శరీరాన్ని నడిపించే, సదా బాబా స్మృతి హృదయంలో ఇమిడి ఉండే సంతానమును. కావున, కర్మయోగిగా అయ్యి కర్మను చేస్తున్నానా అని ప్రతి ఒక్కరూ స్వయాన్ని పరిశీలించుకోండి. కర్మయోగి అయితే యోగం బాబాతో ఉంటుంది. అప్పుడు బాబా 'సదా ఫాలో ఫాదర్' అని చెప్తారు. తండ్రి సదా తోడుగా ఉన్నప్పుడు మరి ఈ గ్రూపు ఏమి చేస్తుంది? ఇప్పుడు మీ మీ స్థానాలకు వెళ్ళి మీ ముఖముతో ఎంతో సంతోమయ ముఖాన్ని అనుభవం చేయించండి ఎందుకంటే ఈరోజు ప్రపంచంలో సంతోషం తగ్గుతూ ఉంది, వారికి మీ ముఖము సంతోషాన్ని అనుభవం చేయించాలి. మున్ముందు దుఃఖము, అశాంతి పెరగనున్నాయి. ఇంత వినడానికి, కోర్సు తీసుకోవడానికి సమయం లభించదు కానీ మీ ముఖము వారికి సంతోషాన్ని అనుభవం చేయించాలి. వీలవుతుంది కదా! వీలవుతుందా? చేతులెత్తండి. ఇన్ని స్థానాలనుండి వచ్చిన ప్రతి ఒక్కరూ సంతోషాన్ని పంచాలన్న లక్ష్యాన్ని పెట్టుకోండి. సదా సంతోషము, అప్పుడప్పుడూ కాదు ఎందుకంటే సంతోషము యొక్క విశేషత ఏమిటంటే, ఇతర ఏ వస్తువైనా ఇతరులకు ఇస్తే మీ వద్ద అది తగ్గిపోతుంది. మీ వద్ద రెండు వస్తువులున్నాయి, ఒకటి ఇచ్చేస్తే ఒకటి తగ్గినట్లే కదా. కానీ పూర్తి ప్రపంచంలో ఒకవేళ సంతోషాన్ని మీరిస్తే అది తగ్గుతుందా లేక పెరుగుతుందా? ఇటువంటి సంతోషము మీ దగ్గర ఉంది. కావున ఇప్పుడు అన్ని ఆత్మలకూ సంతోషాన్ని పంచండి. డబుల్ లాభము ఉంది, మీకూ పెరుగుతుంది, వారికీ పెరుగుతుంది.

మరి ఈరోజు విశేషంగా ఈ పనిని గుర్తుంచుకోండి – సంతోషాన్ని పంచాలి. ఒకవేళ మీ దగ్గర సంతోషం లేదు, ఏదో ఒక విషయం కారణంగా సంతోషం వెళ్ళిపోయింది అని అనుకోండి, అప్పుడు మీరు బాబానుండి సంతోషాన్ని తీసుకుని మీరు కూడా సంతోషంగా ఉండండి మరియు ఇతరులకు కూడా సంతోషాన్ని ఇవ్వండి. మరి ఇప్పుడు అందరూ ఏమి చేస్తారు? ముందు కూడా వినిపించాము, తీవ్ర పురుషార్థిగా అవ్వండి. నడుస్తున్నాము అనకండి, ఎగరండి. మరొక విషయము, బాప్‌దాదా అటెన్షన్ ఇప్పించి ఉన్నారు, 'అప్పుడప్పుడూ' అన్న పదాన్ని సమాప్తం చెయ్యండి. సంతోషం ఉంది అంటారు కానీ అప్పుడప్పుడూ సమాప్తమైపోతుంది అని అంటారు. ఇప్పుడు 'అప్పుడప్పుడూ' అన్న పదాన్ని సదా కోసం ఇక్కడ వదిలేసి వెళ్ళండి. వదిలి పెట్టగలరా? వదులుతారా? చేతులెత్తండి, వదులుతారా? బాప్‌దాదా పిల్లలందరికీ ఇప్పటినుండే సదా సంతోషంగా ఉండేందుకు అభినందనలు తెలుపుతున్నారు. మళ్ళీ అప్పుడప్పుడూ అన్న మాట అనకండి. సదా ఉండండి. మరి అందరూ సంతోషంగా ఉన్నారు కదా! సంతోషంగా ఉన్నారా? సదా సంతోషంగా ఉంటాము, ఈ ధైర్యము ఉన్నదా? అప్పుడప్పుడూ వచ్చే కొంచెం దుఃఖము, అశాంతిని ఈసారి మేము ఇక్కడే వదిలేసి వెళ్తాము, మాతో తీసుకువెళ్ళము అని ఎవరైనా అంటే, అంత ధైర్యము ఉంటే రెండ్రెండు చేతులెత్తండి. బాప్‌దాదా చాలా సంతోషిస్తున్నారు. పిల్లల ధైర్యము తండ్రి సహాయము తప్పకుండా ఉంటుంది. మరి చాలా పెద్ద జోన్ వచ్చింది కదా. బాప్‌దాదా కూడా చూసి సంతోషిస్తున్నారు. కొంచెం కష్టమయింది కానీ వచ్చారు కదా. బాప్‌దాదాకు కూడా పిల్లలను కలిసి చాలా సంతోషంగా ఉంది. బాప్‌దాదా సదా వాహ్ పిల్లలూ వాహ్! పాటను పాడుతూ ఉంటారు. అచ్ఛా. ఇప్పుడు ఒక్కొక్క జోన్‌వారు లేవండి.

**తమిళనాడు జోన్:–** తమిళనాడుకు బాప్‌దాదా విశేష వరదానాన్ని ఇస్తున్నారు – సదా ఏ కార్యం చేస్తున్నా కానీ కార్యం చేసేకన్నా ముందు బాబానుండి కార్య సఫలత కోసం స్పెషల్ వరదానాన్ని తీసుకుని బాప్‌దాదా యొక్క వరదానీగా అయ్యి ఆ కార్యాన్ని చెయ్యండి అప్పుడు సఫలత మీ జన్మ సిద్ధ అధికారము అయిపోతుంది. కార్యము చేసిన తర్వాత చెయ్యద్దు, ముందు వరదానము తీసుకుని ఆ తర్వాత కార్యము చేసినట్లయితే సఫలత మీతోటే ఉంటుంది. బాగుంది, మెజారిటీ జోన్లు సేవలో మంచి ఉల్లాస ఉత్సాహాలతో ముందుకు వెళ్ళడాన్ని బాప్‌దాదా చూసారు. సేవలో ఎంత బిజీగా ఉంటారో అంత సమయమూ శక్తి లభించడం వలన నిర్విఘ్నంగా ఉంటారు. ఒకవేళ ఏవైనా విఘ్నాలు వచ్చినాకానీ విజయులుగా అయ్యి ప్రక్కకు నెట్టేస్తారు. అన్ని జోన్లు పురుషార్థం మంచిగా చేస్తున్నాయి. ప్రతి జోన్ యొక్క లక్ష్యం చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు మరియు సదా సంతోషపరుస్తూ ఉంటారు. సరేనా.

**నేపాల్:–** బాప్‌దాదా ఈ జోన్ రిజల్టును చూసి కూడా సంతోషిస్తున్నారు. సేవ ఉల్లాసము బాగుంది అందుకే సదా కోసం సహయోగమును ఇస్తున్నందుకు, ముందుకు సాగుతున్నందుకు, వరదానీగా అయినందుకు అభినందనలు. వృద్ధి

చెందుతూ ఉండండి, వృద్ధి చెయ్యండి, బాప్‌దాదా సదా తోడుగా ఉన్నారు. అందరూ సంతోషంగా ఉన్నారా? ఉన్నారా? మంచిది, వృద్ధి ఉంది, ఇంకా వృద్ధి జరుగుతుంది.

**బెంగాల్, బీహార్, ఒరిస్సా, అస్సాం:-** ఈ జోన్ కూడా మంచి సేవను చెయ్యడంలో మరియు విద్యార్థులను పెంచడంలో ముందుకు వెళ్తుంది. వీరికి విశేషంగా ధైర్యము యొక్క వరదానము ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. ధైర్యమున్న కారణంగా తండ్రి సహాయము కూడా ఉంది మరియు ఇకముందు కూడా ఉంటుంది. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. అంతే కాక సదా అమృతవేళ అంతా చుట్టి వస్తారు. సేవాకేంద్రాల స్థానాలు మంచి వృద్ధిని పొందే పద్ధతిని బాప్‌దాదా చూసారు. బాప్‌దాదా విశేషంగా ధైర్యానికి సదా తోడుగా నిలుస్తానని వరదానాన్ని ఇస్తున్నారు.

**స్పార్క్, బిజినెస్, స్పోర్ట్స్, ఎడ్యుకేషన్, మీడియా వింగ్స్ మీటింగ్:** సగం హాలు వీరే కనిపిస్తున్నారు. అందరూ చేతులూపండి. చూడండి ఎంతమంది ఉన్నారో! సగం హాలు మీరే ఉన్నారు. మంచిది, ప్రతి వింగ్‌లో ఉల్లాస ఉత్సాహాలు ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. ఉల్లాస ఉత్సాహాల కారణంగా మంచి మంచి సేవా అవకాశాలను కూడా తీసుకుంటున్నారు. కానీ బాప్‌దాదా చెప్పిన ఒక్క విషయము ఇంకా చెయ్యాల్సి ఉంది. ప్రతి వింగ్ వారు ఇప్పటివరకూ తయారు చేసిన ముఖ్యులను, నిమిత్తులను, మంచి మంచి సహయోగులను, వారి లిస్టును ముందు పంపండి. వింగ్ స్థాపన అయినప్పటి నుండి ఇప్పటి వరకు ఎంతమంది మరియు ఎవరెవరు నిమిత్తమయ్యారు అన్న లిస్టును ఇప్పుడు ముందుగా పంపండి, తర్వాత వారందరి సంగఠన చేస్తాము. ఎవరెవరు తయారయ్యారు, ఏ గ్రూపు పెద్దగా ఉంది, భిన్న భిన్న వృత్తులవారి లిస్టు తయారు చెయ్యండి. తర్వాత వేరు చేస్తాము కానీ లిస్టును తయారు చెయ్యండి. ప్రతి ఒక్కరూ ఎంతమంది రెగ్యులర్ స్టూడెంట్లను తయారు చేసారు, ఎంతమంది సంపర్కంలోకి వచ్చారు, ఎంతమంది సహయోగులుగా అయ్యారు, ఈ లిస్టు ప్రతి వింగ్ నుండి రావాలి. సహయోగులే తయారై ఉండి ఉండవచ్చు, కానీ ఆ సహయోగుల లిస్టు రావాలి. అప్పుడు జోన్ రిజల్టు అందరికీ తెలుస్తుంది. బాగుంది కదా. చేస్తారా? లిస్టు వ్రాయవలసి ఉంటుంది. ఆ తర్వాత మీకు ప్రోగ్రాము లభిస్తుంది ఎందుకంటే శ్రమ చేస్తున్నారు కదా. వింగ్‌వారు తమ తమ సబ్జెక్టుల సేవ బాగా చేస్తూ ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. రిజల్టు కూడా బాగుంది, బాప్‌దాదా సంతోషిస్తున్నారు. చాలా బాగుంది, మంచిగా ఉంటుంది మరియు మీ రిజల్టును చూసి ఇతరులు కూడా ముందుకు వస్తారు. అందరూ చాలా-చాలా ప్రియస్మృతులను స్వీకరించగలరు.

**డబుల్ విదేశీయులు:-** ఇప్పుడు డబుల్ విదేశీయుల చాలా మంచి సంగఠన కనిపిస్తుంది. బాప్‌దాదా టైటిల్‌ను స్పష్టం చేసినందుకు విదేశీయులను చూసి బాప్‌దాదా విశేషంగా సంతోషిస్తారు ఎందుకంటే భారతదేశ సేవ చేసినంత వరకు విశ్వ సేవాధారి అన్న టైటిల్ పెట్టుకోలేము కదా కానీ విదేశీ సేవ కారణంగా 'విశ్వ సేవకుడు' అన్న బాబా పేరు నిరూపించబడింది. మెజారిటీ విదేశీయులలోని ఒక విశేషత బాప్‌దాదాకు నచ్చింది, అదేమిటంటే ఒకప్పుడు వారు తమ కల్చర్‌ను మార్చుకోవడము చాలా కష్టంగా భావించేవారు కానీ ఇప్పటి రిజల్టు ప్రకారంగా అందరూ బ్రాహ్మణ కల్చర్‌కు అలవాటు పడ్డారు. పరివర్తన శక్తిని బాగా చూపించారు. అందుకే బాప్‌దాదా డబుల్ విదేశీ స్థానాలలోని పిల్లలందరికీ అభినందనలు తెలుపుతున్నారు.

నలువైపుల ఉన్న విదేశీయులు తమ తమ ఏరియా సేవను కూడా పెంచుతున్నారు. చిన్న చిన్న స్థానాల వైపు కూడా అటెన్షన్ ఇస్తున్నారు. స్వ ఉన్నతిపై కూడా అటెన్షన్ ఉంది. పరస్పరం కలుసుకునే మధుబన్ మీటింగ్ కూడా బాప్‌దాదాకు నచ్చుతుంది. ఇప్పుడు కూడా ఇంతమంది వచ్చారు, ఒక్కొక్కరినీ చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. బాబాతో కలిసి ఇతర బ్రాహ్మణులందరూ కూడా 'వాహ్ డబుల్ పురుషార్థీలూ వాహ్! అన్న పాటను పాడుతున్నారు. బాప్‌దాదా సంతుష్టంగా ఉన్నారు. సంతుష్టమణులైన మీరు కూడా ముందుకు సాగుతున్నారు, సాగుతూ ఉంటారు. ఓం శాంతి.

ఇప్పుడు వచ్చిన సంగఠన ప్లానింగ్ బాగా చేస్తున్నారు. మీ స్థితి మరియు సేవా వృద్ధి యొక్క రెండు ప్లాన్లు బాబా వద్ద ఉన్నాయి. అటెన్షన్ ఉంది మరియు ముందుకు సాగే ఉత్సాహము కూడా ఉంది. కావున బాప్‌దాదా సంతోషిస్తున్నారు, సంతోషిస్తున్నారు, సంతోషిస్తున్నారు. అచ్ఛా.

నలువైపుల ఉన్న పిల్లలు, ఇండియావారు కావచ్చు, విదేశాలవారు కావచ్చు, నలువైపుల ఉన్న పిల్లలు ఎంతో ఉల్లాస ఉత్సాహాలతో సమయ మార్పు ఉన్నప్పటికీ ప్రేమతో కలవడాన్ని బాప్‌దాదా చూస్తున్నారు. సమయ తేడా ఉన్నప్పటికీ ఉత్సాహంగా ఉంటారు అందుకు బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ఉన్నతి కూడా ఉంది మరియు ఉన్నతి జరుగుతూ ఉంటుంది – ఈ వరదానాన్ని బాప్‌దాదా ఇస్తున్నారు. మంచి సేవను చేస్తున్నారు, జనక్ బిడ్డ నిమిత్తంగా ఉన్నారు. మంచి అటెన్షన్ ఇస్తున్నారు. తోడుగా ఎవరైతే నిమిత్తమై ఉన్నారో వారు కూడా ఏమీ తక్కువగా లేరు. ఇది బాప్‌దాదా చూసారు. మరి ఎవరైతే నిమిత్తంగా ఉన్నారో వారందరికీ విశేషమైన ప్రియస్మృతులను బాప్‌దాదా ఇస్తున్నారు, ఇంకా లభిస్తూ ఉంటాయి.

**రతన్‌మోహిని దాదీతో:-** మీరు బాధ్యతతో చేస్తున్నారు, అందుకు ప్రతిఫలం త్వరగా లభిస్తుంది. బాప్‌దాదా సంతోషిస్తున్నారు.

**దాదీ జానకితో:-** అంతా చేస్తున్నారు. (గుల్జార్ దాదీ చాలా మంచివారు) మీరు పరస్పరం మంచి ఫ్రెండ్స్.

**మోహిని అక్కయ్య:-** అభినందనలు. (ఈసారి పరిగెత్తుకుంటూ వస్తాను) జరుగుతుంది, ఏమంత పెద్ద విషయము కాదు. (బాప్‌దాదాకు పుష్పగుచ్ఛాన్ని ఇచ్చారు) మేము మీకిస్తాము.

**నిర్మల్‌శాంత దాదీతో:-** చాలా బాగా నవ్వుతారు. సేవా బలాన్ని మరియు మీ పురుషార్థ ఫలితాన్ని తింటున్నారు. బాగా చేస్తున్నారు. జోన్ చూసారా, జోన్‌ను కలిసారా! జోన్‌తో కలవండి.

**డా॥ గుప్తా గారితో:-** మంచిది, సేవ అంటే మేవా. సేవ కాదు మేవా.

**నిర్వైర్ అన్నయ్యతో:-** అద్భుతం చేసారు. మీ ధైర్యము, తండ్రి సహాయము. అచ్ఛా.

**బృజ్ మోహన్ అన్నయ్య:-** (ఢిల్లీలో చాలా పెద్ద ప్రోగ్రాము చేస్తున్నాము, ఇద్దరు దాదీలూ రావాలని మేము కోరుకుంటున్నాము. ఆ సమయంలో తుఫాను వస్తుందని సమాచారము ఉంది. మేము టెంట్లు వేస్తున్నాము) సాక్షిగా అయ్యి డ్రామాను చూడండి, అందరూ నిశ్చింతగా ఉండండి. ఏది జరగేదుందో అది జరుగుతుంది, కానీ మీరు క్షేమంగా ఉండండి. ముందు నుండే తెలుసు కదా మరి దాని అనుసారంగా ఏర్పాట్లు చేసుకోండి. (శాంతి అక్కయ్య అనారోగ్యంతో ఉన్నారు, వారు తమ స్మృతిని పంపారు) వారికి విశేషంగా బాప్‌దాదా తరపున ప్రియస్మృతులను ఇవ్వండి. (రుక్మిణి దాదీ కూడా స్మృతిని ఇచ్చారు) ఢిల్లీలో బాగా సేవ చేసారు, వారికి కూడా స్మృతిని ఇవ్వండి. (ఆశా సోదరి మరియు ఇతర తోటి సోదరీలు చాలా బాగా సేవ చేస్తున్నారు) సేవలో ఉత్సాహమైతే అందరిలో చాలా బాగా ఉంది. అందరూ కలిసి ఉన్నారు, ఇందుకు అభినందనలు. (పెద్ద ప్రోగ్రాము కోసం ప్రేరణ) ఎవరు వచ్చినా కానీ వారు ఏదో ఒకటి తీసుకువెళ్ళాలి - ఇదే ప్రేరణ. ఏమి తీసుకువెళ్ళాలి? వాతావరణం నుండి శాంతి వైబ్రేషన్లు, ముందుకు సాగాలన్న వైబ్రేషన్లను తీసుకువెళ్ళాలి. వింటూనే ఉంటారు, మంచిగా అనిపిస్తుంది కానీ మంచిగా అవ్వాలన్న ప్రేరణను తీసుకువెళ్ళాలి. ఈ ప్రయత్నం చెయ్యండి.

**రమేష్ అన్నయ్యతో:-** మీ సేవ గురించి కూడా బాప్‌దాదా వింటారు, బాగా చేస్తున్నారు, చేస్తూ ఉంటారు. ఏ ప్లాన్ అయితే చేస్తున్నారో అది ప్రాక్టికల్‌లో చేస్తూ చేస్తూ వృద్ధి జరుగుతుంది.

బాప్‌దాదా అందరికీ ప్రియస్మృతులను ఇస్తున్నారు, అందరికీ చేర్చండి. మంచిది. సేవా ఉల్లాసము నలువైపుల బాగా ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. ఏ ప్రోగ్రాము జరిగినా దానితో వారసులు తయారు కావాలి, సహయోగులు తయారవ్వాలి, మరియు వారిని కనెక్షన్‌లో పెట్టుకుని ముందుకు తీసుకువెళ్తూ ఉండండి, ఇప్పుడు ఇటువంటి అడిషన్ చెయ్యండి. వారు ముందుకు వచ్చినప్పుడు మీరు వారి వెనకే ఉండి వారిని ముందుకు తీసుకువెళ్తూ ఉండండి, ముందుకు వెళ్తారు.

**భూపాల్ అన్నయ్యతో:-** అంతా మంచిగా జరుగుతుంది.

మృత్యుంజయ అన్నయ్య బాప్‌దాదాకు భూపాల్ వైస్ ఛాన్సలర్ అక్కడ యూనివర్సిటీలో వాల్యూ ఎడ్యుకేషన్ ప్రారంభించడంలో మెమోరాండంపై సంతకం చేసారని వివరించారు:- మంచి ఉల్లాస ఉత్సాహాలను చూపించారు. బాప్‌దాదా కూడా విన్నారు, అందుకు ముందుగానే అభినందనలు తెలుపుతున్నారు. అనేక ఆత్మల కళ్యాణం జరుగుతుంది.

**బాప్‌దాదా అకోలా సెంటర్‌ను బటన్ నొక్కి ప్రారంభించారు:-** అందరి ఉల్లాసము చాలా బాగుంది. ఎక్కడ ఉల్లాస ఉత్సాహాలు ఉంటాయో అక్కడ వృద్ధి తప్పకుండా ఉంటుంది.

**ఎకామడేషన్ సేవాధారీ సోదరులతో:-** చాలా బాగా సంభాళించారు. అందరూ సంతుష్టంగా ఉన్నారు, ఎవ్వరినుండీ ఫిర్యాదు లేదు, ఈ శ్రద్ధ బాగా ఉంచారు. ఇందుకు అభినందనలు.

**కుంజ్ దాదీ అనారోగ్యంతో ఉన్నారు, అహ్మదాబాద్‌లో ఉన్నారు:-** వారికి విశేషంగా బాప్‌దాదా తరపున టోలీ పంపండి. ధైర్యము కలవారు, తండ్రి సహాయము కూడా ఉంది. ముందు కొంచెం దూరదూరంగా ఉన్న కారణంగా పెరిగింది. సంభాళించే వారు అంత తెలివైనవారు కాదు. ఇప్పుడు ఇక్కడకు (అహ్మదాబాద్) వచ్చారు కదా, బాగైపోతారు.

**నీహా అక్కయ్యతో:-** (అందరికీ చాలా ప్రేమతో సేవ చేస్తారు) మీ సేవతో బాప్‌దాదా కూడా సంతుష్టంగా ఉన్నారు. స్వయాన్ని సంతుష్టమణిగా భావించండి. మీ టైటిలే సంతుష్టవణి.

# "బ్రహ్మాబాబా సమానంగా ఫరిశ్తా స్థితిలో ఉండి, తమ సంతోషమయ ముఖముతో అందరికీ సంతోషాన్ని అనుభవం చేయించండి. మిగిలి ఉన్న వ్యర్థ సంకల్పాలను ఈ బర్త్ డే రోజున బాబాకు బహుమతిగా ఇచ్చేయండి"

ఈరోజు బాప్‌దాదా పిల్లలకు తమ జన్మదిన శుభాకాంక్షలను తెలుపుతున్నారు. తండ్రి మరియు పిల్లల జన్మదినం యొక్క సంతోషం పిల్లలు ప్రతి ఒక్కరి నయనాలలో కనిపిస్తుంది. ఈనాటి ఈ జయంతి చాలా అతీతమైనది మరియు ప్రియమైనది. ఈ అద్భుతమైన జయంతి తండ్రి మరియు పిల్లలది ఎందుకంటే బాబా వచ్చింది యజ్ఞము రచించడానికి, ఆ యజ్ఞములో బ్రాహ్మణులే కావాలి అందుకే బాబా మరియు పిల్లలు ఇద్దరి జయంతి ఇది. ఈ జయంతి విశ్వ పరివర్తన జయంతి. కావున తండ్రి పిల్లలకు ప్రేమతో శుభాకాంక్షలు తెలుపుతున్నారు ఎందుకంటే ఈ జయంతి విశ్వ పరివర్తన జయంతి. విశ్వంలో ఏదైతే అంధకారము ఉందో ఆ అంధకారాన్ని వెలుగులోకి మార్చవలసిందే అని మొదట పిల్లలు తండ్రితో కలిసి ప్రతిజ్ఞ చేసారు.

బాప్‌దాదా పిల్లలు ప్రతి ఒక్కరి మస్తకంలో మెరుస్తున్న ప్రకాశాన్ని చూస్తున్నారు. ఈ ప్రకాశము సర్వాత్మలకు కూడా ప్రకాశమునిచ్చి ఈ విశ్వాన్ని అంధకారం నుండి వెలుగులోకి తీసుకువస్తుంది. పిల్లలు ప్రతి ఒక్కరూ తమ ముఖముతో ఆత్మలను ప్రకాశవంతంగా చేసి ఈ జీవితంలో సదా సంతోషంగా ఉండే సందేశాన్ని ఇవ్వాలని బాప్‌దాదా ఈ రోజు పిల్లలందరి నుండి ఆశిస్తున్నారు. ఈ రోజు బాప్‌దాదా అందరినుండి ఇదే కోరుకుంటున్నారు. ప్రతి ఒక్క ఆత్మకు సుఖశాంతులు అనుభవం అవ్వాలి, పిల్లలు ప్రతి ఒక్కరూ ఫరిశ్తాగా అయ్యి విశ్వంలో కూడా ఫరిశ్తా స్థితిని అనుభవం చేయించండి.

మరి ఈరోజు మీరందరూ తండ్రి జన్మదినాన్ని జరుపుకోవడానికి వచ్చారా లేక తమ జన్మదినాన్ని జరుపుకోవడానికి వచ్చారా? ఎందుకంటే కలిసి ఉంటాము, కలిసి వెళ్తాము మరియు కలిసి రాజ్యంలోకి వస్తాము అని బాబా ప్రతిజ్ఞ చేసారు. ఈరోజు అమృతవేళ పిల్లలందరికీ ఒక డైమండ్ మాటను వినిపించాము. ఆ వజ్రంలాంటి మాట - "నా బాబా". ఈ వజ్రంలాంటి మాటను అందరూ నోట్ చేసుకోండి. ఏమి జరిగినా కానీ నా బాబా, మధురమైన బాబా, ప్రియమైన బాబా గుర్తుకు వస్తే అన్ని దుఃఖాలు సుఖాలలోకి మారిపోతాయి. ఈరోజు పిల్లలు ప్రతి ఒక్కరూ బాబా సమానంగా ఫరిశ్తా రూపంలో ఉండే శ్రేష్ఠ సంకల్పం చెయ్యవలసిందే. మరి ఈరోజు విశేషంగా బాబాకు శుభాకాంక్షలు తెలపడానికి వచ్చారా లేక తీసుకోవడానికి వచ్చారా? బర్త్‌డే రోజున బహుమతి కూడా ఇవ్వడం జరుగుతుంది. మరి బాప్‌దాదా ఈరోజు పిల్లలైన మీ అందరినుండి ఏ బహుమతిని తీసుకోవాలనుకుంటున్నారు? ఈరోజు, మిగిలి ఉన్న వ్యర్థ సంకల్పాలను బాబాకు బహుమతిగా ఇచ్చేయండి ఎందుకంటే వ్యర్థ సంకల్పాలు చాలా సమయాన్ని వృథా చేస్తాయి. ఈ బహుమతిని ఇవ్వగలరా? ఇవ్వగలరా! ఇవ్వడం వీలవుతుంది అని అనుకుంటే చేతులెత్తండి ఎందుకంటే వ్యర్థ సంకల్పాలు చాలా సమయాన్ని వృథా చేస్తాయి. సంతోషాన్ని అనుభవం చెయ్యనివ్వవు. పిల్లలందరి ముఖము ఎంత సంతోషమయంగా ఉండాలంటే ఎవరు మీ ముఖాన్ని చూసినా మీలా అవ్వాలన్న ప్రేరణ వారికి కలగాలి, ఇదే బాప్‌దాదా కోరుకుంటున్నారు.

మరి ఈరోజు ఈ సంకల్పం చెయ్యండి, సదా మా ముఖము ఫరిశ్తా సమానంగా కనిపించాలి, బ్రహ్మాబాబా ముఖంలా కనిపించాలి. ఎన్ని బాధ్యలున్నప్పటికీ సదా ముఖము ఫరిశ్తా రూపంగానే కనిపించేది. పిల్లలు ప్రతి ఒక్కరూ ఫరిశ్తా రూపంగా అవ్వడానికి ఫాలో బ్రహ్మాబాబా చెయ్యాలని బాబా కోరుకుంటున్నారు. ఏ కర్మ చేసినా కానీ బ్రహ్మాబాబా ఈ కర్మ చేసారా అని పరిశీలించుకోండి. మరి ఈరోజు విశేషంగా బ్రహ్మాబాబా అందరికీ డైమండ్ బహుమతిని ఇస్తున్నారు - "నా బాబా", మధురమైన బాబా, ప్రియమైన బాబా. ఈరోజునుండి ప్రతి అడుగు ఫాలో బ్రహ్మాబాబా, సదా ప్రకాశిస్తున్న ముఖము. ఇప్పుడు ఒక్క సెకండులో స్వయాన్ని బ్రహ్మాబాబా సమానంగా నిశ్చింత చక్రవర్తిగా చేసుకోలగరా? చేసుకోగలరా! ఇప్పుడు అందరూ స్వయాన్ని నిశ్చింత చక్రవర్తి స్థితిలో స్థితి చేసుకుని అనుభవం చేసి చూడండి. నిశ్చింతగా ఉన్నారా లేక ఇప్పుడు కూడా ఏదైనా చింత ఉందా? ఎవరైతే నిశ్చింత చక్రవర్తి స్థితిని అనుభవం చేసారో వారు చేతులెత్తండి. (అందరూ చేతులెత్తారు) చాలా మంచిది. ఏ అడుగు వేసినా అది బ్రహ్మాబాబాను ఫాలో చెయ్యాలి అన్న లక్ష్యాన్ని పెట్టుకోండి. ఎంతటి కార్య వ్యవహారాలున్నా కానీ బ్రహ్మాబాబా సదా ఫరిశ్తా రూపంలోనే ఉన్నారు. బ్రహ్మాబాబాకు ఉన్నంత బాధ్యత, ఎలా అయితే బ్రహ్మాబాబా అతీతంగా మరియు ప్రియంగా అయ్యి చూపించారో అలా అవ్వండి. మరి ఈరోజు ఏ సూచన ఇస్తుంది? సదా అతీతము మరియు సర్వులకు ప్రియము.

బాప్‌దాదా పిల్లలందరికీ ఈరోజు కోసం చాలా చాలా అభినందనలు తెలుపుతున్నారు. ఏ కర్మ చేసినా ఆ అడుగులో బ్రహ్మాబాబాను మేము ఫాలో చేస్తాము, సంతోషంగా ఉంటాము, సంతోషాన్ని పంచుతాము అని ఈరోజు అందరూ శ్రేష్ఠ సంకల్పం చెయ్యండి. ఈరోజు బాప్‌దాదా ఈ అతీతమైన మరియు ప్రియమైన జయంతి రోజున అందరికీ బహుమతిని ఇస్తున్నారు - సదా బ్రహ్మాబాబా సమానంగా ఫరిశ్తా భవ. అచ్చా.

ఈరోజు ఏ జోన్ వచ్చింది? (సేవ టర్న్ ఇండోర్ మరియు భోపాల్ జోన్ వారిది)

**ఇండోర్ జోన్:-** ప్రతి జోన్ మంచి వృద్ధిని పొందడాన్ని మరియు అందరూ పురుషార్థంలో మున్ముందుకు సాగడాన్ని బాప్‌దాదా చూసారు. కావున పురుషార్థంలో పొందుతున్న సఫలతకు బాప్‌దాదా అన్ని జోన్లకు అభినందనలు తెలుపుతున్నారు. ఇలాగే ముందుకు

వెళ్తూ ఉంటారు, ఇందుకు కూడా బాప్‌దాదా ఇన్ అడ్వాన్స్ వరదానము ఇస్తున్నారు. బాగుంది, బాప్‌దాదా పిల్లల ధైర్యము చూసి సంతోషిస్తున్నారు. ఇప్పుడు కూడా బాప్‌దాదా స్నేహంలో ముందుకు సాగుతూ ఉంటారు. ఇది కూడా బాప్‌దాదా స్నేహము మరియు దానితోపాటు వరదానము కూడా - ముందుకు వెళ్తూ ఉంటారు, ముందుకు తీసుకువెళ్తూ ఉంటారు. ఈరోజుల్లో ప్రతి ఒక్కరికీ ముందుకు వెళ్ళాలన్న సంకల్పం ఉండటాన్ని బాప్‌దాదా చూసారు, ముందుకు వెళ్తున్నారు కూడా, అందుకు అభినందనలు. అంతే కదా! టీచర్లు. టీచర్లు చేతులెత్తండి. వాహ్! బాగుంది. సదా మీ ధైర్యముకు బాప్‌దాదా సహాయం ఉంటుంది. మంచి ధైర్యాన్ని చేసారు కదా, మంచి మంచి బాబా పిల్లలను తయారుచేసారు. సదా ముందుకు వెళ్తూ ఉంటారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. చూడండి, సగం క్లాసు ఒక్క జోన్‌వారే కనిపిస్తున్నారు.

**భోపాల్ జోన్:-** అచ్ఛా, ధైర్యాన్ని బాగా ఉంచారు. బాప్‌దాదా అన్ని జోన్లనుండి వచ్చిన పిల్లలకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నారు. రెండు జోన్లు మంచి ధైర్యాన్ని ఉంచాయి. అది చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. అచ్ఛా. ఇక్కడి హెడ్ చేతులెత్తండి. చాలా బాగా వృద్ధి చేస్తున్నారు, ఇంకా వృద్ధి అవుతూ ఉంటారు. ధైర్యానికి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. సేవ కూడా పెరుగుతూ ఉంది. ఉల్లాస ఉత్సాహాలు కూడా పెరుగుతున్నాయి. బాప్‌దాదా రెండు జోన్లతో సంతోషంగా ఉన్నారు. అద్భుతం చేసే చూపిస్తారు. చూపిస్తున్నారు, చూపిస్తారు కూడా. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. అచ్ఛా- టీచర్లు చేతులెత్తండి. అచ్ఛా, జెండాలు ఊపుతున్నారు, ఊపండి. మంచిగా అనిపిస్తుంది. ఏదో ఒక విభిన్నత తెస్తే మంచిగా అనిపిస్తుంది. అందరి జెండాలు బాగా ఎగురుతున్నాయి, ఎగురుతూ ఉంటాయి. అచ్ఛా. పాండవులు కూడా తక్కువేమీ కాదు. పాండవులు చేతులెత్తండి. చాలా మంచిది. పిల్లల ధైర్యమునకు తండ్రి సహాయము ఉండనే ఉంది.

**70 దేశాలనుండి డబుల్ విదేశీ సోదర సోదరీలు వచ్చారు:-** బాప్‌దాదా డబుల్ విదేశీయులకు బదులుగా ఏ టైటిల్ ఇచ్చారు! డబుల్ పురుషార్థీ. రిజల్టులో కూడా ఇప్పుడు పురుషార్థం వైపు, సేవ వైపు అటెన్షన్ బాగా పెరుగుతూ ఉండటాన్ని చూసాము. బాప్‌దాదా డబుల్ విదేశీ పిల్లలను చూసి డబుల్ సంతోషిస్తున్నారు ఎందుకంటే మొదట్లో విదేశీయులు వచ్చినప్పుడు కల్చర్ వైపు అటెన్షన్ వెళ్ళేది, వీరు ఇండియా వారు, వీరు విదేశీయులు అని ఉండేది కానీ ఇప్పుడు అందరూ ఒకే బ్రాహ్మణ కల్చర్‌లో నడవడాన్ని బాప్‌దాదా చూసారు. ఇంత ఈజీగా అయ్యి నడుచుకుంటున్నారంటే అందుకు బాప్‌దాదా అభినందనలు తెలుపుతున్నారు, వాహ్ పిల్లలూ వాహ్! పరివర్తనలో అద్భుతాన్ని చూపిస్తున్నారు, ఇక ముందు కూడా చూపిస్తూ ఉంటారు, ఈ భవిష్యత్తును కూడా బాప్‌దాదా చూస్తున్నారు. ఇప్పుడైతే అద్భుతం, బాప్‌దాదా చూసిన సేవా ప్లాన్, ఏదైతే కలిసి చేసారో, అది చాలా బాగా చేస్తున్నారు. పురుషార్థము, ప్లాన్ మరియు రిజల్టును చూసి బాప్‌దాదా చాలా-చాలా-చాలా సంతోషిస్తున్నారు. స్వ మరియు సేవ రెండింటిపై అటెన్షన్ ఇచ్చే ప్రోగ్రాములు మంచిగా చేస్తూ ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. బాప్‌దాదాకు అంతా తెలుస్తుంది. అందుకే విదేశీయులకు పురుషార్థపు ప్లాన్ మరియు దానిని ప్రాక్టికల్‌లోకి తీసుకువస్తున్నందుకు బాప్‌దాదా అభినందనలు తెలుపుతున్నారు ఎందుకంటే డబుల్ విదేశీయులతో మధుబన్ కూడా చాలా కళకళలాడుతుంది. కావున విశేషంగా పురుషార్థము మరియు సేవ రెండింటికీ బాప్‌దాదా అభినందనలు తెలుపుతున్నారు. ముందుకు వెళ్ళడాన్ని కూడా చూస్తున్నారు. ముందుకు వెళ్తూ ఉంటారు, ముందుకు తీసుకు వెళ్తూ ఉంటారు.

ఈరోజు బాప్‌దాదాకు మధువన్ నివాసులు, క్రిందఉండే వారు కావచ్చు, పైన ఉండే వారు కావచ్చు అందరూ చాలా గుర్తుకు వస్తున్నారు. అందరూ మెజారిటీ మనస్ఫూర్తిగా కృషి చెయ్యడాన్ని బాప్‌దాదా చూసారు. హృదయంతో చేసేవారికి హృదయాభిరాముడి చాలా-చాలా అభినందనలు. అచ్ఛా, మధుబన్ వారు లేవండి. క్రిందఉండే వారు కానీ, పైన ఉండేవారు కానీ, అందరూ లేవండి. ఈరోజు బాప్‌దాదా ప్రతి ఒక్కరికీ పేరుతో అభినందనలు ఇస్తున్నారని ప్రతి మధుబన్‌వాసి అనుభవం చెయ్యండి. ఇకముందు కూడా అభినందనలు తీసుకుంటూ ఉంటారు. ఇది కూడా బాప్‌దాదాకు చాలా నమ్మకం ఉంది. అభినందనలు, అభినందనలు, అభినందనలు.

(దాదీ జానకితో) మధుబన్ వారే కదా. వీరైతే వెళ్ళి వస్తూ ఉంటారు, కానీ మధుబన్ వాసియే కదా. బాగుంది. ముగ్గురు దాదీలు ఎంతో మంచి అటెన్షన్‌తో సేవలో నడవటాన్ని బాప్‌దాదా చూసారు, నడవడమేమిటి, పరిగెత్తుతున్నారు. ఒక్కొక్క పాండవ్, ఒక్కొక్క సోదరి తమ కోసం ప్రత్యేక అభినందనలను స్వీకరించండి. వీరితోపాటు ఎవరైతే సేవకు నిమిత్తంగా ఉన్నారో వారికి కూడా బాప్‌దాదా విశేష అభినందనలతో పాటు ప్రేమను కూడా ఇస్తున్నారు. మధుబన్, మధుబనే. చూడండి, ఎంత మంచి మంచి సేవాధారులున్నారో! బాప్‌దాదా సంతోషిస్తున్నారు. కొన్ని కొన్ని విషయాలు జరుగుతూ ఉంటాయి కానీ టోటల్ రిజల్టు బాగుంది, చాలా బాగా ఉంటుంది కూడా. సరేనా! బాప్‌దాదా మమ్మల్ని చూడరు అని మధుబన్ వారు అంటూ ఉంటారు, ఈరోజు చూసారు కదా. మనసుతో చూస్తూ ఉంటారు. అచ్ఛా. ఈనాటి పుట్టినరోజుకు అందరికీ శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. ఫారెన్‌వారికి కూడా శుభాకాంక్షలు. బాప్‌దాదా రోజూ చూస్తూ ఉంటారు కానీ చాలామంది ఉన్నారు కదా కావున దృష్టితో చూస్తారు. మంచి సేవను చేస్తున్నారు. భండారా చాలా బాగా ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. బాగా తయారు చేసారు, అభినందనలు. నిర్వైర్‌కు అభినందనలు. తోటివారికి కూడా అభినందనలు. ఎవరైతే నిమిత్తమయ్యారో వారందరికీ అభినందనలు. చాలా బాగా కృషి చెయ్యడాన్ని బాప్‌దాదా చూసారు. సమయం అనుసారంగా మంచి సాల్వేషన్ చేసారు. ఈరోజు బాప్‌దాదా, ఎవరైతే సభలో కూర్చుని ఉన్నారో, ఎక్కడి వారైనా, అందరికీ, ప్రతి ఒక్కరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతున్నారు. రెండు జోన్లు చిన్నవైనా కానీ శక్తిశాలివి, మంచి అద్భుతాన్ని చేస్తున్నారు. బాప్‌దాదా రెండు జోన్లతో సంతోషంగా ఉన్నారు మరియు సదా సంతోషంగా ఉంటారు.

(పీస్ ఆఫ్ మైండ్ ఛానెల్‌లో అందరూ మిమ్మల్ని చూస్తున్నారు అని నిర్వైర్ అన్నయ్య వినిపించారు) చాలా మంచిది. ఆరోగ్యం బాగుందా! బాగా ముందుకు వెళ్తున్నారు, వెళ్తూ ఉంటారు.

చూడండి, బాప్‌దాదా ప్రతి ఒక్కరికీ గుడ్ మార్నింగ్ కూడా చెప్తారు, గుడ్ నైట్ కూడా చెప్తారు. కేవలం బయటనుండి కాదు, మనసుతో చెప్తారు. బాబాపై ప్రేమలేని పిల్లలు ఎవ్వరూ లేరు, అలాగే బాబాకు కూడా పిల్లలందరిపై ప్రేమ ఉంది. కొంచెం ఢీలా అయినా కానీ అటూ ఇటూ వెళ్ళి మళ్ళీ మంచిగా అయిపోతారు, ప్రేమ బాగుంది. అందరికీ బాప్‌దాదాపై హృదయపూర్వక ప్రేమ ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. అందుకే నడుస్తున్నారు, నడిపిస్తూ ఉంటారు. ఒక్కొక్కరినీ బాప్‌దాదా గుర్తు చేస్తారు, పేరు తీసుకోవట్లేదు అని అనుకోకండి. ఒక్కొక్కరు, మధుబన్‌వారు కావచ్చు, తమ తమ జోన్లలో ఉండచ్చు, అందరికీ ప్రేమను అందించడంలో బాబాకు ఏమైనా ఆలస్యం అవుతుందా? బాప్‌దాదాకు ఎంత సమయం పడుతుంది! చాలా త్వరగా చేస్తారు. ఫరిశ్తా రూపంలో ఉన్నారు కదా. కావున బాప్‌దాదా గుడ్‌నైట్ కూడా చెప్తారు, గుడ్ మార్నింగ్ కూడా చెప్తారు అని ప్రతి ఒక్కరూ భావించండి. మీరు చెప్పినా చెప్పకపోయినా, బాప్‌దాదా తప్పకుండా చెప్తారు. అచ్ఛా.

మధుబన్‌వారు చేతులెత్తండి. మధుబన్ వారికిక ఫిర్యాదు లేదు కదా. బాప్‌దాదా తప్పకుండా గుర్తు చేస్తారు. ఇంతమందిని, ఎంతమంది వచ్చినా కానీ సంభాళించారు కదా. ప్రతి ఒక్కరికీ, ఫారెన్ వారు కావచ్చు, ఇండియా వారు కావచ్చు, ఎవరైనాకానీ, బాప్‌దాదా పిల్లలను గుర్తు చేసుకోకుండా ఉండలేరు. ఈనాటి బర్త్‌డే శివ జయంతి కోసం చాలా-చాలా-చాలా శుభాకాంక్షలు, శుభాకాంక్షలు.

ఇప్పుడు 5 నిమిషాలు పిల్లలందరూ పవర్‌ఫుల్ స్మృతిలో కూర్చోండి, ఏ సంకల్పమూ వద్దు. అచ్ఛా. రోజూ ఇలా మధ్య-మధ్యలో 5 నిమిషాలు పూర్తిగా అశరీరి స్థితిని అనుభవం చేస్తూ ఉండండి ఎందుకంటే రాబోయే సమయం చాలా సున్నితమైనది, అటువంటి సమయంలో ఒకవేళ అభ్యాసం లేకపోతే, కంట్రోలింగ్ పవర్(నియంత్రణ శక్తి) లేకపోతే సక్సెస్(విజయులు) అవ్వలేరు కావున మధ్య మధ్యలో 2 నిమిషాలు, ఒక్క నిమిషము, 5 నిమిషాలు అశరీరిగా అయ్యే అభ్యాసము మీ దినచర్య అనుసారంగా తప్పకుండా చెయ్యండి, కంట్రోలింగ్ పవర్. అందరూ దగ్గర ఉన్నవారు, దేశంలోని వారు, విదేశాలవారు కూడా బాప్‌దాదాను చూస్తున్నారు, ఈ సమయంలో మెజారిటీ పిల్లల అటెన్షన్ మధుబన్‌పై ఉంది. మరి రోజూ ఈ ప్రాక్టీసు చేస్తూ ఉండండి. ఈ ప్రాక్టీసు చాలా చాలా అవసరమయ్యే సమయం వస్తుంది కావున సమయానుసారంగా అశరీరిగా అయ్యే అభ్యాసం తప్పక చెయ్యండి.

నలువైపుల ఉన్న పిల్లలకు, ఎవరు ఎక్కడ ఉన్నా అక్కడ బాప్‌దాదా సమ్ముఖంగా అందరికీ ప్రియస్మృతులను ఇస్తున్నారు. అభినందనలు, అభినందనలు, అభినందనలు. అచ్ఛా.

**మోహినీ అక్కయ్యతో:-** అభినందనలు. తమను నడిపించుకునే అభ్యాసం వచ్చింది, ఇది మంచిది. అచ్ఛా, వీరిని చూసుకునేవారు మంచివారు. సేవ బాగా చేస్తారు. బాగుంది, చాలా బాగుంది. సేవ చేస్తున్నారు, మేవ తింటున్నారు. అచ్ఛా.

(బృజ్ మోహన్ అన్నయ్య ఢిల్లీనుండి చాలా స్మృతులను పంపారు, అక్కడ పెట్టిన మేళా ఫోటోలను బాప్‌దాదాకు చూపించారు)

**నిర్వైర్ అన్నయ్యతో:-** ముగ్గురు అన్నయ్యలు మంచివారు, మీతోటి వారు కూడా మంచివారు.

**రమేష్ అన్నయ్యతో:-** ఆరోగ్యం బాగుందా! బాంబే ప్రోగ్రాము మంచిగా ఉంది. ఆరోగ్యాన్ని చూసుకుంటూ మంచిగా నడిపిస్తున్నారు. బాగుంది.

**భూపాల్ అన్నయ్యతో:-** అడుగు అడుగులో బాబా తోడు ఉన్నారు. చాలా మంచిది.

**విదేశీ పెద్దక్కయ్యలతో:-** మీవల్ల కళ ఉంది కానీ ఇంతమంది వచ్చారంటే మీ ఆకర్షణ వారిని తీసుకువచ్చింది, అయినా నిమిత్తమైన వారిది ఉంటుంది. సేవ బాగా జరుగుతుంది. అభినందనలు.

**శాంతి అక్కయ్య అమెరికాకు క్షేమంగా చేరుకున్నారు:-** మంచిగా అయిపోతారు.

(మురళి దాదా హాస్పిటల్‌లో ఉన్నారు) వారికి పండును పంపండి.

పర్‌దాదీ కూడా హాస్పిటల్‌లో ఉన్నారు, ఎప్పటి వరకు నడుస్తుందో మంచిది. బాప్‌దాదా చూస్తూ ఉంటారు. (ఎవరెవరు అనారోగ్యంతో ఉన్నారో వారికి పండును పంపించండి)

(గ్లోబల్ హాస్పిటల్‌లోని డా.వినయలక్ష్మి ఈరోజు శరీరం విడిచారు) ఆ ఆత్మ స్మృతి కూడా చేరింది.

**బాప్‌దాదా తమ జెండాను తమ స్వహస్తాలతో ఎగురవేసి పిల్లలందరికీ అభినందనలు తెలియజేసారు:-** మీ అందరి హృదయాలలో బాప్‌దాదా కూర్చుని ఉన్నారు. సదా తోడుగా ఉంటారు, బాబా జెండాను చూసి ప్రతి ఒక్కరూ వీరు మా తండ్రి అని అనుభవం చేసే రోజు కూడా వస్తుంది. అందరి నోటి నుండి 'నా బాబా, మధురమైన బాబా, ప్రియమైన బాబా వచ్చేసారు' అని వెలువడుతాయి. చాలా బాగా అందరూ తమ హృదయాలలోనే జెండాను ఎగురవేసేసారు. పిల్లలు ఒక్కొక్కరినీ బాప్‌దాదా చూస్తున్నారు. మేము వెనుక కూర్చున్నాము, మేము మూలన ఉన్నాము అని అనుకోకండి. బాప్‌దాదా చూస్తున్నారు, అందరికీ హృదయపూర్వక ప్రేమను ఇస్తున్నారు. లాస్ట్‌లో ఉన్నవారు కావచ్చు, ఇక్కడ ఉన్నవారు కావచ్చు. బాబాకు గారాల పిల్లలు కదా. సరేనా! మధుబన్ వారు సమీపంగా ఉన్నారు. ఈరోజు మధుబన్ వారు చాలా ఎగురుతున్నారు. చూడండి, వీరంతా. అచ్ఛా.

# " భగవంతుడు మరియు భాగ్యము యొక్క స్మృతితో సదా హర్షితంగా ఉండండి, హర్షితంగా చెయ్యండి. వ్యర్థ విషయాలను హో లీ చేసి హోలీగా అవ్వండి "

ఈరోజు బాప్‌దాదా పిల్లలందరి భాగ్యాన్ని చూసి హర్షిస్తున్నారు. అన్నిటికన్నా పెద్ద భాగ్యము అందరి మస్తకంపై మెరుస్తున్న సితార, ప్రకాశిస్తూ కనపించింది. అందరి మస్తకము మెరుస్తూ ఉంది. దానితో పాటు అందరి నోటిలో జ్ఞాన వాణి యొక్క ప్రకాశము కనిపిస్తుంది. అందరి పెదవులపై చిరునవ్వు ఎంతో సుందరంగా మెరుస్తుంది. ప్రతి ఒక్కరి హృదయాలలో హృదయాభిరాముడైన తండ్రి లవ్‌లీన్ మూర్తిగా ఉన్న దృశ్యం కనిపిస్తుంది. అందరి హస్తాలలో జ్ఞాన ఖజానాల ప్రకాశము కనిపిస్తుంది. ప్రతి ఒక్కరి పాదాలలో, అడుగులో పదమాల దృశ్యము కనిపిస్తుంది. చెప్పండి, ఎంత పెద్ద భాగ్యము, ఎంత మెరుపుతో ప్రకాశిస్తున్నారు! ఆలోచించండి, ఇంత పెద్ద భాగ్యము ఎలా తయారయింది! స్వయంగా భాగ్య విధాత అయిన తండ్రి భాగ్యాన్ని తయారు చేసారు. భాగ్య విధాతయే స్వయంగా మీ భాగ్యాన్ని తయారు చేసారు. మరి మీ భాగ్యాన్ని చూసుకుని హర్షిస్తూ ఉంటారు కదా! అలాగే రోజూ అమృతవేళ మీ భాగ్యాన్ని చూసుకుంటూ ఉంటారు కదా! సంగమయుగము ఉన్నదే భాగ్యము తయారుచేసేదిగా.

బాప్‌దాదా చూస్తున్నారు. పిల్లలు ప్రతి ఒక్కరి భాగ్యాన్ని చూసి హర్షిస్తూ ఉంటారు అందుకే 'భాగ్యము చూడాలంటే పరమాత్మ పిల్లల భాగ్యమును చూడు' అన్న గాయనము కూడా ఉంది. మీ అందరికీ కూడా మీ భాగ్యాన్ని చూసి సంతోషం కలుగుతుంది కదూ! హృదయంనుండి ఏమని వెలువడుతుంది? వాహ్ నా భాగ్యము! మీ భాగ్యాన్ని చూసి ఇతర ఆత్మల కోసం ఉల్లాసము కలుగుతుంది, దయ కూడా కలుగుతుంది కానీ ఈ ఆత్మలందరి భాగ్యము ఉజ్జ్వలంగా అవ్వాలి అన్న ఉల్లాసం కూడా కలుగుతుంది. బాప్‌దాదా ఏమి చూసారంటే, భాగ్యమైతే అందరికీ ప్రాప్తించింది కానీ భాగ్యపు సుఖము, ఆనందము నంబరువారీగా అనుభవం చేసుకుంటున్నారు. కొంతమంది పిల్లల ముఖము భాగ్యముతో సంపన్నంగా ఉన్న ముఖముగా కనిపిస్తుంది. అటువంటి పిల్లలకు బాబా కూడా స్నేహస్వరూపంగా వాహ్ భాగ్యశాలి ఆత్మలు వాహ్! అని అంటారు. సంతోషం కలుగుతుందా, తల ఊపండి. కలుగుతుంది! అచ్ఛా, చేతులు ఊపండి. వాహ్! పిల్లలు సదా భాగ్య స్వరూపులుగా ఉంటున్నారా లేక అప్పుడప్పుడూ ఉంటున్నారా అని పిల్లలందరినీ బాబా పరిశీలిస్తూ ఉంటారని బాప్‌దాదా చాలాసార్లు చెప్పి ఉన్నారు. మేము సదా భాగ్యశాలి పిల్లలము మరియు భాగ్యశాలిగా తయారు చేస్తాము అని స్వయం గురించి భావించేవారు చేతులెత్తండి. వెనుక ఉన్నవారు కూడా చేతులెత్తుతున్నారు. బాప్‌దాదా చూస్తున్నారు, అభినందనలు. భాగ్యశాలి ముఖము సదా అదృష్టవంతంగా మరియు సంతోషంగా ఉంటుంది. మరి నేను అమృతవేళ నుండి రాత్రి వరకు సంతోషంగా మరియు అదృష్టశాలిగా ఉన్నానా అని ప్రతి ఒక్కరూ పరిశీలించుకోండి. సంతోషం ఎప్పుడూ తగ్గకూడదు. కొంతమంది పిల్లలు ఎంత సంతోషంగా ఉంటారంటే వారి ముఖమును చూసి ఇతరులు కూడా మారిపోవడాన్ని బాప్‌దాదా చూసారు.

ఈరోజు బాప్‌దాదా ఒక మాటను పిల్లలనుండి తీసుకోవాలనుకుంటున్నారు. తయారుగా ఉన్నారా! తయారేనా? చేతులెత్తండి, ఇస్తారా? మళ్ళీ తిరిగి తీసుకోకూడదు. చేతులెత్తండి, బాగా ఆలోచించి చేతులెత్తండి. 'మేము శక్తి స్వరూపులుగా లేక సంతోషంగా ఉంటున్నాము కానీ అప్పుడప్పుడూ' అని బాప్‌దాదాకు కొంతమంది పిల్లలు చెప్తుంటారు. ఈ 'అప్పుడప్పుడూ' అన్న పదం బాప్‌దాదాకు నచ్చదు ఎందుకంటే పిల్లలు ప్రతి ఒక్కరిపై బాబాకు అతి ప్రేమ ఉంది. అప్పుడప్పుడూ అన్న పదము బాబాకు నచ్చదు, సదా బాబా సమానంగా కనిపించాలి. ఇటువంటి పిల్లలు కూడా ఉన్నారు కానీ పిల్లలందరూ సదా సంతోషంలో ఎగురుతూ ఉండాలని, సదా ఆత్మికతతో చిరునవ్వు నవ్వుతూ ఇతరులను కూడా చిరునవ్వు నవ్వేలా చెయ్యాలని బాబా ఆశిస్తున్నారు. మీకు ఇష్టమేనా, సదా ఇష్టమా లేక అప్పుడప్పుడూ ఇష్టమా? ఎవరికైతే సదా అన్న పదము ఇష్టమో మరియు ప్రాక్టికల్‌గా అది ఉందో వారు చేతులెత్తండి. వెనుకవారు చేతులు ఊపండి ఎందుకంటే ఈరోజు హోలీ జరుపుకోవడానికి వచ్చారు కదా. హోలీ అంటే అర్థము గడిచిపోయినదానికి హో లీ(జరిగిపోయింది) చెయ్యడము. భవిష్యత్తు సదా శ్రేష్ఠమైనది, ఉంటుంది కూడా. మేము బాబాతో ఉంటాము, బాబాతోటే ఉంటాము అని పిల్లలందరూ సంకల్పం చేసారు. బాప్‌దాదా కూడా సంతోషిస్తారు. బాప్‌దాదాకు కూడా ఒంటరిగా ఉండటం ఇష్టముండదు, పిల్లలందరితోటే మంచిగా అనిపిస్తుంది. సంతోషాన్ని ఎప్పుడూ పోగొట్టుకోవద్దు అని బాప్‌దాదా అనేకసార్లు చెప్పి ఉన్నారు అంతేకాక సంతోషం చేసే అద్భుతం మరేదీ చెయ్యదు కూడా. తెలుసు కదా, మరేదైనా వస్తువు ఇస్తే తరుగుతుంది కానీ సంతోషాన్ని ఎవరికైనా ఇస్తే పెరుగుతుందా లేక తరుగుతుందా? ఇలా సదా పెరుగుతూ ఉండే సంతోషాన్ని ఎప్పుడూ వదిలిపెట్టద్దు. మీ ముఖము ఎవరు చూసినా కానీ సదా సంతోషంగా ఉండాలి. పరిస్థితులైతే వస్తాయి, కలియుగము అంటే అర్థము ఏమిటి? కలియుగము అని ఎందుకంటారు? కలహ క్లేశాలు ఉంటాయి కాబట్టే కలియుగము అని అంటున్నారు కదా! కానీ మనం అప్పుడు ఏమి చెయ్యాలి? పరివర్తన. పరిస్థితుల్లోకి వెళ్ళద్దు కానీ పరిస్థితులను మార్చి సేవ కోసం సదా ఎవరెడీగా ఉండండి. మరి సదా మీ భాగ్యము గుర్తుంటుందా? భగవంతుడు మరియు భాగ్యము, దీనితో సదా హర్షిత

ముఖము, ఆ హర్షిత ముఖాన్ని చూసి ఇతరులు కూడా హర్షితమవ్వాలి.

బాప్‌దాదా ఈరోజు అందరికీ ఇదే గుర్తు చేయిస్తున్నారు, సదా హర్షితంగా ఉండండి మరియు హర్షితంగా తయారు చెయ్యండి. పిల్లలందరూ మధువనానికి చేరుకున్నారు. టెంట్‌లో కూడా పడుకోవలసి రావడాన్ని బాప్‌దాదా చూసారు. టెంట్‌లో పడుకునేవారు చేతులెత్తండి. టెంట్‌లో పడుకున్నవారు చేతులెత్తండి. చాలా కొద్దిమంది ఉన్నారు, వెనుక ఉన్నవారిలో ఉన్నారు. అచ్చా. మరి టెంట్‌లో ఉంటూ సంతోషం పోయిందా లేక ఉందా? టెంట్‌వారు చేతులెత్తండి. సంతోషంగా ఉన్నారా? బయట కూడా కూర్చుని ఉన్నారు. ఎక్కడెక్కడ ఉన్నారని బచ్చీ అంతటా తిరిగి వచ్చారు. కానీ వారు బాబా హృదయంలో ఉంటారు అని వారికోసం బాబా అంటారు. హృదయాభిరాముడు మరియు మీ హృదయము, హృదయాభిరాముడు మీతో పడుకున్నారు. చూడండి, ఎవ్వరినీ రావద్దు అని చెప్పలేము. వెల్‌కమ్ చెయ్యవలసి వస్తుంది. కానీ టెంట్ వారికి ఏమైనా కష్టం కలిగిందా, ఎవరికైతే కష్టం కలిగిందో వారు చెతులెత్తండి. ఎవ్వరూ చేతులెత్తడం లేదు. మరి అందరి తరఫునుండి టెంట్‌వారికి పదమారెట్లు సుఖశాంతుల ప్రపంచంలో హక్కు లభిస్తుంది. మంచి ధైర్యవంతులు. బాబాపై ప్రేమ ఉంది, ఆ ప్రేమలో కష్టం అనిపించకపోవడాన్ని బాప్‌దాదా చూసారు. కాకపోతే కొంచెం అయ్యి ఉంటుంది. బాప్‌దాదా సంతోషిస్తున్నారు, వచ్చారు, రండి, మీ ఇంటికి రండి.

ఇప్పుడు ఈ అద్భుతం చెయ్యండి, ఇది కూడా సహనశక్తితో అద్భుతం చేసారు, అందుకు థ్యాంక్స్. కానీ ఇక ముందు, ప్రతి ఒక్కరికీ బాబాపై ప్రేమ ఉంది, బాబాకు కూడా పిల్లలపై ప్రేమ ఉంది మరి పిల్లలందరూ కనీసం బ్రహ్మాబాబా సమానంగా త్యాగము, తపస్సు మరియు సేవ... చెయ్యాలని ఆశిస్తున్నారు, సమ్మతమేనా! బ్రహ్మాబాబాను ఫాలో చెయ్యాలి, తయారుగా ఉన్నారా, ఇందులో రెండ్రెండు చేతులెత్తండి. చాలా మంచిది. అభినందనలు.

ఇప్పుడు అందరూ కలిసి ఈ దృఢ సంకల్పమును చెయ్యండి, తయారుగా ఉన్నారు కదా, పదే పదే చేతులెత్తమని చెప్పము. పిల్లలు మంచివారని బాప్‌దాదాకు నిశ్చయము ఉంది. పురుషార్థంలో అప్పుడప్పుడూ విఘ్నాలు వస్తూ ఉండవచ్చు కానీ బాబా మరియు నేను కంబైన్డుగా ఉన్నాము, కంబైన్డుగా ఉంటాము అని పక్కా నిశ్చయబుద్ధి కలవారు. నిజమే చెప్పాము కదా! తల ఇలా అనండి. ఎవరెవరైతే తమ తమ స్థానాలనుండి వచ్చారో, ఆ పిల్లలు ఒక్కొక్కరికీ పేరుతో సహా వారి ముఖాన్ని ఎదురుగా ఊహించుకుని బాప్‌దాదా వరదానము ఇస్తున్నారు – సదా ఏ విషయము వచ్చినా కానీ, నియమానుసారంగా అలా జరగకూడదు కానీ జరిగితే అటువంటి పరిస్థితిలో దానిని ఆ సమయంలోనే మనసు నుండి తీసేసి బాబాకు ఇచ్చేయండి. బాబాయే దానిని సంభాళిస్తారు. ఇవ్వడమైతే వచ్చు కదా? ఇవ్వడం వచ్చా? ఇందులో తల ఊపండి, ఇవ్వడం వచ్చా! తీసుకోవడం వచ్చు, ఇవ్వడం కూడా వచ్చా?

మరి ఈరోజు హోలీ, హోలీ జరుపుకోవడానికి వచ్చారు కదా! హోలీ అర్థము ఏమిటి? హో లీ (జరిగిపోయింది). ఇలాంటి విషయాలు ఏమైనా జరిగితే హో లీ. మనసులో పెట్టుకోకండి. హోలీ బహుమతి ఇదే – వ్యర్థ విషయాలేవైనా వస్తే హోలీ చెయ్యండి. సదా హోలీ చెయ్యండి మరియు హోలీ (పవిత్రంగా) అవ్వండి. ఒకటి హిందీ, ఒకటి ఇంగ్లీష్. రెండు పదాలు. హో లీ చెయ్యడము మరియు హోలీగా అవ్వడము. 'మేము ఎప్పుడూ సంతోషాన్ని పోగొట్టుకోము' అని మీ మనసులో ప్రతిజ్ఞ చెయ్యండి. చెయ్యగలరా? సంతోషాన్ని పోగొట్టుకోవద్దు, ఎవరైతే ఇది చెయ్యగలరో వారు చేతులెత్తండి. ఎవరైతే ప్రతిజ్ఞ చేసారో వారికి బాప్‌దాదా తరఫున హృదయపూర్వక అభినందనలు, అభినందనలు, అభినందనలు. అచ్చా. హోలీకి ఏమి తయారుచేసారు? ఏమైనా చేసారా?

**సేవ టర్న్ – యు.పి, బెనారస్, పశ్చిమ బెంగాల్ వారిది:–** తమ ఇంటికి విచ్చేయండి. నేను బ్రహ్మాబాబా సమానంగా అవ్వవలసిందే అని ప్రతి ఒక్కరూ సంకల్పం చెయ్యండి. ఫాలో బ్రహ్మా బాబా. ఏ కార్యమైనా దానిని బ్రహ్మాబాబా చేసారా అని పరిశీలించుకోండి. మీవద్ద 10 పాయింట్లు వెలువడి ఉన్నాయి. ఆ 10 పాయింట్లలో బ్రహ్మా బాబా ఏమేమి చేసారో చూడండి. బ్రహ్మాబాబాను ఫాలో చెయ్యాలి. ఏ గ్రూపులు అయితే వచ్చాయో బాప్‌దాదా ప్రతి గ్రూపువారికి అభినందనలు తెలుపుతున్నారు. ప్రతి గ్రూపుకు ఉల్లాస ఉత్సాహాలు ఉండటాన్ని బాప్‌దాదా చూసారు, మేము చేసి చూపిస్తాము అని అంటున్నారు. చేసి చూపించే శక్తి కూడా ప్రతి గ్రూపులో ఉంది. బాప్‌దాదా ప్రతి గ్రూపువారికి చాలా–చాలా–చాలా–చాలా అభినందనలు తెలుపుతున్నారు. మరియు ఈ వరదానము కూడా ఇస్తున్నారు – ప్రతి గ్రూపు ప్రతి సబ్జెక్టులో మున్ముందుకు వెళ్తూ ఉంటుంది. ఇలా ముందుకు వెళ్ళే వరదానము బాప్‌దాదా అన్ని గ్రూపులకు ఇస్తున్నారు. లాస్ట్‌లో వచ్చినా కానీ ఫాస్ట్‌గా వెళ్తారు. ధైర్యం ఉంది కదా! మంచిగా ఉన్నారు, అందరూ ఉల్లాస ఉత్సాహాలతో ఉండటాన్ని బాప్‌దాదా చూస్తున్నారు. ప్రతి గ్రూపు ఇక్కడినుండి విశేషంగా ఉల్లాస ఉత్సాహాలు నింపుకుని వెళ్తూండటాన్ని బాప్‌దాదా చూసారు. ఈ ఉల్లాస ఉత్సాహాలు నిలకడగా ఉంటే అద్భుతాన్ని చేసి చూపిస్తారు. బాప్‌దాదా అన్ని గ్రూపులను ఆశావాదిగా, విజయి గ్రూపుగా చూస్తున్నారు. ఒక్కొక్కరికీ బాప్‌దాదా శుభ భావన మరియు శుభ కామనల వరదానాన్ని ఇస్తున్నారు.

**అయిదు వింగ్స్ - గ్రామ వికాస్, మెడికల్, ట్రాన్స్‌పోర్టు, ఎడ్మినిస్ట్రేటర్, యూత్ వింగ్స్ వచ్చాయి:-** ప్రతి వింగ్ ఎంతో ఉల్లాస ఉత్సాహాలతో ముందుకు వెళ్ళడాన్ని బాప్‌దాదా చూసారు. సేవలో సఫలత కూడా లభిస్తుంది. కావున ఆశావాదిగా అయ్యి ఎంత సేవ చేసారో, అది మంచిగా చేసారు. ఇకముందు కూడా ఎంతో మంచి ఉల్లాస ఉత్సాహాలతో ఇప్పుడు వారసులను తయారు చెయ్యండి. ఇప్పుడు ఈ లిస్టు రాలేదు. వింగ్స్ ప్రారంభమైనప్పటి నుండి మంచి మంచివారు సంబంధ సంపర్కంలోకి వచ్చారు, అందుకు బాప్‌దాదా అభినందనలు తెలుపుతున్నారు. కానీ వారస క్వాలిటీ వారెవరైనా తయారై ఉంటే వారిని బాబా ముందుకు తీసుకురండి. సేవ బాగుంది, ఇది బాప్‌దాదా చూసారు. సేవలో ఎవ్వరూ వెనుకంజ వెయ్యరు, మున్ముందుకు సాగుతున్నారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. బిజీ అయిపొయ్యారు, ప్రతి ఒక్కరూ ఏదో ఒక తమ ప్రోగ్రామును తయారు చేస్తున్నారు. ఇప్పుడు కూడా శివరాత్రికి ఎక్కడెక్కడ ప్రోగ్రాములు జరిగాయో అక్కడ బాగా జరిగాయి, రిజల్టు బాగుంది. పెద్దవారూ చేసారు, చిన్నవారూ చేసారు. ఢిల్లీ మరియు బాంబే పెద్ద ప్రోగ్రాములను పెద్ద మనసుతో చేసాయి. బాప్‌దాదా వారికి అభినందనలు తెలుపుతున్నారు.

**నిజార్ అన్నయ్యతో:-** బాగా చేస్తున్నారు. రిజల్టు బాప్‌దాదాకు నచ్చుతుంది. ఇక ముందు కోసం కూడా ఏ ప్లాన్ అయితే ఆలోచిస్తున్నారో అది బాగుంది, రిజల్టు బాగుంది. ఉల్లాస ఉత్సాహాలతో చేస్తున్నారు, చేస్తూ ఉండండి. నిమిత్తంగా అయితే అయ్యారు కదా. చేయించేవారు బాబాయే అయినా కానీ నిమిత్తమై చేసేవారికి కూడా బాప్‌దాదా ప్రియస్మృతులు లభిస్తాయి.

**డబుల్ విదేశీయులు 65 దేశాలనుండి 800మంది సోదర సోదరీలు వచ్చారు:-** డబుల్ విదేశీయులకు డబుల్ అభినందనలు. బాప్‌దాదా విదేశీయుల గురించి ఒక విషయంలో చాలా సంతోషిస్తారు. విదేశీయులు మధువన లాభాన్ని చాలా చక్కగా తీసుకుంటారు. దూరంగా ఉన్నాకానీ మధుబనం యొక్క లాభాన్ని పొందేందుకు మంచి ప్లాన్ వేస్తూ ఉంటారు. అందరూ రిఫ్రెష్ కూడా అవుతారు, సేవా ప్లాన్లు కూడా వేస్తారు మరియు సేవలో మంచి ఉల్లాస ఉత్సాహాలను కూడా చూపిస్తారు. బాప్‌దాదా రిజల్టు విన్నారు. బాప్‌దాదాకు నచ్చింది. గ్రూపుకు అటెన్షన్ ఇచ్చి బాగా రిఫ్రెష్ చేసారు, ఇలాగే చేస్తూ ముందుకు సాగుతూ ఉండండి. భిన్న భిన్న దేశాలవారు మధువనానికి వచ్చి సేవా ప్లాన్లు మరియు అవస్థలలో ఉల్లాస ఉత్సాహాలు, మిలనానికి మిలనము మరియు స్వ ఉన్నతి యొక్క అల కూడా బాగా కనిపిస్తుంది కావున బాప్‌దాదాకు డబుల్ పురుషార్థీలు, డబుల్ విదేశీయులు కాదు, డబుల్ పురుషార్థీలు మంచిగా అనిపిస్తారు. ఇటువంటి ప్లాన్లు తయారుచేస్తూ విదేశంలో ఉన్నప్పటికీ మధువనానికి సమీపంగా అయ్యేందుకు ఏ ప్లానైతే చేస్తున్నారో అది చాలా బాగుంది. అభినందనలు, అభినందనలు, అభినందనలు. విదేశాలు సేవలో ఏమీ తక్కువగా లేకపోవడాన్ని బాప్‌దాదా చూసారు. ఇండియా ఎలా అయితే భిన్న భిన్న ప్రోగ్రాములతో ముందుకు వెళ్తుందో అలాగే విదేశాలు కూడా ప్రతి సంవత్సరం చేస్తున్న ప్రోగ్రాములు చాలా బాగున్నాయి మరియు తయారుచేసిన ప్లాన్‌ను అమలులోకి కూడా తీసుకువస్తారు, అందుకే బాప్‌దాదా ఇండియన్ సోదరసోదరీల తరపున మీకు విశేషమైన అభినందనలను ఇస్తున్నారు.

**ఈ గ్రూపులో 2000 మంది టీచర్ అక్కయ్యలు వచ్చారు:-** అందరూ వెనక్కి తిరిగి సభకు చేయి ఊపండి. బాగుంది. సేవను బాగా ముందుకు తీసుకువెళ్ళడానికి టీచర్లు నిమిత్తమయ్యారు. మెజారిటీ సేవా ప్లాన్లను తయారు చేస్తారు కూడా, ఇది బాప్‌దాదా కూడా చూసారు కానీ ప్రతి జోన్ కలిసి ఒకట్రెండు ప్రోగ్రాములను చెయ్యాలి. దీనితో ఏమవుతుంది! ఒకరితో ఒకరు కలుసుకునే ఛాన్సు లభిస్తుంది మరియు ఒకరికొకరు సహయోగిగా అయ్యే ఛాన్సు కూడా లభిస్తుంది. ఇకపోతే సేవ చేస్తున్నారు, చెయ్యడం లేదని కాదు, చేస్తున్నారు మరియు చేస్తూ ఉంటారు. ప్రతి జోన్ కలిసి ఇప్పుడు పెద్ద ప్రోగ్రాము చెయ్యాలని బాప్‌దాదా ఆశిస్తున్నారు. చిన్న చిన్నవైతే చేస్తూనే ఉంటారు కానీ ఇటువైపు కూడా సేవ జరుగుతుందని అందరికీ తెలియాలి. ఏదో ఒక ప్రోగ్రామును తయారు చెయ్యండి, ముందుకు వెళ్తూ ఉండండి. టీచర్లను బాప్‌దాదా తమ తోటివారు అని అంటారు. ఎలా అయితే తండ్రి ఉన్నారో అలా టీచర్లు కూడా బాబా సమానంగా మున్ముందుకు వెళ్తూ ఉండాలి, ముందుకు తీసుకువెళ్తూ ఉండాలి.

**సభలో కొంతమంది వి.ఐ.పిలు కూర్చుని ఉన్నారు, వారిలో విశేషంగా అన్నా హజారే కూడా ఉన్నారు:-** మీ ఇంటికి చేరుకున్నారు, మంచిది, సమ్ముఖంగా వచ్చినందుకు చూసారు, విన్నారు, దానితో సమీపంగా వచ్చారు, ఇకముందు కూడా సమీపంగా వస్తూ ఉంటారు. బాగా చేసారు. అందరిదీ విన్నారు, వినిపించారు కూడా. బాప్‌దాదా అందరికీ విశేషంగా స్మృతిని ఇస్తున్నారు. అచ్ఛా.

నలువైపుల ఉన్న పిల్లలు చూస్తున్నారు కూడా, వింటున్నారు కూడా. ఈ సైన్సు సాధనాలు పిల్లలకు సుఖాన్ని అనుభవం చేయిస్తున్నందుకు బాప్‌దాదా సంతోషిస్తున్నారు. అందుకే, ఈ సైన్సు మీకు ఎంతో సహయోగాన్ని అందిస్తుంది అని బాప్‌దాదా ముందే చెప్పి ఉన్నారు. అలాగే ఇస్తుంది, ఇక ముందు కూడా ఇస్తూ ఉంటుంది. అందరూ ఎలా సమ్ముఖంలో

చూడటానికి ప్రయత్నాలు చేస్తారో బాబా చూసారు. వారికి అనుభవం కూడా అవుతూ ఉంది కావున సైన్సు వారికి అభినందనలు, పిల్లలకు సాల్వేషన్ లభించింది. అందరూ చూస్తారు కూడా, వింటారు కూడా. మెజారిటీ దీని లాభాన్ని తీసుకుంటున్నారు అందుకే బాప్‌దాదా పిల్లల ఉల్లాస ఉత్సాహాలు చూసి సంతోషిస్తున్నారు. పిల్లలు ఎక్కడెక్కడ ఉన్నారో, వారందరికీ ఈనాటి హోలీ శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. హోలీ ఉంది, హోలీగా (పవిత్రంగా) ఉంటారు మరియు హోలీ (పవిత్ర) ప్రపంచాన్ని స్థాపన చేస్తున్నారు, అందులో కూడా అందరూ సంతోషిస్తారు. అందరికీ, పిల్లలు ఒక్కొక్కరికీ, దూరంగా కూర్చుని కూడా సమీపతను అనుభవం చేసేవారికి చాలా-చాలా ప్రియస్మృతులు మరియు ఎవరైతే సైన్సు సాధనాలతో ముక్తులై కూర్చున్నారో, ఏదో ఒక పద్ధతితో మిలనము జరుపుకుంటున్నారో వారికి కూడా చాలా చాలా ప్రియస్మృతులు. పిల్లలందరూ దూరంగా కూర్చున్నాకానీ బాబాకు సమీపంగా ఉన్నారు, చూస్తున్నారు మరియు బాప్‌దాదా కూడా చూస్తున్నారు కావున హోలీకి అభినందనలు, అభినందనలు, అభినందనలు.

**దాదీలతో:-** ప్రతి ఒక్కరూ గారాబమైన వారే. ప్రతి ఒక్కరూ హృదయానికి అధికారులు, అధికారము తీసుకుంటున్నారు. (దాదీ జానకి బాబాను కౌగిలించుకున్నారు) అందరికీ ప్రేమ.

**మోహినీ అక్కయ్య:-** బాగా చేస్తున్నారు, ధైర్యం బాగుంది. ఎక్కడ ధైర్యముంటుందో అక్కడ సహాయము ఉంటుంది.

**రుక్మిణి అక్కయ్యతో:-** చాలా ధైర్యవంతులు, బాగా చేసారు. వారి పాలనకు రిజల్టు బాగుంది. ఏది జరిగిందో అది డ్రామా. ఆయువు కూడా ఎక్కువ కదా.

**విద్య అక్కయ్య (కాన్పూర్)తో:-** చాలా ధైర్యం చేసి వచ్చారు, మంచి పని చేసారు. లెక్కాచారాలు పూర్తయ్యాయి. సేవకు నిమిత్తంగా అయి ఉన్నారు. బాగుంది. డ్రామా జరిగింది, డ్రామాతో ఏ చింత ఉండదు, నిశ్చింత.

**సుందర్‌లాల్ అన్నయ్య (ఢిల్లీ హరినగర్)తో:-** ఆది నుండి నిమిత్తమై ఉన్నారు. నిశ్చింతగా ఉండండి. కొంచెం చింత వస్తుంది. ఇక్కడకు వచ్చారు, చెక్ చేయించుకోండి. ఆపరేషన్ అవసరం లేకుండా ఉండచ్చు.

(ముగ్గురు అన్నయ్యలు బాప్‌దాదాకు పుష్పగుచ్ఛాలను ఇచ్చారు)

బాంబే మరియు ఢిల్లీ రెండు చోట్ల సేవ బాగా జరగడాన్ని బాబా చూసారు. ఏ లక్ష్యము పెట్టుకున్నారో అది బాగుంది. (హైదరాబాదులో కూడా సేవ బాగా జరిగింది) హైదరాబాదు వారికి అభినందనలు పంపండి, టోలీ పంపండి. సేవాధారీ బిడ్డ (జస్టిస్ ఈశ్వరయ్య అన్నయ్య) మంచివారు, వారి పేరు బాగుంది.

(సైన్సు సాధనాలు బాగున్నాయి కానీ విఘ్నాలు కూడా వస్తున్నాయి) మన రాజ్యం కాదు కదా, ఈ కొంచెం కష్టమయితే ఉంటుంది. కలిసి ఏదైనా సాధన తయారు చెయ్యండి. తయారయ్యాయి కనుక తప్పకుండా ముందుకు వెళ్తాయి.

అందరికీ ఉల్లాస ఉత్సాహాలు ఉన్నాయి, సేవను పెంచండి. చిన్న చిన్న సెంటర్లు ఉన్నాయి, పెద్దవి కూడా ఉన్నాయి.

(సేవలో ఏ నవీనత ఉండాలి)

వచ్చినవారిని సమీపంగా తీసుకువచ్చే క్రొత్తదనాన్ని తీసుకురండి. కనీసం స్టూడెంట్‌గా అయితే అవ్వాలి, అప్పుడప్పుడూ వచ్చేవారు స్వయంగా సంపర్కాన్ని పెంచుకోవాలి. మేము వెళ్ళాలి అని వారికే అనిపించాలి, రాబోయే వారి రిజల్టు ఇలా ఉండాలి. ఇప్పుడు వచ్చారు, మంచిది, మంచిది అని వెళ్ళిపోతారు. ఇప్పుడు సమీపంగా తీసుకురండి. కనీసం స్టూడెంట్‌గా కాకపోయినా కానీ వచ్చేవారిగా, కలిసేవారిగా, వినేవారిగా అవ్వాలి, కనీసం మురళి అయితే వినాలి.

(పరమాత్మ వచ్చేసారు అన్న టాపిక్ పెట్టవచ్చా) పెట్టవచ్చు ఏదైనా మాట చెప్పి తర్వాత ఇది చెప్పండి. అంతేకానీ బాబా వచ్చేసారు, బాబా వచ్చేసారు అని కాదు. ఏ కారణంతో అంటున్నారు. (ఇన్నర్‌పీస్, గ్లోబల్ హార్మనీ టాపిక్ పెట్టవచ్చా) అటువంటి ఏ టాపిక్ అయినా పెట్టవచ్చు, అయినా కానీ పరస్పరంలో కూర్చోండి. చాలా టాపిక్స్ పరస్పరంలో కూర్చుని తయారు చెయ్యవచ్చు.

**క్రొత్త వెబ్‌సైట్ తయారు చేసారు, దీని ద్వారా ఇంటర్‌నెట్‌లోనే ఎవరైనా కోర్సు చెయ్యవచ్చు:-** అందరూ పాస్ చేసారు కనుక నడిపించండి. బాగా చేసారు, బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ఏమి చేసినా లాభము.

(11వేల మురుమురాలపై ఓం శాంతి అని వ్రాసి వాటితో చేసిన మాలను బాప్‌దాదాకు ఇచ్చారు)

# "శుభ భావనతో ఒకరికొకరు సహయోగులుగా అయ్యి నిర్విఘ్నంగా ఉండండి మరియు అందరినీ నిర్విఘ్నంగా చెయ్యండి. సదా సంతోషంగా ఉండండి, అందరినీ సంతోషపరచండి"

ఈరోజు సర్వ ఖజానాలకు యజమాని తమ ఖజానాలతో సంపన్నమైన పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. హృదయం నుండి వాహ్ పిల్లలూ వాహ్! అని వెలువడుతుంది. పిల్లలు ప్రతి ఒక్కరి ముఖంలో ఖజానాల ప్రాప్తి యొక్క ప్రకాశము మెరుస్తుంది. మెజారిటీ పిల్లలలో ఖజానాలతో సంపన్నంగా ఉన్న ప్రకాశము కనిపిస్తుంది. బాప్‌దాదా వాహ్ పిల్లలూ వాహ్! అంటూ పిల్లలు ఒక్కొక్కరి గుణగానం చేస్తున్నారు. చెప్పండి, వాహ్ వాహ్ పిల్లలు కదూ! బాబా చెప్పారు, పిల్లలు చేసారు. పిల్లలు ప్రతి ఒక్కరి ముఖంలో, మస్తకంలో ఖజానాలకు యజమానిని అన్న ప్రకాశం కనిపించాలి అని బాబా అంటారు. దానిని ప్రతి ఖజానాకు అధికారి అయిన పిల్లలలో చూసి ఈరోజు బాప్‌దాదా సంతోషిస్తున్నారు మరియు ఏ పాటను పాడుతున్నారు? వాహ్ పిల్లలూ వాహ్! ఎలా అయితే ఈరోజు ప్రతి ఒక్కరి ముఖములో ఖజానాల సంపన్నత ప్రకాశిస్తుందో అలాగే సదా ఉండండి. ఎవరు చూసినా మీ ముఖము మాట్లాడాలి, మీరు మాట్లాడాల్సిన అవసరము లేదు. ఇప్పుడు ఎలా అయితే మీ ముఖము ప్రకాశిస్తుందో అలా సదా ఉంటుందా అని పరిశీలించుకోండి. ఎవరు చూసినా మీ ముఖము మాట్లాడాలి, నోటితో మాట్లాడాల్సిన అవసరం లేదు, ముఖము మాట్లాడాలి. ఇలాగే సదా ఖజానాలతో సంపన్నంగా, కర్మలు చేస్తూ కావచ్చు, యోగం చేస్తూ కావచ్చు, బాబా స్మృతిలో ఉంటూ కావచ్చు, సదా ఇలాగే కనిపించాలి. ప్రతి ఒక్కరూ తమ ప్రకాశిస్తున్న ముఖము సమానంగా ఉండగలరు కదా! ఎందుకంటే ప్రస్తుతం సమయం గడుస్తున్న కొద్దీ పరిస్థితుల అనుసారంగా టెన్షన్ పెరుగుతుంది. అప్పుడు మీ ముఖము వారిని సంతోషపరుస్తుంది. ఇటువంటి సేవను చెయ్యడానికి పిల్లలు ప్రతి ఒక్కరూ తయారీలు చేసుకోవాలి. ఖజానాలు ఏమేంటివి? తెలుసు కదా! విశేష ఖజానాలు - జ్ఞానము, యోగము, ధారణ, వీటిని స్వయంలో పరిశీలించుకోండి.

బాప్‌దాదా ఈనాటి సభలో విశేష ఖజానాలతో సంపన్నమైన పిల్లలను చూస్తున్నారు. అన్నిటికన్నా శ్రేష్ఠ ఖజానా - ప్రస్తుత సంగమ సమయము, ఎందుకంటే ప్రస్తుత సమయంలో స్వయంగా తండ్రి, తండ్రి గురువు సంబంధంలో వచ్చి ఉన్నారు. ప్రస్తుత సమయంలో స్వయంగా తండ్రి పిల్లలను ఖజానాలతో సంపన్నంగా చేస్తున్నారు. మరి చెప్పండి, సమయముపై ప్రేమ ఉంది కదా! మాలో సర్వ ఖజానాలు జమ అయి ఉన్నాయా అని అందరూ పరిశీలించుకోండి. బాబా సమానంగా సర్వ ఖజానాలను పంచుతున్నారా? బాబా సమానంగా మేము కూడా ఖజానాలకు అధికారులము అని భావించేవారు చేతులెత్తండి. బాప్‌దాదా సంతోషిస్తున్నారు, చేతులైతే మెజారిటీ ఎత్తుతున్నారు. బాప్‌దాదా పిల్లలు ప్రతి ఒక్కరికీ ఖజానాలతో సంపన్నతకు అభినందనలు తెలుపుతున్నారు. బాగుంది, బాప్‌దాదా ఖజానాలతో నిండుగా ఉన్న తమ పిల్లలను చూసి సంతోషిస్తున్నారు.

అన్ని వైపులనుండి వచ్చిన పిల్లలను చూసి బాప్‌దాదా పిల్లలందరికీ స్వాగతం పలుకుతున్నారు. ఎలా అయితే ఇప్పుడు అందరూ సంతోషంతో నిండుగా కనిపిస్తున్నారో అలాగే సదా ఉంటారా? ఏ పరిస్థితి వచ్చినా కానీ పరిస్థితులు మన ఖజానాల సంతోషాన్ని తీసుకుపోకూడదు. ఇప్పుడు ఎలా అయితే సంతోషపు ముఖము ఉందో, స్నేహము ప్రేమల ముఖము ఉందో అలాగే సదా ఉండండి. చెప్పండి, ఉండగలరా? సదా ఉంటాము, గడిచిందేదో గడిచిపోయింది, ఇప్పుడు సదా ఉంటాము అనేవారు చేతులెత్తండి. చూడండి, చేతులైతే అందరూ ఎత్తుతున్నారు, మెజారిటీ ఎత్తుతున్నారు. మరి ఎప్పుడూ ఏ పరిస్థితి వచ్చినాకానీ ఇటువంటి ముఖమే ఉండాలి, తల అయితే ఊపండి. ఉంటుందా? ఉంటుందా? ఎవరు వచ్చారు అని అప్పుడు అందరూ చూస్తారు, మిమ్మల్ని చూసి వారు సగం సంతోషంలోకి వచ్చేస్తారు. అచ్ఛా. ఈరోజు ఏ జోన్ వచ్చింది?

**సేవ టర్న్ ఇండోర్ జోన్‌వారిది:-** అచ్ఛా, సగం హాలు ఇండోర్ జోన్‌వారు నిల్చున్నారు. వాహ్ పిల్లలూ వాహ్! బాగుంది, బాప్‌దాదా పిల్లలందరినీ చూసి సంతోషపు చప్పట్లు కొడ్తున్నారు. కానీ అక్కడకు వెళ్ళినాకానీ ఇక్కడ ఎలా అయితే సంతోషమయ ముఖంతో ఉన్నారో, అలాగే సదా ఉండాలి. ఈ ప్రతిజ్ఞను స్వయంతో చెయ్యండి. చూడండి, ఇది మంచిగా అనిపిస్తుంది కదా! వాడిపోయిన ముఖాన్ని కూడా పెట్టండి మరియు నవ్వుతున్న ముఖాన్ని కూడా పెట్టండి, ఏది మంచిగా అనిపిస్తుంది? నవ్వుతున్న ముఖము మంచిగా అనిపిస్తుంది కదా! మరి ఈరోజు నుండి పిల్లలందరూ, కేవలం జోన్ కాదు, పిల్లలందరూ తమ హృదయంలో ప్రతిజ్ఞ చెయ్యండి - సదా సంతోషంగా ఉంటాము మరియు అందరినీ సంతోషపరుస్తాము. ఎందుకంటే సంతోషంవంటి ఔషధం లేదు. బాప్‌దాదా అనేకసార్లు సంతోషంలోని అద్భుతాన్ని వినిపించారు. అది కేవలం ఒక్క సంతోషంలోనే ఉంది. చూడండి, ఏదైనా వస్తువు పంచితే అది మన దగ్గర తగ్గిపోతుంది కానీ సంతోషాన్ని ఒకవేళ పంచితే, అది తగ్గుతుందా?

పెరుగుతుంది కదా! కావున బాప్‌దాదా యొక్క ఈ స్లోగన్‌ను గుర్తుంచుకోండి. ఇక్కడ (మస్తకంపై) వ్రాసుకోండి - సంతోషంగా ఉండాలి మరియు సంతోషపరచాలి. ఇష్టమేనా? ఎవరికి ఇష్టమో వారు చేతులెత్తండి. మరి ఇంతమంది సంతోషమయ పిల్లలను చూసి బాబా ఇంకెంత సంతోషిస్తారు! మరి పక్కా ప్రతిజ్ఞ చేయండి, ఏమి చెయ్యాలి? సంతోషంగా ఉంటాము మరియు సంతోషాన్ని పంచుతాము. పక్కానా? లేక ఇక్కడే ఏదైనా జరిగితే సంతోషం మాయమవుతుందా? వద్దు. సంతోషం మాయమయ్యే విషయమే లేదు. ఈరోజు నుండి అందరూ పరిశీలించుకోండి. సంతోషాన్ని పోనివ్వకండి. శక్తి ఉందా? ఉంటే చేతులెత్తండి. అచ్ఛా. చూడండి, మీ జోన్‌వారు, మీ సెంటరువారు మీ చేతిని చూస్తున్నారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ధైర్యమునైతే ఉంచారు. మీ ధైర్యము, తండ్రి సహాయము కలిసి ఉంటాయి. అందరి ఫోటో అయితే తీస్తున్నారు కదా! ఈ ఫోటోను ఈ జోన్ వారికి కూడా ఇవ్వండి. ఒకవేళ వచ్చేవారికి కావాలంటే ఈ ఫోటోను ఇవ్వండి. ఈరోజు ఉన్న ముఖము సదా ఉండాలి. మరి అందరికీ సమ్మతమేనా, సదా సంతోషంగా ఉంటారా మరియు సంతోషాన్ని పంచుతారా? సమ్మతమేనా? రెండ్రెండు చేతులెత్తండి. అచ్ఛా. మీ ఈ ఫోటోను గుర్తుంచుకోండి.

ఇప్పుడు బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారంటే మిమ్మల్ని ఒక్కొక్కరిని దూరంనుండి ఎవరు చూసినా, మీరు నవ్వుతూ కనిపించాలి, మీ సంతోషమయ ముఖమును చూసి వారూ సంతోషించాలి, ఈ సేవను చేస్తారా? చేస్తారా? అచ్ఛా, చేతులెత్తండి. వాహ్ పిల్లలూ వాహ్! అని బాబా అంటున్నారు. ఈరోజు నుండి అన్ని స్థానాలలో అకస్మాత్తుగా ఎవరు వచ్చినా, బాప్‌దాదా కూడా పంపిస్తారు ఎందుకంటే పిల్లలు అలాంటి ఇలాంటి ముఖాన్ని బాప్‌దాదా చూడాలనుకోవడం లేదు. మరి బాప్‌దాదాను సంతోషపెట్టాలి కదా? చేస్తారా? అందరూ మనస్ఫూర్తిగా హాఁ జీ అంటున్నారు. ఇప్పుడు ప్రతి సెంటరువారు తమ తోటివారిని పరిశీలించండి, ఏమీ అనద్దు, ఎందుకు-ఏమిటి అని అనద్దు, కానీ మీ ముఖము ఎంత ప్రేమగా పెట్టాలంటే వారు మౌనంగా ఉండిపోవాలి. ఈ సేవను చేస్తారు కదా! స్వయం ఉండండి మరియు ఇతరులను కూడా తమ సమానంగా చెయ్యండి. ఎవరైనా అకస్మాత్తుగా ఎప్పుడైనా ఏ సెంటరుకైనా వెళ్తే మేము సంతోష స్థానానికి వెళ్ళాము అని వారికి అనుభవం అవ్వాలి. ఎక్కడ సంతోషము ఉంటుందో అక్కడ అన్నీ ఉంటాయి. ఎప్పుడైనా చూడండి, ఎవరైనా వీడ్కోలు తీసుకునేటప్పుడు ఏమని అంటారు? సంతోషంగా ఉండండి, వర్ధిల్లండి అని అంటారు కదా. మరి ఇప్పుడు బాప్‌దాదా అకస్మాత్తుగా ఎవరినైనా పంపిస్తారు, గుప్తంగా, చూస్తారు, ఎందుకంటే పిల్లలైన మీరందరూ పెద్ద పెద్ద తండ్రి పిల్లలు కదా. బాప్‌దాదా కూడా పిల్లలను చూసి సంతోషిస్తున్నారు మరియు హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నారు. సదా సంతోషంగా వర్ధిల్లండి. ఈరోజు క్రొత్తవారు చాలామంది రావడం కూడా బాప్‌దాదా చూసారు.

ఈరోజు మొదటిసారి వచ్చినవారు చేతులెత్తండి, ఎంతమంది ఉన్నారో చూడండి! వచ్చినవారికి బాప్‌దాదా అభినందనలు తెలుపుతున్నారు. టూ లేట్ సమయంకన్నా ముందే వచ్చారు, కానీ అద్భుతం చేసి చూపించండి. ధైర్యముందా? మొదటిసారి వచ్చినవారు లేవండి, చూడండి. ఎంతమంచి వచ్చారో అందరూ చూసారా. అచ్ఛా.

**ఇండోర్ హాస్టల్ కుమారీలు 150 మంది వచ్చారు:-** బాగుంది, బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ప్రతి ఒక్క కుమారి సర్వీసబుల్ రత్నమై వెలువడుతుంది. అందరిలో ధైర్యముందా? ధైర్యముంటే చేతులెత్తండి. అయితే పిల్లల ధైర్యము తండ్రి సహాయము ఉండనే ఉన్నాయి. బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు, ధైర్యవంతులపై ఎక్స్‌ట్రా సహాయ సంకల్పం బాప్‌దాదాకు ఉంటుంది. మరి ఈరోజు ఎవరైతే వచ్చారో, వారికి ఒక్కొక్కరికీ బాప్‌దాదా విశేషమైన ధైర్యాన్ని ఇస్తున్నారు. ఎప్పుడూ గాబరా పడవద్దు. నా బాబా అనండి, బాబా హాజరైపోతారు. కేవలం మనసుతో అనండి, ఊరికే నా బాబా అని అనడం కాదు. బాబాకు కూడా పిల్లలపై ప్రేమ ఉంది. ధైర్యం మీది సహాయం బాబాది ఉండనే ఉంది.

ఈ సంవత్సరానికి ఇది చివరి మీటింగ్, కానీ వచ్చే సీజన్ కోసం ప్రతి ఒక్కరూ రెండు కార్యాలు చెయ్యాలి - ఒకటి, తమ సేవాస్థానాన్ని సదా శుభ భావన, శుభ కామనలతో సదా నిర్విఘ్నంగా తయారు చెయ్యడం. స్వయం నిర్విఘ్నంగా ఉండండి, సర్వులను నిర్విఘ్నంగా చెయ్యండి. సమ్మతమేనా, చేతులెత్తండి. చేతులైతే మంచిగా ఎత్తుతారు. బాప్‌దాదా చేతులను చూసి సంతోషిస్తారు కానీ బాబాను సదా సంతోషపెట్టండి. ఆలోచించద్దు, ఆలోచనకు అవకాశం ఇవ్వద్దు. అయినప్పటికీ బాబా అయితే సదా సంతోషంగా ఉంటారు మరియు సదా పిల్లలు ప్రతి ఒక్కరికీ 'అమర భవ' అని ఆశీర్వాదం ఇస్తూ ఉంటారు. కానీ వచ్చే సీజన్‌కు ఏమి చేస్తారు? బాప్‌దాదా సంకల్పం ఏమిటంటే, పిల్లలు ప్రతి ఒక్కరికీ తమ బలహీనతలు ఏమిటో తెలుసు, విశేష బలహీనతను, మీ బలహీనత మీకు తెలుసు కదా. ఆ బలహీనతను సమాప్తం చేసుకుని రండి. వ్యర్థ సంకల్పాలు కావచ్చు, క్రోధం కావచ్చు, చిన్న చిన్న క్రోధం కూడా స్వయాన్ని మరియు స్థానాన్ని విసిగిస్తాయి. కనుక, ఏ బలహీనత అయితే ఉందో దానిని సమాప్తం చేసుకుని రండి. ఇష్టమేనా? ఇష్టమైతే రెండ్రెండు

చేతులెత్తండి. వాహ్ భాయి వాహ్! చేతులెత్తడంలో ఎలా అయితే ఎవరెడీగా ఉన్నారో అలాగే త్యాగం చెయ్యడంలో కూడా ఎవరెడీగా ఉండండి. మరి వచ్చే సీజన్ ఎటువంటి సభ అవుతుంది? నిర్విఘ్నమైన, తండ్రి మనసుకు నచ్చిన వారి సభ అవుతుంది. దాదీలు, ఇష్టమేనా? చేతులెత్తండి. ఇప్పుడు చూస్తాము. సెంటరువారు రోజూ రాత్రికి గుర్తు తెప్పించుకోండి, ప్రతిజ్ఞ ఏమి చేసారు? ప్రతిజ్ఞ అనుసారంగా నడుచుకుంటున్నారా? శుభ భావనతో అడగండి, పొడిచినట్లుగా అడగవద్దు. శుభ భావనతో ఒకరికొకరు సహయోగులుగా అయ్యి ఒకరినొకరు ముందుకు తీసుకువెళ్ళే శుభ భావనతో సూచన ఇవ్వండి.

మరి ఇప్పుడు ఈనాటి స్లోగన్ ఏమిటి? సంతోషంగా ఉంటాము, సంతోషపరుస్తాము. ఇష్టమే కదా! ఇష్టమైతే చేతులెత్తండి. ఫోటోగ్రాఫర్లు ఈ ఫోటోను తియ్యండి. ఏ బలహీనత ఉన్నా ఈరోజు దాన్ని ఈ హాలులోనే వదిలేసి వెళ్ళండి, మీతో తీసుకువెళ్ళద్దు. చెయ్యగలరా? ఇందులో చేతులెత్తండి. అభినందనలు, అభినందనలు, అభినందనలు. అచ్ఛా.

**డబుల్ విదేశీయులు:-** బాప్‌దాదా డబుల్ విదేశీయులు అని అనరు, డబుల్ పురుషార్థీలు అని అంటారు. ఇష్టమే కదా. డబుల్ విదేశీయులు కూడా లోపల లోపలే పరివర్తనా విధి బాగా చెయ్యడాన్ని బాప్‌దాదా చూసారు. డబుల్ విదేశీయులు ముందుకు పోవడాన్ని చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. పురుషార్థంలో ఉల్లాస ఉత్సాహాలను పెంచుకుంటూ ఉంటారు, ఈ ప్రతిజ్ఞ చేసి వెళ్తున్నారు. అంతే కదా! ప్రతిజ్ఞ చేస్తారు కదా! ఈసారి డబుల్ పురుషార్థీలు మంచి రిజల్టుతో పరస్పరం కలుసుకోవడాన్ని మరియు శ్రేష్ఠ సంకల్పాన్ని చెయ్యడాన్ని చూసాము. కానీ ఈ సంకల్పాన్ని అక్కడకు వెళ్ళిన తర్వాత కూడా రోజూ గుర్తు తెచ్చుకోండి. రాత్రి సమయంలో పడుకునే ముందు, చేసిన సంకల్పం జరుగుతుందా అని పరిశీలించుకోండి. ఒకవేళ జరగకపోతే రాత్రి పడుకునే ముందు మరుసటి రోజు యొక్క ఉల్లాస ఉత్సాహాన్ని ఇమర్జ్ చేసుకుని పడుకోండి. చేసిన సంకల్పం ఇమర్జ్ అయి ఉందా లేక కొంచెమైనా మర్జ్ అవుతుందా అని ఉదయాన్నే లేచి చూసుకోండి. ఒకవేళ మర్జ్ అయితే మళ్ళీ ఉత్సాహంలోకి రండి. విదేశీయులలో చాలా తేడా రావడాన్ని బాప్‌దాదా చూసారు మరియు బాప్‌దాదా మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నారు, వాహ్ పిల్లలూ వాహ్! (వాహ్ బాబా వాహ్) పిల్లలు ఒక్కరు కూడా తక్కువ కాదు అని బాప్‌దాదా భావన. ఒకరికన్నా మరొకరు ముందున్నారు, విదేశాలవారు కావచ్చు, దేశంవారు కావచ్చు. విదేశాలవారు మధువనంలో ఉన్నతికి సాధనాలేవైతే పెట్టారో అది చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. మధువనం నుండి లాభాన్ని కూడా పొందుతారు, అది చూసి బాప్‌దాదా సంతోషిస్తారు ఎందుకంటే విదేశాలలో అయితే ఇంతమంది ప్రోగు అవ్వరు, కానీ మధువనానికి వచ్చి విదేశీయులందరూ మధువన లాభాన్ని పొందడంలో మంచిగా ఉన్నారు, ఇది చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. దేశంవారైన మీరు కూడా విదేశీయుల పురుషార్థం చూసి సంతోషిస్తున్నారు కదా! చూడండి, మిమ్మల్ని చూసి అందరూ సంతోషిస్తున్నారు. బాగుంది, బాప్‌దాదా యొక్క విశేష అభినందనలు, అభినందనలు, అభినందనలు.

**2000 మంది టీచర్లు వచ్చారు:-** టీచర్లు చేతులెత్తండి. టీచర్లు చాలామంది ఉన్నారు. టీచర్ అంటే తమ ఫీచర్లతో ఫ్యూచర్‌ను (భవిష్యత్తు) చూపించేవారు. బాప్‌దాదా టీచర్లకు చాలా-చాలా-చాలా హృదయపూర్వక ప్రేమను ఇస్తున్నారు ఎందుకంటే టీచర్లు బాబా సమానమైన డ్యూటీలో ఉన్నారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు కానీ... కానీ అనేది ఉంది, కానీ ఇప్పుడు అది వినిపించము. కానీ ప్రతి ఒక్క టీచరు అంటే ఫీచర్ల ద్వారా బాబాను ప్రత్యక్షం చేసేవారు. బాగుంది, కృషి చేస్తున్నారు, అది కూడా బాప్‌దాదా చూస్తున్నారు కానీ సెంటరును నిర్విఘ్నంగా చెయ్యడము, ఇప్పుడింకా బాప్‌దాదా యొక్క ఈ కోరిక పూర్తి కాలేదు. ఇప్పుడు ఈ సంవత్సరమే ఇది పూర్తి చెయ్యండి. ప్రతి ఒక్కరి నుండి "మా జోన్ నిర్విఘ్నంగా అయ్యింది" అన్న ఉత్తరం రావాలి. వీలవుతుందా? వీలవుతుందా? ధైర్యము తక్కువగా ఉంచుతారు! ఇప్పుడు ఈ సంవత్సరము అద్భుతం చేసి చూపించండి. ధైర్యముంది కదా! ధైర్యముంటే అయిపోతుంది. బాప్‌దాదా మీ తోడుగా ఉన్నారు. అయినప్పటికీ బాప్‌దాదా మీ భాగ్యాన్ని చూసి సంతోషిస్తారు. ఇప్పుడింకా సంతోషపరచండి. అర్థమయింది కదా. అచ్ఛా. వచ్చే సీజన్‌కల్లా ఏమి చేస్తారు? దృఢ సంకల్ప మాలను ధరించండి. బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారో అది వినిపించాల్సిన అవసరం లేదు. బాప్‌దాదా కోరుకునేది, మీరూ కోరుకునేది, దానిని ప్రాక్టికల్‌లో చెయ్యండి. సరేనా. సరేనా టీచర్లు! చేతులెత్తండి. చాలామంది టీచర్లు ఉన్నారు. వాహ్ టీచర్లు వాహ్! అచ్ఛా, వచ్చే సీజన్‌కల్లా ఏమి చెయ్యాలో వినిపించాము. చెయ్యాల్సిందే. అందరూ గట్టిగా చెప్పండి, చెయ్యాల్సిందే. బాప్‌దాదా ఎంత సంతోషిస్తారు, వాహ్ పిల్లలూ వాహ్!

ఏ బలహీనతలైతే ఉన్నాయో వాటిని వదలాల్సిందే. వదలాల్సిందే, ఇది పక్కానా? చెయ్యాల్సిందే అని పక్కా సంకల్పం ఉన్నవారు చేతులెత్తండి. అచ్ఛా. చేతులైతే చాలా బాగా ఎత్తారు. బాప్‌దాదా చేతుల్ని చూసి సంతోషిస్తారు. ఇప్పుడు చెయ్యడంలో

నంబర్‌ను తీసుకోవాలి. మరి ఈ సీజన్‌లో ఏ సంకల్పమైతే చేస్తున్నారో అది సంకల్పం కాదు, చెయ్యాల్సిందే. ఏమి జరిగినా కానీ మారాల్సిందే. ఈ దృఢ సంకల్పం చెయ్యండి. చివరకు సమయాన్ని సమీపంగా తీసుకురావాలి. మన రాజ్యంలోకి వెళ్ళాలి కదా. వెళ్ళాలి కదా. వెళ్ళాలి అంటే చేతులెత్తండి. వెళ్ళాలా? మరి చూస్తాము, వెళ్ళేందుకు తయారీలు చెయ్యవలసిందే. అచ్ఛా.

అందరికీ చాలా-చాలా-చాలా బాప్‌దాదా ప్రియస్మృతులు. ఈరోజుల్లో అందరూ సైన్సు సాధనాలతో సమీపంగానే చూస్తున్నారు. మరి, చూసేవారందరికీ మరియు సమ్ముఖంలోని వారికి అందరికీ బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు హృదయ హారమును బాప్‌దాదా వేస్తున్నారు. అచ్ఛా. ఓం శాంతి.

**దాదీలతో:-** బాప్‌దాదా అయితే తోడుగా ఉన్నారు. (తోడుగా ఉన్నారు, తోడుగా ఉంటారు, తోడుగా వస్తారు) పక్కా ప్రతిజ్ఞ. ఎప్పటి వరకు ఉంటారో అప్పటి వరకు మంచిగా ఉంటారు.

**మోహినీ అక్కయ్య:-** చూడండి, వీరు మరుజీవా అయ్యారు. మంచిది. (ఆశీర్వాదం ఉంది) ఆశీర్వాదాలు అందరికీ ఉన్నాయి. (గుల్జార్ దాదీకు కూడా) అందుకే నడుస్తున్నారు కదా.

(నిర్వైర్ అన్నయ్య బాబాకు ధన్యవాదాలు తెలిపారు) పిల్లలకు ధన్యవాదాలు.

(ఢిల్లీ మేళా సమాచారాన్ని చూపించారు) మంచి రిజల్టు ఇది.

**గోలక్ అన్నయ్యతో:-** స్వయాన్ని సంతోషంగా పెట్టుకోండి. ఏ పరిస్థితి వచ్చినా కానీ, పరిస్థితిని బాబాకు ఇచ్చేయండి.

**రుక్మిణి దీదీతో:-** మంచిగా అయిపోతారు. అందరి ప్రేమ ఉంది కదా. అందరి ప్రేమ ఉంది, బాబా ప్రేమ కూడా ఉంది, ప్రేమ అంతా మంచిగా చేసేస్తుంది. (ఋణం తీర్చుకోవడానికి వచ్చాను అని నిన్న అంటున్నారు) ఋణం ఏమీ లేదు, విషయాన్ని చిన్నగా చెయ్యండి, పెద్దదిగా చెయ్యకండి, అంతా మంచిగా అయిపోతుంది. అచ్ఛా. అందరికీ ప్రియస్మృతులు.

**వి.ఐ.పీలతో:-** ఇప్పుడిక అతిథులు కారు, ఇంటివారు. చెప్పండి, ఇంటివారు కదా. చేతులెత్తండి. బాబా హృదయంలో ఉన్నారు. బాబాను తమ హృదయంలో కూర్చోబెట్టుకున్నారు. హృదయాభిరాముడు కదా! హృదయంలో కూర్చోబెట్టుకోండి. ఏమి జరిగినా కానీ హృదయాభిరాముడు సహాయం చేస్తారు. అందరూ వచ్చారు, అందరూ హృదయాభిరాముని స్థానానికి వచ్చారు. మనసులోని ఆశలన్నీ ఇక్కడకు రాగానే సమాప్తం చేసెయ్యండి. పిల్లలను కలిసి, ఇచ్చిపుచ్చుకోవడాలు చేసి మనసులో ఉన్నదంతా సమాప్తం చేసెయ్యండి. మనసులో సంతోషాలను నింపుకుని వెళ్ళండి. ఆనందమే ఆనందము. బాప్‌దాదా అభినందనలు తెలుపుతున్నారు, రానైతే వచ్చారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. మీ ఇంటికి చేరుకున్నారు, దారి అయితే చూసారు. ఇప్పుడు కూడా వస్తూ ఉండండి, సంబంధ-సంపర్కాన్ని పెట్టుకుంటూ ఉండండి. అచ్ఛా. వచ్చారు, మంచిది. బాప్‌దాదా ప్రియస్మృతులను ఇస్తున్నారు.

**దుబాయ్‌లో క్రొత్త భవనం తయారైంది, దాని ఉద్ఘాటన రిమోట్ కంట్రోల్‌తో బాప్‌దాదా చేసారు:-** (జ్యోతి అక్కయ్య, దుబాయ్) సేవా సహచరులు మంచిగా ఉన్నారా? పెంచండి. సమీపంగా ఉన్నారు కదా. సమీపంగా ఉండటంలో ఉండే శక్తి మీకు లభిస్తుంది. ఆనందంగా ఉండండి. ఏ కార్యమైనా, బాబా మీ కార్యము మీరే చెయ్యండి. బాప్‌దాదా సహాయకులుగా ఉన్నారు.

(జైపూర్‌లో కూడా క్రొత్త ఆడిటోరియం తయారైంది, దాని ఉద్ఘాటన కూడా బాప్‌దాదా రిమోట్‌తో చేసారు) అభినందనలు.

అచ్ఛా - అందరూ లగనములో మగనమై ఉన్నారు. తోడుగా ఉన్నారు, తోడుగా ఉంటారు మరియు తోడుగా రాజ్యంలోకి వస్తారు. అచ్ఛా.

## "వర్తమాన వాయుమండలం అనుసారంగా మనసా శక్తి ద్వారా పవర్‌ఫుల్ సకాశ్ ఇచ్చే సేవను చెయ్యండి, వృత్తి ద్వారా వృత్తులను పరివర్తన చెయ్యండి"

పిల్లలు ప్రతి ఒక్కరి ప్రేమ బాబాకు చేరుకుంటుంది. ప్రేమకు స్పందిస్తూ బాప్‌దాదా కూడా పిల్లలందరికీ పదమారెట్ల ప్రేమను ఇస్తున్నారు. పిల్లలు ప్రతి ఒక్కరూ స్నేహంలో ఇమిడి ఉన్నారు. బాప్‌దాదా కూడా స్నేహీ పిల్లలను చూసి పదే పదే మనసులో వాహ్ పిల్లలూ వాహ్! అని అనుకుంటున్నారు. పిల్లలు లేకపోతే బాబాకు బోసిగా అనిపిస్తుంది, అలాగే పిల్లలకు కూడా బాబా లేకపోతే బోసిగా అనిపిస్తుంది.

ఈరోజు పిల్లలు ప్రతి ఒక్కరి మస్తకంలో బాబా స్నేహం ఇమిడి ఉంది. బాబా హృదయం పిల్లలందరినీ వాహ్ పిల్లలూ వాహ్ అని అంటుంది. ఈరోజు విశేషంగా డబుల్ విదేశీయుల మిలనము రోజు. బాప్‌దాదా విదేశీ సేవలతో సంతుష్టంగా ఉన్నారు. భారతదేశ సేవ కూడా తక్కువేమీ కాదు. కానీ ఈనాటి ప్రమాణంగా బాప్‌దాదా విదేశీ సేవల విస్తారం బాగా జరగడాన్ని చూసారు. తప్పిపోయిన మంచి మంచి పిల్లలు తమ వారసత్వాన్ని తీసుకోవడానికి వస్తున్నారు. సమయము తన దృశ్యాలను చూపిస్తుంది కానీ పిల్లలు, దేశం వారైనా, విదేశీయులైనా, తమ సేవలో ముందుకు వెళ్తున్నారు. బాప్‌దాదా పిల్లల సేవను చూసి సంతోషిస్తున్నారు. ప్రతి శ్రేష్ఠ కార్యం యొక్క రిజల్టును చూసి మనస్ఫూర్తిగా వాహ్ పిల్లలూ వాహ్! అని అంటున్నారు. డబుల్ విదేశీయులు కూడా నలువైపులా సందేశాన్ని ఇవ్వడంలో, పరిచయాన్ని ఇవ్వడంలో తక్కువగా ఏమీ లేరు. అలాగే భారతదేశ పిల్లలు కూడా సేవలో తక్కువగా లేరు. బాప్‌దాదా ఇద్దరి సేవలనూ చూసి సంతోషిస్తున్నారు. అలాగే మానసిక స్థితిలో కూడా నంబరువారీగా ఉన్నారు. ఇప్పుడు స్వ స్థితి మరియు సేవా స్థితి రెండింటిలో తీవ్రంగా ఉండాలని బాప్‌దాదా ఆశిస్తున్నారు. పిల్లలు ప్రతి ఒక్కరూ సదా అచలంగా, నిశ్చలంగా ఉండి మున్ముందుకు సాగాలని బాప్‌దాదా కోరుకుంటున్నారు. ప్రపంచ వాయుమండలం అనుసారంగా ఇప్పుడు పిల్లలు మెజారిటీ పవర్‌ఫుల్ సకాశ్‌తో వాయుమండలాన్ని పరివర్తన చేసే మనసా శక్తి ఈ సమయంలో అవసరముంది. మనసా శక్తిని మరింత పవర్‌ఫుల్‌గా చేసి మనసా శక్తి ద్వారా ఈరోజుల్లో కలిగే ప్రభావాలను పరివర్తన చేయడంపై ఎక్కువ అటెన్షన్ ఇవ్వడం అవసరము. ఈరోజుల్లో వినడము మరియు వినిపించే శక్తికి బదులుగా వృత్తి ద్వారా వృత్తులను మార్చే అవసరముంది. వృత్తులను (ఆలోచనా విధానాలను) మార్చే శక్తిని ఇంకా ఎక్కువగా కార్యంలో వినియోగించాల్సి ఉండటాన్ని బాప్‌దాదా చూసారు.

మరి ఈరోజు డబుల్ విదేశీయుల విశేషమైన రోజు. బాప్‌దాదా డబుల్ విదేశీయులకు పదమారెట్లు శభాష్ చెప్తున్నారు. ఎందుకని? దేశంవారు కూడా తక్కువ కాదు. కానీ విదేశాల వాతావరణం అనుసారంగా సేవ యొక్క వృద్ధిని బాగా చేస్తున్నారు కావున ఈరోజు విశేషంగా వారి రోజు. బాప్‌దాదా అన్ని విదేశాలను చుట్టి వచ్చినప్పుడు మెజారిటీ సేవపై అటెన్షన్ ఉంచటాన్ని చూసారు. భారతదేశం కూడా తక్కువ కాదు, భారతదేశం వారు కూడా భిన్న భిన్న కార్యక్రమాలు, భిన్న భిన్న ఉల్లాస ఉత్సాహాలను కలిగించే సాధనాలను తయారు చేస్తున్నారు. బాప్‌దాదా సేవను చూసి రెండు వైపులా సంతోషిస్తున్నారు కానీ వర్తమాన వాతావరణం అనుసారంగా మనసా శక్తి ద్వారా వాయుమండలాన్ని పరివర్తన చేసే అవసరం ఉంది. ఇకపోతే బాప్‌దాదా పిల్లల ఉల్లాసాన్ని చూసి సంతోషిస్తున్నారు.

మీరందరూ కూడా, దేశం వారు కావచ్చు, విదేశం వారు కావచ్చు, పిల్లలందరూ తమ స్వ ఉన్నతి మరియు సేవా ఉన్నతిని చూసి సంతోషిస్తున్నారా? ఇప్పుడు మనసా శక్తి ద్వారా వైబ్రేషన్లను, వాతావరణాన్ని ఛేంజ్ చేసే అవసరముంది. ఇది వినడము, వినిపించడం వలన జరగదు. కానీ మీ మనసులోని శుభ కామన మనుష్యుల వృత్తిని, దృష్టిని, కృతిని పరివర్తన చెయ్యగలదు. మరి ఈరోజు బాప్‌దాదా పిల్లలు ప్రతి ఒక్కరికీ, దేశం వారు మరియు విదేశం వారు అందరికీ సేవల వృద్ధి కోసం అభినందనలు తెలుపుతున్నారు. అచ్ఛా.

విదేశీయులు పరస్పరంలో మంచి సంగఠనను ఏర్పాటు చేసుకుని సేవల గురించి చర్చ జరుపుకుని చక్కగా ముందుకు సాగుతున్నారు. మధువనంలో మంచి అవకాశం లభిస్తుంది. పరస్పరంలో కలుసుకోవడానికి, పరస్పరంలో ఆత్మిక సంభాషణ చేసుకోవడానికి, సేవా ప్లాన్లు వేసుకోవడానికి మంచి అవకాశం లభిస్తుంది. పిల్లలు ఎలా పరస్పరంలో సంగఠన ఏర్పాటు చేసుకుని సేవలో ముందుకు వెళ్తున్నారో అంతా బాప్‌దాదా చూస్తున్నారు. బాప్‌దాదా అభినందనలు తెలుపుతున్నారు. భారతదేశం కూడా తక్కువేమీ కాదు. బాప్‌దాదా ఇద్దరినీ చూస్తున్నారు. సేవ పట్ల ఉల్లాస ఉత్సాహాలు

రెండు వైపులా మంచిగా ఉన్నాయి. రిజల్టు కూడా బాగుంది. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ఇప్పుడు స్వరాజ్యాధికారిగా అయ్యే విధిని, ఆ విధిని ప్రాక్టికల్‌లో అనుభవం చేసే దిశగా అటెన్షన్ ఉంచండి. మనసా శక్తి ద్వారా పరివర్తన చెయ్యడం, మానసిక వృత్తులను పరివర్తన చెయ్యడం ఇప్పుడు అవసరం. ఇప్పుడు నలువైపులా భ్రష్టాచారం, భ్రష్టాచారం యొక్క మాటలే వినిపిస్తున్నాయి. ఇప్పుడు ఈ వాతావరణాన్ని మనసా శక్తి ద్వారా పరివర్తన చేసి అందరి మనసులలో పరమాత్మ స్మృతి పట్ల ఉల్లాస ఉత్సాహాలను పెంపొందించండి. అచ్ఛా. ఇప్పుడు ఏమి చెయ్యాలి?

**1) యు.కె, యూరప్, మిడిల్ ఈస్ట్:-** ఒక్కొక్క రత్నము మహాన్ మరియు మహావీర్ ఉన్నారు, బాప్‌దాదా ఒక్కొక్క మహావీర్ సంతానమునకు విశేషంగా హృదయపూర్వక ప్రియస్మృతులను తెలుపుతున్నారు. బాగుంది, సంగఠన పెరుగుతూ ఉంది, ఇందుకు అభినందనలు. అచ్ఛా.

**2) ఆస్ట్రేలియా, ఆసియా:-** మంచి సంగఠన ఇది. బాప్‌దాదా పిల్లలు ఒక్కొక్కరినీ చూసి, పిల్లలు ఒక్కొక్కరి గుణాలను హృదయంలో గానం చేస్తున్నారు. వాహ్ పిల్లలూ వాహ్!

**3) అమెరికా, కరేబియన్‌తో సహా:-** బాప్‌దాదా పిల్లలు ఒక్కొక్కరినీ చూసి, వారి భాగ్యాన్ని చూసి వాహ్! ప్రతి ఒక్కరి భాగ్యము! అని సంతోషిస్తున్నారు. ప్రతి ఒక్కరి మహిమ చాలా గొప్పగా ఉంది. చాలా చక్కని సంగఠనలో కలిసి వచ్చారు, ఎన్ని అడుగులు వేసారో అన్ని పదమాలు జమ చేసుకున్నారు కావున పిల్లలు ప్రతి ఒక్కరికీ, ఎంత మంది కూర్చుని ఉన్నారో, దేశం వారు కావచ్చు, విదేశం వారు కావచ్చు, పిల్లలు ప్రతి ఒక్కరికీ బాప్‌దాదా పదమారెట్ల అభినందనలు తెలుపుతున్నారు.

**4) ఆఫ్రికా, మారిషస్:-** చేతులూపండి. సదా ముందుకు వెళ్తూ ఇతరులను ముందుకు తీసుకువెళ్ళే ఆత్మలు. బాప్‌దాదా పిల్లల వర్తమానము మరియు భవిష్యత్తును చూసి సంతోషిస్తున్నారు. సదా ముందుకు వెళ్తూ, అందరినీ ముందుకు తీసుకువెళ్ళండి. ఎవరైనా కొంచం బలహీనంగా ఉంటే వారికి మీ సహయోగము ద్వారా, మీ ద్వారా లేక పెద్దల ద్వారా సహయోగాన్ని అందిస్తూ ఉండండి. పరోపకారిగా అయ్యి స్వ ఉపకారము మరియు పర–ఉపకారము రెండింటిపై అటెన్షన్ ఉంచుతూ మున్ముందుకు వెళ్తున్నామా అని పరిశీలించుకుంటూ, ముందుకు సాగుతూ ఉండండి మరియు ముందుకు తీసుకువెళ్తూ కూడా ఉండండి.

బాప్‌దాదా పూర్తి విదేశీయుల గ్రూపును చూసి సంతోషిస్తున్నారు. వృద్ధిని పొంది విధిపూర్వకంగా ఎగురుతున్నారు, ఎగురుతూ ఉంటారు.

**5) రష్యా:-** టీచర్లు, వీరికోసం చప్పట్లు కొట్టండి. టీచర్లు అంటే వారి ఫీచర్ల ద్వారా (ముఖము ద్వారా) బాప్‌దాదా కనిపించాలి. వారి నయనాలతో, వారి ప్రతి మాటతో నా బాబా, ప్రియమైన బాబా అనుభవం కావాలి. టీచర్లను చూడకూడదు, టీచర్లలో బాప్‌దాదా కనిపించాలి. ఇలా ఉన్నారు. ముందుకు వెళ్ళండి మరియు ముందుకు తీసుకువెళ్తూ బాబా సమానంగా తయారు చేస్తూ ఉండండి అని బాప్‌దాదా ప్రతి టీచర్‌కు చెప్తున్నారు. వాహ్ టీచర్లు వాహ్! కృషికి ఫలితాన్ని చూస్తున్నారు. మీ కృషికి ఫలితాన్ని చూస్తున్నారా! చాలా బాగుంది. ఇప్పుడు ప్రతి ఒక్కరి ఫీచర్స్‌లో ఫ్యూచర్ (భవిష్యత్తు) కనిపించేలా ప్రతి ఒక్కరూ ప్రయత్నం చెయ్యండి. ఆశా దీపాలుగా కనిపించాలి. ఇప్పుడిక మన రాజ్యం వచ్చేసినట్లే. ఇటువంటి ఉల్లాస ఉత్సాహాలు ప్రతి ఒక్కరి ఫీచర్స్‌లో కనిపించాలి. చాలా మంచిది.

**మొదటిసారి వచ్చిన డబుల్ విదేశీయులు:-** మీ ఇంటికి స్వాగతం. తప్పిపోయిన పిల్లలు తమ వారసత్వాన్ని తీసుకోవడానికి ఇంటికి చేరుకుంటున్నందుకు బాప్‌దాదాకు చాలా సంతోషంగా ఉంది. అందరి తరపున, మొత్తం పరివారం తరపున మీ అందరికీ కోటానురెట్ల అభినందనలు, అభినందనలు.

టీచర్లకు టీచరు ఎవరు? బాప్‌దాదా అయితే ఉన్నారు కానీ బాప్‌దాదాకు మీరు కూడా (దాదీ జానకి) సహచరులు కదా. మంచి అటెన్షన్‌ను ఉంచుతున్నారు. భారతదేశ టీచర్లు కావచ్చు, విదేశాల టీచర్లు కావచ్చు, టీచర్లందరికీ ఈరోజు బాప్‌దాదా హృదయపూర్వక ప్రేమను అందిస్తున్నారు. అచ్ఛా. ఈరోజు డబుల్ విదేశీయుల రోజు. బాప్‌దాదాకు సంతోషంగా ఉంది, సదా సంతోషంగా అయితే ఉంటారు కానీ ఈరోజు సంతోషంలో మరో సంతోషం. భారతదేశ పిల్లలందరికీ విదేశీ సేవను చూసి సంతోషం కలుగుతుంది కదా? సంతోషమే కదా? బాప్‌దాదాకు సంతోషంగా ఉంటుంది. ఎందుకని? విశ్వానికి తండ్రి కదా. భారతదేశానికి మాత్రమే తండ్రి కాదు, విశ్వానికి తండ్రి. విశ్వ పితను ప్రత్యక్షం చేసేది ఈ భిన్న భిన్న విదేశీ పిల్లలే. కావున ఈరోజు బాప్‌దాదా పిల్లలు ప్రతి ఒక్కరికీ అభినందనలు కూడా

తెలుపుతున్నారు, వాహ్ సేవాధారీ పిల్లలూ వాహ్! అచ్ఛా. (బాప్‌దాదా దృష్టి ఇచ్చి వెళ్ళిపోయారు, మళ్ళీ ఆహ్వానించడం జరిగింది).

**దాదీలతో:-** దాగుడు మూతలాట జరిగింది (బాబా, మీరింత సంతోషాన్నిచ్చారు, నేనేమి ఇవ్వను అని దాదీ జానకి అడిగారు) మీరు అంతా ఇచ్చేసారు. ఏమీ లేనేలేదు, అంతా ఇచ్చేసారు.

**విదేశీ సోదరీలతో:-** మంచి పూదోటను తయారుచేసారు, బాప్‌దాదాకు నచ్చింది. మంచి ఉల్లాస ఉత్సాహాలతో నడుస్తున్నారు. మీ అందరి కృషికి మంచి ఫలితము వచ్చింది.

అందరికీ విశేషమైన ప్రియస్మృతులు. సేవకు అభినందనలు. సదా ముందుకు వెళ్తూ ఉండండి, తీసుకెళ్తూ ఉండండి.

**కమల్‌మణి దాదీతో:-** బాగున్నారు, ఇప్పుడిక లేవండి. మంచం మీదకు వెళ్ళకండి. కూర్చుని సేవ చెయ్యండి.

**రుక్మిణి దాదీతో:-** బాగున్నారు కదా. ఎంత ఆరోగ్యాన్ని నడిపించగలరో అంతగా నడిపించండి. ఎక్కువ పని చెయ్యకండి. మధ్యలో కొంచెం విశ్రాంతి తీసుకోండి ఎందుకంటే ఇప్పుడింకా సమయముంది కదా. మీరింకా సేవ చెయ్యాలి. సంభాళించుకోండి, సేవ కూడా చెయ్యండి. చక్కగా సంభాళించుకోండి.

**చంద్రా అక్కయ్య (మారిషస్):-** మంచి పాత్రను వహించారు. బాగున్నారు కదా. ప్రతి రోజూ అమృతవేళ లేచి వాహ్ బాబా, వాహ్ నా బాబా వాహ్ అని అంటూ ఉండండి. శరీరంలో శక్తి ఉన్నంత వరకు కూర్చునే సేవను చెయ్యండి. క్లాస్ చేయించద్దు కానీ పర్సనల్ సేవ చెయ్యండి. నిర్విఘ్నంగా ఉన్నారు.

**మోహినీ అక్కయ్య:-** ఇప్పుడింకా ఆయుష్షు ఉంది, అందుకే నడుస్తారు.

**చార్లీ అన్నయ్య:-** మంచి సేవను చేస్తున్నారు. (ఆంటీ మరియు పరివారము యొక్క స్మృతిని గాయత్రి అక్కయ్య అందించారు) బాప్‌దాదా యొక్క అమితమైన ప్రేమను వారికి అందించండి. బాగున్నారు. శక్తి ఉన్నంతవరకు మంచిగా తమను నడిపించుకుంటున్నారు. అలాగే వీలైనంత మనసా సేవను చేస్తున్నారు. సేవ లేకుండా ఉండేవారు కాదు. మంచిది.

**దీపావళి సందర్భంగా బాప్‌దాదా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు:-** విశ్వంలోని నలువైపులా ఉన్న మధురాతి మధురమైన ప్రియ సంతానానికి ప్రియ స్మృతులు మరియు గుడ్‌నైట్. రాబోయే దీపావళి, మీరైతే చైతన్యమైన దీపాలు, మరి రాబోయే దీపావళి కోసం వెలిగే చైతన్య దీపాలైన మీకు చాలా-చాలా-చాలా శుభాకాంక్షలు. నలువైపులా ఉన్న పిల్లలకు, దేశం వారైనా, విదేశం వారైనా, పిల్లలు ప్రతి ఒక్కరికీ బాబా దీపావళి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఓ.కే. ఓ.కే. సదా ఓ.కే. ఏ చింత ఉంది! చింత వస్తే బాబాకు ఇచ్చేయండి. మీరు సదా ఓ.కే. దీపావళి యొక్క దీపాలమైన మేము సదా వెలుగుతూ ఉంటాము, వెలిగే ఉంటాము మరియు మన రాజ్యంలోకి వెళ్ళి అక్కడ కూడా దీపావళి జరుపుకుంటాము అని అందరి లక్ష్యము ఉంది కదా. మీ రాజ్యము గుర్తుంది కదా. ఇక వచ్చేసినట్లే.

(ఇక్కడి దీపావళికి, అక్కడి దీపావళికి తేడా ఏమిటి) అక్కడి అలంకారమే చాలా అతీతంగా మరియు ప్రియంగా ఉంటుంది. అలంకారము మరియు ప్రేమ, హృదయపూర్వక ప్రేమ. ఇక్కడైతే చిర్రుబుర్రులాడే వారు కూడా దీపాలను వెలిగిస్తారు కానీ అక్కడ అందరూ సంతోషంగా దీపాలను వెలిగిస్తారు, ఆనందాలను జరుపుకుంటారు, ఆనందాల రాజ్యము. ఇక్కడైతే తప్పదని కూడా వెలిగిస్తూ ఉంటారు. (అక్కడ దీపావళి జరుపుకోవడానికి మీకు ఆహ్వానము పలుకుతున్నాము) చూస్తాము. చెయ్యము, కానీ దూరంనుండి చూస్తాము. మీరు వెలిగిస్తారు, బాబా చూస్తారు. (బాప్‌దాదా అక్కడకు వచ్చి మాతో దీపావళి జరుపుకుంటే బాగుంటుంది) అక్కడ పిల్లల పాత్ర ఉంటుంది. అచ్ఛా.

నలువైపులా ఉన్న మధురాతి మధురమైన ప్రియ సంతానమునకు ఈనాటి ప్రియస్మృతులు మరియు దీపావళి ప్రియస్మృతులు.

## "ఏ విషయం వచ్చినాకానీ దానిని బాబాకిచ్చేసి మీరు చిరునవ్వు చిందిస్తూ ఉండండి"

సంతోషమయ పిల్లలందరినీ చూసి బాప్‌దాదా చాలా-చాలా సంతోషిస్తున్నారు. వాహ్ నా సంతోషమయ పిల్లలూ, అదృష్టవంతులైన పిల్లలూ వాహ్. అందరి హృదయాలలో బాప్‌దాదా ఇమిడి ఉన్నారు. పిల్లలు ప్రతి ఒక్కరి నుండి స్నేహపు సుగంధం వస్తుంది. సదా పిల్లలందరూ సంతోషంతో, సమృద్ధితో ఉండే ఆత్మలు. పిల్లల చిరునవ్వుతో కూడిన ముఖాన్ని చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. సదా ఇలాగే చిరునవ్వుతో, సంతోషంతో నాట్యం చేస్తూ ముందుకు సాగండి, ముందుకు తీసుకువెళ్ళండి. పిల్లల ప్రతి ఒక్కరి మస్తకంలో బాప్‌దాదా మెరుస్తున్న సితారను చూస్తున్నారు. అచ్ఛా.

ఈరోజు పిల్లలందరి ఆకర్షణ బాప్‌దాదాకు చేరుకుంటుంది. సదా సంతోషంగా ఉన్నారు మరియు సదా సంతోషంగా ఉంటారు. ఏ విషయము వచ్చినాకానీ విషయాన్ని బాబాకిచ్చేసి మీరు చిరునవ్వు చిందిస్తూ ఉండండి. అచ్ఛా.

ఈరోజు శరీరం కారణంగా పిల్లలందరి ఆహ్వానంపై బాప్‌దాదా అందరినీ కలుసుకోవడానికి వచ్చారు. అచ్ఛా.

ఈరోజు శరీరం కారణంగా చిన్నని కలయిక చేసుకోవడం జరిగింది.

నలువైపుల ఉన్న పిల్లలు వింటున్నారు మరియు నయనాలతో మిలనం కూడా జరుపుకుంటున్నారు. బాప్‌దాదా పిల్లల మిలనం చూసి ఎంత సంతోషిస్తారన్నది పిల్లలందరికీ తెలుసు. అచ్ఛా.

ఈరోజు విశేషంగా ఏ గ్రూపు ఏయితే వచ్చిందో, వారు చేతులెత్తండి (కర్ణాటక జోన్ సేవాధారులతో కలిపి 15 వేలమంది సోదరసోదరీలు వచ్చారు) ఇప్పుడు వచ్చినవారందరికీ అభినందనలు, అభినందనలు, అభినందనలు. అచ్ఛా.

***బాప్‌దాదా నలువైపుల ఛాత్రకులై వింటున్న, చూస్తున్న పిల్లలందరినీ చూస్తున్నారు, వారందరికీ చాలా చాలా ప్రియస్మృతులు ఇస్తున్నారు.*** మీ అందరికీ అయితే సమ్ముఖంలో ప్రియస్మృతులు లభిస్తున్నాయి. కానీ నలువైపుల ఉన్న పిల్లలు చాలా ప్రేమపూర్వకంగా ఆశతో కూర్చుంటారు. అలా ఆశతో కూర్చున్న పిల్లలకు, ఎలా అయితే పిల్లలు చూస్తున్నారో అలాగే బాప్‌దాదా కూడా చూస్తున్నారు. అందరితో బాప్‌దాదా నయనాలతో మిలనం చేసుకుంటున్నారు. అచ్ఛా.

నిమిత్తంగా ఉన్న పాండవులు కావచ్చు లేక శక్తులు కావచ్చు, సహయోగి మరియు స్నేహిగా ఉన్న అందరూ తమ తమ కార్యాన్ని చేస్తున్నారు మరియు చేస్తూ ఉంటారు.

(మోహినీ అక్కయ్య, మున్ని అక్కయ్య 7 రోజుల కోసం దుబాయ్ వెళ్తున్నారు) తయారు చేసారంటే వెళ్ళాల్సిందే (మీ సహాయం కావాలి కదా) సహాయం చెయ్యడానికి బాబా బంధింపబడి ఉన్నారు. (దాదీ జానకి విదేశీ సోదరీల స్మృతిని అందించారు) ఎవరెవరైతే ప్రియస్మృతులు పంపారో వారందరికీ బాప్‌దాదా దృష్టినిస్తూ ప్రియస్మృతులను ఇస్తున్నారు.

*(అవ్యక్త బాప్‌దాదా యొక్క ఈ రివైజ్ మహావాక్యాలను మధువనంలో 17-11-13నాడు వినిపించడం జరుగుతుంది. 15వ తారీఖు మహావాక్యాతో పాటు దీనిని కూడా మురళి క్లాసులో వినిపించగలరు)*

## "ఈ సంవత్సరం అనుభవీమూర్తులుగా అయ్యి అందరినీ అనుభవీలుగా చెయ్యండి"

దృష్టితోనే పూర్తి సంతృప్తులుగా చేసే బాప్‌దాదా ఈరోజు అతి స్నేహులు, సహయోగులు, స్నేహములో లవ్‌లీనమైపోయిన పిల్లలందరినీ చూస్తున్నారు. పిల్లల ప్రతి ఒక్కరి మస్తకములో, హృదయములో స్నేహమునకు ఋజువు కనిపిస్తూ ఉంది. (హాల్‌లో వెనుక ఉన్న సోదరీ సోదరులతో) మేము వెనుక ఉన్నాము కాబట్టి కనిపించము అని మీరు అనుకోవచ్చు కానీ బాప్‌దాదా నయనాలలో ఎటువంటి అద్భుతమైన టి.వి. ఉంటుందంటే దానిద్వారా దూరములో ఉన్న వస్తువుకూడా ఎదురుగా ఉన్నట్లు కనిపిస్తుంది. ఎక్కడ, ఏ మూలలో కూర్చుని ఉన్నాగానీ బాబా ఎదురుగా ఉన్నారు. అయినాకూడా ఇప్పుడు చాలా సౌకర్యంగా అయితే కూర్చుని ఉన్నారు కదా!(చప్పట్లు కొట్టారు) ఈరోజు చాలా ఉల్లాస-ఉత్సాహాలు మరియు సంతోషములో ఉన్నారు కదా, అది మీ చప్పట్లద్వారా చూపిస్తున్నారు. బాప్‌దాదాకు మీ మనసులోని సంతోషము గురించి తెలుసు. పిల్లలు ప్రతి ఒక్కరికీ సహయోగముయొక్క ఋజువును ఇవ్వటంలో చాలా సంతోషము ఉంటుంది అని బాప్‌దాదా గమనించారు, కనుకనే వేల భుజాలను చూపించారు. భుజాలు(చేతులు) సహయోగమునకు గుర్తు. నలువైపుల ఉన్న పిల్లలు ప్రతి ఒక్కరూ, వారు దేశములోనివారైనా లేక విదేశములోనివారైనాగానీ అందరూ ధనముద్వారాగానీ, మనసుద్వారాగానీ, తనువుద్వారాగానీ సహయోగమును తప్పకుండా ఇచ్చారు అన్నది బాప్‌దాదాకు తెలుసు. ఈరోజు మీరందరి సహయోగమునకు ఋజువుగా మీరందరూ చాలా విశ్రాంతిగా, హాయిగా కూర్చుని చూస్తున్నారుకూడా, వింటున్నారుకూడా. ఇప్పుడు చప్పట్లను ఎక్కువగా మ్రోగించకండి. మీ సంతోషము, మనసు మ్రోగించే చప్పట్లు బాప్‌దాదా వద్దకు చేరుకున్నాయి.

చూడండి, ఈరోజు రెండు విశేషతలు ఉన్నాయి. ఒకటి - ఈ శాంతివనమును ఎవరైతే ఉల్లాస-ఉత్సాహాలతో నిర్మించారో వారందరూ, బాప్‌దాదాతోపాటుగా పిల్లలైన మీరందరుకూడా ఉద్ఘాటన చేస్తున్నారు మరియు ఈరోజు డ్రామానుసారంగా నూతన సంవత్సరముకూడా మొదలయ్యేది ఉంది కనుక బాప్‌దాదా పిల్లలందరినీ తమ రెండు బాహువులలో ఇముడ్చుకుంటూ రెండు విషయాలకూ అభినందనలను ఇస్తున్నారు. ఇప్పుడు ఏవిధంగా ఈ సమయములో సాకారరూపములో బాబాతోటి ఉల్లాస-ఉత్సాహాలు మరియు సంతోషములో ఊగిపోతూ ఉన్నారో అలాగే నూతన సంవత్సరములో సదా సదా అవ్యక్త రూపములో సహచరునిగా భావించాలి, అనుభవము చెయ్యాలి - తోడుగా ఉండే ఈ అనుభవము చాలా ప్రియమైనది. పిల్లలు లేకపోతే బాప్‌దాదాకుకూడా మంచిగా అనిపించదు. (మైక్ ఆగిపోయింది) మొదటి-మొదటి అనుభవము కదా కనుక ఇదికూడా డ్రామాలో ఆటగా భావించాలి, ఏ విషయమునుకూడా అలజడిలోకి తెచ్చేదిగా భావించవద్దు. మంచిగా ఉంది మరియు మంచిగానే ఉంటుంది. చాలా బాగుంది, చాలా బాగుంది అని అంటూ మీరుకూడా మంచిగా అయిపోతారు మరియు డ్రామాలోని ప్రతి దృశ్యముకూడా మంచిగా అయిపోతుంది ఎందుకంటే మంచిగా అవ్వాలన్న మీ వైబ్రేషన్‌లు ఎటువంటి దృశ్యమునైనా, నెగటివ్‌ను పాజిటివ్‌లోకి మార్చేస్తుంది, ఇంతటి శక్తి పిల్లలైన మీలో ఉంది, కేవలము దానిని ఉపయోగించండి. శక్తులు చాలా ఉన్నాయి, సరైన సమయములో ఉపయోగించి చూసినట్లయితే చాలా మంచి-మంచి అనుభవాలను చేస్తారు.

నూతనమైన హాల్ మరియు నూతన సంవత్సరము, మరి ఇందులో ఏం చేస్తారు? నూతన సంవత్సరములో ఏదైనా నవీనతను చేస్తారు కదా! కనుక ఈ సంవత్సరములో అనుభవీమూర్తులుగా అయ్యి ఇతరులకుకూడా అనుభవము చేయించే సంవత్సరము. ఏం చెయ్యాలో అర్థమైందా? అనుభవము చెయ్యాలి. వాణిద్వారా అయితే వర్ణన చేస్తూనే ఉంటారు కానీ పిల్లలు ప్రతి ఒక్కరూ ప్రతి శక్తిని, ప్రతి గుణమును అనుభవము చెయ్యాలి. అనుభవీమూర్తులు కదా! అనుభవీమూర్తులా లేక వాణిమూర్తులా? అనుభవీలుగా కూడా ఉన్నారు కానీ ఈ సంవత్సరములో నాకు ఈ విషయాలలో అనుభవము లేదు అని అనేవారు ఒక్కరు కూడా ఉండకూడదు. ఎందుకంటే జ్ఞానముయొక్క అర్థము కేవలము అర్థం చేసుకోవటము మాత్రమే కాదు కానీ అనుభవము చెయ్యాలి, ఎప్పటివరకైతే అనుభవము చెయ్యరో అప్పటివరకు ఇతరులను అనుభవీలుగా తయారుచెయ్యలేరు. ఒకవేళ వాణి వరకే ఉండి అనుభవము వరకు లేనట్లయితే ఏ ఆత్మల సేవకు నిమిత్తులుగా అయ్యారో వారుకూడా వాణిద్వారా చాలా బాగుంది, చాలా బాగుంది, అద్భుతము - అంటూ ఇంతవరకే వస్తారు. అనుభవీలుగా అవ్వటము - కోట్లలో కొద్దిమంది, కొద్దిమందిలోకూడా కొద్దిమందే ఉన్నారు మరియు ప్రత్యక్షతకు ఆధారము అనుభవము. అనుభవము కల

ఆత్మలు ఎప్పుడుకూడా వాయుమండలము లేక సాంగత్యముయొక్క ప్రభావములోకి రాజాలరు. కేవలము వాణియొక్క ప్రభావము ఉన్నవారే ఒక్కోసారి నాట్యము చేస్తారు, ఒక్కోసారి ఆలోచనలో పడిపోతుంటారు. అనుభవము అనగా దృఢమైన పునాది. సగము అనుభవమే ఉన్నట్లయితే పునాదికూడా సగమే దృఢంగా ఉన్నట్లు, వారి గుర్తు – వారు మామూలు చిన్న విషయాలకే కదిలిపోతుంటారు, స్థిరంగా ఉండరు ఎందుకంటే రాబోయే విషయాలు మరియు సమస్యలు ప్రబలమౌతాయి, కనుక అసంపూర్ణమైన పునాది కలిగినవారు తొట్రుపాటు పడుతూ, సందేహాలలోకి వస్తుంటారు, పడిపోరు కానీ తటపటాయిస్తుంటారు కనుక మొదటగా ఈ సంవత్సరములో మీ అనుభవీమూర్తి అనే పునాది దృఢం చేసుకోండి. చాలామంది పిల్లలు ఈరోజు చాలా వేగంగా నడిస్తే రేపు ముఖం కొంచెం మారిపోయి ఉంటుంది. కారణమేంటి? అనుభవమనే పునాది దృఢంగా లేదు. అనుభవము కల ఆత్మలు ఎంత పెద్ద సమస్యనైనా ఎలా పరిష్కరిస్తారంటే అసలు ఏం జరగనే లేదు అన్నట్లుగా చేస్తారు. వచ్చింది మరియు దాని పాత్రను అభినయించింది కానీ సాక్షీలుగా అయ్యి, అతీతము మరియు ప్రియంగా అయ్యి ఆటలా చూస్తారు. అది విషయం కాదు, ఆట. మనోరంజనము, మనోరంజనము మంచిగా అనిపిస్తుంది కదా? కనుక ఏ విషయమైనా పునాది దృఢంగా లేనప్పుడే పెద్ద విషయంగా అనిపిస్తుంది. పునాది 75 శాతము దృఢంగా ఉన్నా, 90 శాతము దృఢంగా ఉన్నాకూడా కదిలేందుకు అవకాశాలు ఉంటాయి. పిల్లల కష్టము అనగా పిల్లలు యుద్ధము చెయ్యటము బాప్‌దాదాకు మంచిగా అనిపించదు. కష్టపడటం ఎందుకు? యుద్ధం చెయ్యటం ఎందుకు? యోగులకు బదులుగా యోధులుగా అయ్యేవారా లేక యోగీ ఆత్మలా? యుద్ధం చేసే సంస్కారాలు చంద్రవంశములోకి తీసుకొనిపోతాయి మరియు యోగీ ఆత్మ సంస్కారాలు సూర్యవంశములోకి తీసుకుపోతాయి. మరి ఎలా అవ్వాలి? సూర్యవంశీయులుగానా లేకు చంద్రవంశీయులుగానా? సూర్యవంశీయులుగా అవ్వాలనుకుంటే యుద్ధము సమాప్తమైపోవాలి. ఈ సంవత్సరములో యుద్ధము అంతమైపోయిందా? ఇందులో అవును అని అనరా? అనమంటే అంటారా? బాప్‌దాదావద్దనుకున్నా కూడా పిల్లల రిజల్టు కనిపించేస్తుంటుంది. ప్రతి సమయము లోని రిజల్టు కంటికెదురుగా కాదు కానీ మనసులోకే వచ్చేస్తుంది. ఇక్కడ సాకార వతనములో మీరు కొంచెం-కొంచెం లేక చాలా కదిలినట్లయితే అక్కడ బాబాకు వతనములో ఎవరో కదులుతున్నారు అని అనుభవమవుతుంది. కనుక ఏవిధంగా శాంతివనమును గురించిన సంతోషము ఉందో, హాల్‌ను గురించి సంతోషము ఉందో అలా బాప్‌దాదా మరియు ఇంత పెద్ద సంగఠన మధ్యలో ఇలా ప్రమాణము చెయ్యండి – ఈ సంవత్సరములో అలజడినుండి దూరమై స్థిరంగా-దృఢంగా అవ్వవలసిందే, అవుతాము కాదు, అవ్వవలసిందే. అంతే కదా? ఆలోచిస్తాము, చేస్తాము, చూస్తాము అని కాకుండా అవ్వవలసిందే అని ఎవరైతే భావిస్తారో వారు చేతులెత్తండి. అచ్ఛా-అభినందనలు. ఎవరైనా ఏ కారణంతోనైనా చేతులెత్తకపోయినా, అవ్వకుండా ఉండరు. కానీ ఏ కారణం చేతనైనా చేతులెత్తకపోయినట్లయితే వారు చేతులెత్తండి. చేతులెత్తటానికి సిగ్గుపడతారు, మరి ఆలోచించండి, చెయ్యి ఎత్తటానికి సిగ్గు పడినట్లయితే చేసే సమయములోకూడా సిగ్గు పడాలి. ఇది సిగ్గు పడే విషయము అని ఆలోచించినప్పుడు అలా చెయ్యరు. ఎందుకంటే బాబా, వినాశనము డేట్‌ను చెప్పండి అని చాలామంది పిల్లలు నిమిత్తమైయున్న పిల్లలనుగానీ లేక ఆత్మిక సంభాషణలో బాప్‌దాదాను గానీ పదే-పదే ప్రశ్నిస్తుంటారు. ఇది అందరి ప్రశ్న కదా? అచ్ఛా, డేట్ చెప్తాను అని బాప్‌దాదా అన్నారనుకోండి – చలో, 2000 సంవత్సరములో పూర్తి అయిపోతుంది అని చెప్తే ఏం చేస్తారు? నిర్లక్ష్యులుగా అవుతారా లేక తీవ్ర పురుషార్థీలుగా అవుతారా? తీవ్ర పురుషార్థులుగా అవుతారా! ఈ సంవత్సరములో అలజడి జరుగుతుంది అని బాప్‌దాదా అన్నట్లయితే ఏం చేస్తారు? ఇంకా ఎక్కువ తీవ్ర పురుషార్థమును చేస్తారా? లేక కొద్ది-కొద్దిగా డేట్ కాన్షస్ కలవారిగా అవుతారా, ఇంత సమయము అయిపోయింది, ఒక నెల పూర్తయింది, ఒక సంవత్సరము పూర్తయింది, ఇక ఇన్ని నెలలు మిగిలియున్నాయి............ అని ఇలా లెక్కేస్తూ ఉంటారా? మరి డేట్ కాన్షస్ కలవారిగా అవుతారా లేక సోల్ కాన్షస్ కలవారిగా అవుతారా? ఏం చేస్తారు? నిర్లక్ష్యులుగా అవ్వరా? ఇప్పుడైతే ఇక నాలుగు సంవత్సరాలే ఉన్నాయి అనైతే ఆలోచించరా? ఏం చేస్తాము, చివరి సంవత్సరములో చేసేస్తాము – ఇలా నిర్లక్ష్యులుగా అవ్వరా లేక కొంచెం-కొంచెంగా అయిపోతారా? మీరు అలా అవ్వకపోయినాకూడా మాయ వింటూ ఉంటుంది, అది ఎటువంటి విషయాలను మీ ఎదురుగా తీసుకువస్తుందంటే నిర్లక్ష్యము, సోమరితనములు మధ్య-మధ్యలో వస్తాయి, అప్పుడేం చేస్తారు? కనుకనే బాప్‌దాదా డేట్ కాన్షస్ కలవారిగా అవ్వకండి అని మొదటే వినిపించారు. ప్రతి సమయము అంతిమ క్షణము, ఇంతగా ప్రతి క్షణము ఎవర్‌రెడీలుగా ఉండండి. అచ్ఛా, 2000 సంవత్సరాల తరువాత వినాశనము అవుతుంది అని బాప్‌దాదా అన్నారనుకోండి, చలో, మీరు దానిని ఒప్పుకున్నారనుకోండి, నిజం కాదు కానీ ఒప్పుకున్నట్లయితే మీరు 2000

సంవత్సరములో సంపూర్ణులుగా అవుతారు, మరి ఇతరులను ఎప్పుడు తయారుచేస్తారు? సత్యయుగములో తయారుచేస్తారా? తయారుచేసేవారు కొద్దిమంది కానీ తయారయ్యేవారు చాలా మంది. వారికొరకుకూడా సమయము కావాలా, వద్దా? సత్యయుగ ఆదిలోని 9 లక్షలమంది తయారయ్యారా అని ముందు సీజన్‌లోకూడా ప్రశ్నించారు. తయారవ్వనట్లయితే వినాశనము ఎలా అవుతుంది? ఎవరిపైన రాజ్యము చేస్తారు? పాత ఆత్మలపై రాజ్యము చేస్తారా? కొత్త ఆత్మలైతే తయారవ్వనేలేదు, కానీ వినాశనమైనట్లయితే ఏం చేస్తారు? కనుక బాప్‌దాదా ఈ పనిని జ్యోతిష్కులైన పిల్లల పైనే ఉంచారు. జ్యోతిష్యులు చేసే పనిని బాబా ఎందుకు చేస్తారు? అయినాకూడా బాబా పిల్లలు, వారిని సంపాదించుకోనివ్వండి. వారి సంపాదనకు ఆధారము ఇదే. ఒకవేళ ఎవరికైనా చాలా తొందర ఉన్నట్లయితే ఆ పిల్లలను అడగండి. బాబా అయితే తెలుపరు.

ఈ సంవత్సరము ఏం చెయ్యాలో అర్థమైందా? అనుభవీమూర్తి. చాలామంది పిల్లలు ఆత్మిక సంభాషణలో చాలా మధురాతి-మధురంగా ఆత్మిక సంభాషణ చేస్తుంటారు, ఇలా అంటుంటారు - ఏం చెయ్యాలి బాబా, ఇంతైతే అయింది, మిగతాది మీరు చెయ్యండి. రాజ్యము మేము చేస్తాము కానీ సంపూర్ణంగా అయితే మీరు తయారుచెయ్యండి. అలా అవుతుందా? బాబా తప్పకుండా సహాయకులే మరియు అంతిమము వరకు ఉంటారు, ఇది గ్యారంటీ, కానీ ఎవరికి సహాయకులు? ఎవరైతే మొదట ధైర్యమనే అడుగును ముందుకు వేస్తారో, తరువాత బాబా సహాయము అనే రెండో అడుగును వేయించటంలో సంపూర్ణమైన సహాయము చేస్తారు. ధైర్యమనే అడుగును వెయ్యనే వెయ్యరు, మరల బాబా, మీరు చెయ్యండి, బాబా, మీరు చెయ్యండి అని అంటారు. అప్పుడు బాప్‌దాదాకూడా చూస్తాము, మొదటి అడుగునైతే వెయ్యండి అని అంటారు. ఒక్క అడుగుకూడా వెయ్యనట్లయితే ఎలా అవుతుంది! కనుక ధైర్యమనే అడుగు బలంగా ఉందా అని ఈ సంవత్సరము ప్రతి సమయము పరిశీలించుకోండి. బాబాకు చెప్పే ముందే దీనిని పరిశీలించుకోండి. ధైర్యమనే అడుగును వేసారు, కానీ సహాయము లభించలేదు - ఇలా జరగటము అసంభవము. కేవలము ధైర్యమనే చిన్న అడుగును ముందుకు వెయ్యండి, కనుకనే గాయనము ఉంది, మొదటి మాట ఏమని వస్తుంది? **ధైర్యము పిల్లలది-సహాయము తండ్రిది**, సహాయము తండ్రిది తరువాత ధైర్యము పిల్లలది అని దీనిని ఉల్టా చెయ్యకండి. వాహ్! నా అల్లారు ముద్దు పిల్లలూ, వాహ్ అని బాబా అయితే నవ్వుతూ ఉంటారు. నిశ్చయముతో ధైర్యము అనే అడుగు కొంచెమైనా ముందుకు వేసినట్లయితే ప్రతి ఒక్క పిల్లవానికొరకు బాబా పదమాగుణాల సహాయమును ఇచ్చేందుకు ప్రతి సమయము తయారుగా ఉన్నారు.

నలువైపుల కల సర్వ ఉల్లాస-ఉత్సాహాలలో ముందుకు వెళ్ళేవారు, సదా ఏకానమీయొక్క అవతారమూర్తులుగా అయ్యి సమయము, సంకల్పము, వాణి మరియు కర్మలను పొదుపు ఖాతాలో జమ చేసేవారు, సాకారము లేక ఆకారరూపములో నూతన సంవత్సరమును జరుపుకొనే అల్లారు ముద్దు పిల్లలు, నలువైపుల కల పిల్లలు సాకారములో లేకపోయినా ఆకారరూపములో మధువనములోనే ఉన్నారు మరియు ఆకారరూపములో జరుపుకుంటున్నారు అన్నదానిని బాప్‌దాదా చూస్తున్నారు. కనుక అందరికీ నూతన సంవత్సరమునకు, శాంతివన స్థాపనకు బాప్‌దాదా అభినందనలు మరియు ప్రియస్మృతులను ఇస్తున్నారు. సంతుష్టమణులందరికీ నమస్తే.

ఓం శాంతి 30-11-13 మధువనం

**ప్రాణప్రదమైన అవ్యక్త బాప్‌దాదాకు అతి స్నేహీలు, సదా అవ్యక్త మిలనం కోసం ఛాత్రకులుగా ఉన్న పిల్లలకు, బాప్‌దాదా ప్రేమలో మునిగి ఉన్న సంగమయుగీ సర్వశ్రేష్ఠ బ్రాహ్మణ కులభూషణులైన భాగ్యశాలి ఆత్మలకు,**

ఈశ్వరీయ స్నేహ సంపన్నమైన మధుర స్మృతులను స్వీకరించండి.

తర్వాత సమాచారము - ఈరోజు 30 నవంబరు, 2013నాడు అవ్యక్త మిలనంలో యు.పివారి సేవా టర్న్‌లో భారతదేశము నుండి మరియు విదేశాలనుండి షుమారుగా 15000మంది సోదరీసోదరులు శాంతివనానికి చేరుకున్నారు. డ్రామాలో కల్ప క్రితం వ్రాసి ఉన్న విధంగా ఈరోజు అవ్యక్త బాప్‌దాదా మిలనము, వ్యక్తంలో దాదీ గుల్జార్ గారి తనువు ద్వారా జరగాల్సి ఉంది, కానీ ఆపరేషన్ తర్వాత దాదీజీకి చాలా నీరసంగా ఉన్నందున ముంబయి నుండి ఆబూకు రావడం వీలు కాలేదు.

ఈరోజు అందరూ అమృతవేళ నుండి బాప్‌దాదా స్మృతులలో లీనమై ఉన్నారు. చాలా మంచి ప్రశాంతమైన అవ్యక్త వాతావరణం నెలకొని ఉంది. సాయంత్రం 4 గంటలనుండి అందరూ అవ్యక్త స్థితితో అవ్యక్త మిలనం యొక్క అనుభూతిని పొందడం కోసం డైమండ్ హాల్‌కు చేరుకున్నారు. ముందుగా సూర్య అన్నయ్య ప్రత్యేకమైన కామెంట్రీతో అవ్యక్త అనుభూతుల గురించి తమ ప్రేరణలను అందరికీ వినిపించారు. ఆ తర్వాత 6 నుండి 7 గంటల వరకు చాలా శక్తిశాలి యోగము జరిగింది. తర్వాత అవ్యక్త బాప్‌దాదా యొక్క రివైజ్డ్ మురళిని అందరూ వీడియో ద్వారా చూసారు మరియు విన్నారు. 7 గంటలకు దాదీలందరూ, ముఖ్యమైన సోదరీసోదరులు స్టేజి మీదకు వచ్చారు. అప్పుడు ముంబయిలో గుల్జార్ దాదీజీ బాప్‌దాదాకు భోగ్ స్వీకరింపజేసారు (వీడియో కాన్ఫరెన్సు ద్వారా అందరూ ఈ పూర్తి దృశ్యాన్ని చూసారు). తర్వాత అందరికోసం గుల్జార్ దాదీజీ బాప్‌దాదా సందేశాన్ని వినిపించారు:-

ఓం శాంతి. మీ అందరి ప్రియస్మృతులను తీసుకుని మేము బాబా వద్దకు వతనానికి చేరుకున్నాము. బాబా తమ గదిలోని గద్దీపై కూర్చుని ఉన్నారు. మేము బాబా ఎదుటకు వెళ్ళగానే బాప్‌దాదా చాలా మధురమైన చిరునవ్వుతో మిలనం జరిపి ఇలా అన్నారు, నా హృదయ హారమైన సంతానమా! రండి! ఈరోజు ఎవరి స్మృతిని తీసుకువచ్చారు? మేము అన్నాము, ఈరోజు మీ ప్రియమైన యు.పి పిల్లలు మిమ్మల్ని కలుసుకోవడానికి వచ్చారు. ఆ సమయంలో బాప్‌దాదా తమ గదిలో కూర్చుని ఉన్నప్పటికీ అక్కడ లేనట్లుగా అనిపించింది. బాబా తమ పిల్లలకు చాలా-చాలా మధురాతి మధురమైన దృష్టిని ఇస్తూ మిలనం జరుపుకుంటున్నారా అని అనిపించింది. అక్కడ కూర్చున్న పిల్లలందరూ చాలా ప్రేమతో మిలనాన్ని జరుపుకుంటున్నారు. ఆ తర్వాత బాబా అన్నారు, పిల్లలందరూ బాబా హృదయ హారాలు. బాబా పిల్లలకు దృష్టిని ఇస్తున్నప్పుడు, బాబా ఒక్కొక్కరికీ, ఎవరిని చూస్తుంటే వారితో ఏదో మాట్లాడుతున్నట్లుగా అనిపించింది. కానీ బాబా ఏమి మాట్లాడుతున్నారో మేము వినలేకపోయాము కానీ బాబా ముఖము మరియు మూర్తి ఎలా ఉన్నాయంటే ఒక్కొక్కరినీ దగ్గరకు తీసుకుంటున్నారు, దగ్గరకు తీసుకుంటూ తమలో ఇముడ్చుకుంటున్నారు. ముందుగా ఈ దృశ్యాన్ని చూసాము. తర్వాత బాబా అన్నారు, పిల్లలకు బాబాపై ఉన్న ప్రేమ మరియు బాబాకు పిల్లలపై ఉన్న ప్రేమ అనేది సంగమయుగ విశేష భాగ్యము. బాబా, పిల్లలు ప్రతి ఒక్కరినీ చూస్తూ, చివరిలో ఉన్న పిల్లలైనా కానీ, మొదటి నంబరులో ఉన్న పిల్లలు కానీ బాప్‌దాదా పిల్లలందరినీ తమ వస్తువును చూస్తే ఎంత ప్రియంగా చూస్తామో, చేతులతో ప్రేమ చేస్తామో అలా బాబా కూడా ఒక్కొక్కరికీ దృష్టి ద్వారా ఎంత ప్రేమను ఇస్తున్నారంటే, ఆత్మిక ప్రేమను అందిస్తున్నారు. అందరికీ కూడా బాబా మా ఎదురుగానే ఉన్నారన్న ఫీలింగ్ కలుగుతుంది. అందరి నయనాలలో నీళ్ళు నిండి ఉన్నాయి. ఆ నీళ్ళు కంటినుండి బయటకు రావడం లేదు కానీ కంటి నిండా బాష్పాలు ఉన్నాయి. బాబా ఎలా పిల్లలు ఒక్కొక్కరితో మిలనం జరుపుతున్నారో మేము కూడా చూస్తున్నాము. ఆ తర్వాత బాబా అన్నారు, చూడండి పిల్లలూ! సంగమయుగంలో బాబా పాత్ర జరుగుతుంది కానీ ఆ విషయాన్ని తెలుసుకునేది ప్రియమైన పిల్లలైన మీరే. ఒక్కొక్కరికీ బాబా నంబరువారీగా ఎంత మధురమైన దృష్టిని ఇస్తున్నారంటే ఒక్కొక్కరితో ఏదో మాట్లాడుతున్నట్లుగా ఉంది. మేము బాబాతో ఇలా అన్నాము, బాబా! మీరైతే మాట్లాడుతున్నారు కానీ మాకు వినిపించడం

లేదు. అప్పుడు బాబా అన్నారు, ఇప్పుడు వచ్చిన పిల్లల మనసులోని మాట, మనసులోని కథ బాబాకే తెలుసు. పిల్లలు ఒక్కొక్కరినీ చూడండి! బాబాను ఎలా చూస్తున్నారో! దప్పికతో ఉన్నవారు చూస్తున్నట్లుగా చూస్తున్నారు. బాబా అన్నారు, డ్రామాలో ఇది కూడా లిఖించబడి ఉంది కానీ పిల్లల మనసులోని సమాచారాము బాబాకే తెలుసు, మరెవ్వరికీ తెలీదు. పిల్లల మనసులలో ఏమి జరుగుతుంది అని బాబాకే తెలుసు! పిల్లలు ప్రతి ఒక్కరికీ బాబాపై ఇంతటి గాఢమైన ప్రేమ ఉండటాన్ని చూసి బాబా సంతోషిస్తున్నారు, బాబా ప్రేమ అయితే ఉండనే ఉంది. బాబా అన్నారు, చూడండి, బాబాకు ఎంత ప్రేమ లేకపోతే మిమ్మల్ని ఎక్కడెక్కడి నుండి వెతికి పట్టుకుంటారు, కొందరు విదేశమైతే మరి కొందరు భారతదేశంలోని విభిన్న స్థానాల నుండి ఎంచుకున్నారు. అందరినీ బాబా వెతికారు కదా. బాబాకు పిల్లలపై ఎంత ప్రేమ ఉందంటే తప్పిపోయిన తన పిల్లలను వెతికి పట్టుకున్నారు. ఇలా చెప్తూ బాబా దృష్టి ఇస్తూ ఉన్నారు, అందరూ వింటూ ప్రేమలో మునిగిపోయారు. ఆ తర్వాత బాబా అన్నారు, ఇప్పుడు వచ్చిన గ్రూపులోని వారికి ఒక్కొక్కరికీ దృష్టిని కూడా ఇచ్చాను మరియు హోవన్‌హార్ పిల్లలూ అంటూ ప్రియస్మృతులను కూడా అందించాను. బాబా వదిలిపెట్టరు, ఎలా అయితే పిల్లలు బాబాను వదిలిపెట్టరో అలాగే బాబా కూడా పిల్లల ప్రేమను విడిచిపెట్టరు. వచ్చిన పిల్లల మనసులలో రెండు ఆలోచనలు ఉన్నట్లుగా బాబా గమనించారు. ఒకటి ప్రేమ కలుగుతుంది, బాబా లభించారు, బాబా లభించారు, ఎందుకంటే దృశ్యం కనిపిస్తుంది. రెండవది, మేము వచ్చాము కానీ బాబా ఎక్కడ, మేమెక్కడ అని అనుకుంటున్నారు. కానీ ఒక్కొక్కరి ప్రేమ బాబా హృదయంలో ఇమిడిపోయింది. ఇలా బాబా చెప్పారు, తర్వాత బాబా మాతో ఇలా అన్నారు, బచ్చీ! ఇప్పుడిక సమయం అయిపోయింది కనుక వెళ్ళవలసిందే.

చూడండి, బాబా తమ ప్రియమైన పిల్లలతో ఇలా అన్నారు, వీరందరూ భట్టీకి వచ్చారు కదా. కనుక బాబా ఒక్కొక్కరికీ భట్టీ తిలకాన్ని పెడ్తున్నారు. అలా చెప్తూ బాబా తిలకాన్ని పట్టుకుని నిల్చుని అందరి మస్తకంపై తిలకాన్ని పెట్టారు. బాబా అన్నారు, మీ భట్టీ ఉద్ఘాటన జరిగింది. ఆ తర్వాత క్రొత్తవారికి బాబా విశేషమైన ప్రేమను అందించారు. ఈరోజు క్రొత్తగా, మొదటిసారిగా వచ్చినవారెవరు! (క్రొత్త సోదరసోదరీలను నిల్చోబెట్టడం జరిగింది) క్రొత్త పిల్లలైతే బాబాకు ప్రియమైనవారు. బాబా వారిని ప్రియమైనవారు, ప్రియమైనవారు అని అంటారు. బాబా మీ అందరికీ చాలా మధురమైన దృష్టిని మరియు ప్రియస్మృతులను కూడా ఇచ్చి ఇలా అన్నారు, పిల్లలు ఒక్కొక్కరికీ నా తరఫున ఇలా అంటూ (దగ్గరకు తీసుకుని) ప్రియస్మృతులను ఇవ్వండి. అందరినీ బాబా తరఫున హృదయానికి హత్తుకుంటున్నాము ఎందుకంటే మేము అక్కడ చూసాము, దానిని ఇక్కడే చెయ్యగలము. మరి అందరికీ బాబా తరఫున మధురాతి మధురమైన కౌగిలింత.

హెలో. మన మధురమైన జానకి దాదీగారు కూడా కూర్చుని ఉన్నారు, రతన్‌మోహిని దాదీ కూడా ఉన్నారు. మధువనంవారు కూడా ఎంతో ప్రేమతో కూర్చుని ఉన్నారు. వారి ముఖాలే చెప్తున్నాయి.

**దాదీ జానకి:–** దాదీ, ఏమి చెప్పమంటారు, బాబా వండర్‌ఫుల్, మీరు తక్కువేమీ కాదు. ఏది ఏమైనాకానీ మీరు మా మనసులోని భావనలను, ప్రేమను బాబా వద్దకు చేర్చారు, బాబా కూడా ఎంతో ప్రేమతో మిలనం జరిపారు. డ్రామాలో ఏది జరుగుతుందో అందులో కళ్యాణం ఇమిడి ఉందని బాబా అంటారు. మేమంటాము, బాబా, మీరెంత మధురమైనవారు! బాబా మధురమైనవారు మరియు మనల్ని మధురంగా చెయ్యడానికి ఇంతటి మధురమైన మాటలను వినిపించి మనల్ని మోహితుల్ని చేసారు, శాంతింపజేసారు. దాదీ, మీరు బాబా సందేశాన్ని వినిపించి మా మనసులకు శక్తినిచ్చారు. దాదీ, ఇప్పుడు మా మనసు ఎలా ఉందంటే ఏమి చెప్పను! మీరు ముంబయిలో ఉన్నారు. మీరక్కడ కూర్చుని కూడా బాబాను విడిచిపెట్టలేదు, మేము కూడా విడిచిపెట్టలేదు. బాబాను ప్రేమ చెయ్యండి.

**గుల్జార్ దాదీ:–** అందరూ ప్రేమను ఇస్తున్నారు, అది బాబా చూస్తున్నారు. బాబాతోపాటు మీరు కూడా గుర్తుంటారు. మోహినీ అక్కయ్యా! మిమ్మల్ని మీరు మంచిగా చేసుకుని కూర్చున్నారు. మీ ఆరోగ్యం చాలా బాగా మెరుగుపడటాన్ని చూసి మేము సంతోషిస్తున్నాము. జీవించి ఉండండి, వర్ధిల్లండి.

**నిర్వైర్ అన్నయ్య ముంబయి నుండి అందరికీ స్మృతిని ఇచ్చారు:–** ఓం శాంతి. సోదరసోదరీలందరికీ ఓం శాంతి.

సభలో ఉన్నవారు, దేశవిదేశాలలో వింటున్నవారందరికీ ఓం శాంతి. దాదీ మీ శుభ సంకల్పాన్ని విన్నారు మరియు దాదీగారికి ధైర్యాన్ని కూడా ఇచ్చారు, ఆరోగ్యాన్ని కూడా ఇచ్చారు కనుక దాదీ ప్రత్యేకంగా దీనికోసం తయారై మీ ఎదుటకు వచ్చారు. సోదరసోదరీలందరినీ చూసి చాలా మంచిగా అనిపిస్తుంది. ఈశ్వరీయ పరివారం ఎంత విశేష పరివారము. ఈశ్వరీయ పరివార సంగఠన ఎంతో విశేషమైనది. ఈ సంగఠనకు ఫలస్వరూపంగానే పూర్తి విశ్వం యొక్క కళ్యాణం జరుగనుంది, ఇదే పిల్లల నుండి బాబా కోరుకుంటున్నది. అందరికీ అభినందనలు, అభినందనలు. కరుణ అన్నయ్యకు ప్రత్యేకమైన థ్యాంక్స్, ముంబయికు అన్నయ్యలను పంపించి ఇటువంటి మిలనానికి ఏర్పాటు చేసారు.

**దాదీ జానకి:–** మీకు ధన్యవాదాలు, నీలూ సోదరికి ధన్యవాదాలు, యోగిని అక్కయ్య, నీలూ అక్కయ్య అందరికీ థ్యాంక్స్.

**డా. అశోక్ మెహతా:–** ఓం శాంతి. మన అతి ప్రియమైన దాదీ చాలా బాగున్నారు, మీ ఎదురుగా ఉన్నారు. దాదీజీ ఆరోగ్యం మంచిగా ఉంది, మంచిగా కోలుకుంటున్నారు కూడా. దాదీగారు త్వరలోనే మీ మధ్యకు చేరుకుంటారు.

**యోగిని అక్కయ్య:–** దాదీ, బాప్‌దాదా ఇక్కడకు విచ్చేసినట్లుగా మాకనిపిస్తుంది. డైమండ్ హాలంతా ఇక్కడ కనిపిస్తుంది. దాదీ జానకి అన్నారు, బాబా మిమ్మల్ని నిమిత్తంగా చేసి మా అందరితో కలయిక జరిపారు. నీలూ అక్కయ్య దాదీగారిని చాలా చక్కగా చూసుకుంటున్నారు. (ఇక్కడ బాబా కోసం 21 రకాల భోగ్‌ను తయారు చేసాము)

**గుల్జార్ దాదీ:–** మధువన నివాసీ సోదరీసోదరులకు, భాగ్యశాలి మధువన నివాసీ సోదరీసోదరులకు ప్రియస్మృతులు.

**నిర్వైర్ అన్నయ్య:–** దాదీగారు, అందరి హృదయము, అందరూ ఏమి కోరుకుంటున్నారో అది బాబా తప్పకుండా వింటున్నారు మరియు బాబా పిల్లల మాటను తప్పకుండా నెరవేరుస్తారు. దాదీగారు పూర్తి ఆరోగ్యంగా అయ్యి తిరిగి మధువనానికి వస్తారు. బాబా ప్రోగ్రాములన్నీ చాలా చాలా సుందరంగా అవుతాయి. దాదీ, డాక్టర్లందరూ దాదీ ఆరోగ్యం చాలా బాగుందని చెప్పారు. దాదీ చాలా సంవత్సరాల వరకు ఈశ్వరీయ సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్తారు.

**గుల్జార్ దాదీ:–** మీ అందరి ఆశీర్వాదాలతో, మీ అందరి శుభ సంకల్పాలతో, బాబా సహాయంతో మేము త్వరత్వరగా కోలుకుని మధువనానికి వస్తాము. దాదీ మిమ్మల్ని హత్తుకుంటున్నారు.

**విశ్వంలోని సోదరసోదరీలందరికీ పెద్దన్నయ్యలు మరియ దాదీల సందేశము:**

**రమేష్ అన్నయ్య:–** బాబా మనందరికీ "నథింగ్ న్యూ" (క్రొత్తేమీ లేదు) అన్న పాఠాన్ని పక్కా చేయించారు. మరి నథింగ్ న్యూ ప్రకారంగానే ఈనాటి ప్రోగ్రాం జరిగింది. మాకిది బాగా నచ్చింది. ఇక్కడ ప్రోగ్రాము జరిగితే వేరే సెంటరులో చూస్తాము అలాగే ఈరోజు ఇక్కడివారంతా ముంబయి నుండి పూర్తి ప్రోగ్రామును చూసారు. చేసేవారు చేయించేవారు అయిన బాబా యొక్క ఈ దృశ్యం డ్రామా ప్లాన్ అనుసారంగా బాబా చాలా చక్కగా అనుభవం చేయించారు. ఎవరైతే అవ్యక్త స్థితిలో ఉండి బాబాను గుర్తు చేస్తారో వారికి బాబా అవ్యక్త అనుభవాలు చేయిస్తాను అని చెప్పారు. మరి మీ అందరికీ ఈనాటి కోసం చాలా చాలా అభినందనలు. బాబా జ్ఞానం ప్రకారం ఏదీ క్రొత్త కాదు. కల్ప క్రితం ఏ పిల్లలైతే బాబా వద్దకు వచ్చారో, అటువంటి పాత క్రొత్త పిల్లలందరికీ అభినందనలు, శుభాకాంక్షలు.

**బృజ్ మోహన్ అన్నయ్య:–** మన ప్రియమైన బాబా కళ్యాణకారి బాబా. సమయానుసారంగా మనల్ని గమ్యానికి దగ్గరగా తీసుకువెళ్ళడానికి ప్రేమ చేస్తున్నారు. 44 సంవత్సరాలుగా బాబా రావడం, మనం కలవడం మనకు అలవాటైపోయింది. నేనెందుకు వస్తున్నాను అని బాబా అంటారు? మీరూ పైకే పదండి. మరి ఈనాటి అనుభవం ఎంత బాగుంది. మనమందరమూ గుల్జార్ దాదీగారి మాధ్యమంతో బాబాను కలుసుకున్నాము. బాబా ఎలా ప్రతి ఒక్కరితో మాట్లాడారు, కలుసుకున్నారు, శక్తినిచ్చారు, సంతృప్తి పరిచారు అని దాదీ చెప్పారు. ప్రతి ఒక్కరి నయనాలు బాష్పాలతో నిండి ఉన్నాయని కూడా దాదీ చెప్పారు. అలా చెప్తూ ఉన్నప్పుడు నిజంగానే మనందరి నయనాలు నిండుగా ఉన్నట్లుగా అనిపించింది. సమయానుసారంగా బాబా కోరుకునేదేమిటంటే, ఎదురుగా ఉంటే ఎలా మిలనం జరుపుకుంటామో అలాగే అవ్యక్త మిలనాన్ని జరుపుకోవాలని

కోరుకుంటున్నారు. ఇన్ని స్థానాలనుండి వచ్చిన సోదరసోదరీలకు కొంచెం కూడా బాబా రాలేదు అన్న భావన రాకూడదు! బాబా చాలా విచిత్ర రూపంతో మిలనం జరిపారు. ఈ అనుభవం కూడా చాలా బాగుంది. పూర్తి విశ్వంలోని సోదరసోదరీలు టి.వి ద్వారా చూస్తున్నారు. ఈ మిలనం చాలా చక్కని అనుభవం చేయించింది. ఈ విధమైన మిలనాన్ని కూడా మనం సమయానుసారంగా జరుపుకోవలసి ఉంటుందని బాబా సూచన ఇచ్చి ఉన్నారు. ఈరోజు విన్న శాంతి మురళిని మనమందరమూ అనుభవంలోకి తీసుకురావాలి. మనమంతా ముందుకు వెళ్తూ ఉండాలి మరియు ఈ కార్యం త్వరగా సంపన్నం కావాలి.

**దాదీ రతన్ మోహిని:–** ఇప్పుడైతే మనమందరమూ అనుభవం చేసాము. బాబా చూడండి పిల్లల కోరికను ఎలా తీరుస్తారో! మరి పిల్లలైన మనపై బాబా ఎంత దయా హృదయులు! పిల్లలు వచ్చారు కానీ నిరాశతో వెళ్ళకూడదు అని బాబా అనుకున్నారు, బాబా సదా పిల్లల ఆశను పూర్తి చేస్తారు. బాబా మనపై పెట్టుకున్న ఆశలను తీర్చాలి. మనం త్వరత్వరగా సంపన్నంగా అవ్వాలని బాబా కోరుకుంటున్నారు. బాబాను చాలా ప్రేమతో గుర్తు చెయ్యండి, ఎంతగా బాబా మాటలను లోపలకు తీసుకోండంటే బాబా ఏది చెప్తే అలా చేసేవారిగా అవ్వాలి. ఇలా మనం త్వరత్వరగా సంపన్నులుగా అయ్యి బాబాకు ప్రేమకు ఋజువును ఇద్దాము, అప్పుడు చూడండి బాబా మనల్ని ఎంత ప్రేమగా తమ ఒడిలో కూర్చోబెట్టుకుని ఎగిరేట్లు చేస్తారు. ఇటువంటి శుభ భావనలతో ఈరోజును గుర్తు చేసుకుంటూ స్వయాన్ని సంపన్నంగా చేసుకునేందుకు సంపూర్ణ పురుషార్థము చేస్తూ సదా బాబాకు ధన్యవాదాలు చెప్పుకుంటూ ఉండండి.

**దాదీ జానకి:–** పూర్తి విశ్వం మన ఎదురుగా ఉంది, మనం విశ్వం ఎదురుగా ఉన్నాము. ఇది అద్భుతమైన డ్రామా. నేను బాబాకు ఎంతని ధన్యవాదాలు చెప్పను! నా బాబా, మధురమైన బాబా, మీరు మా జీవిత యాత్ర సఫలమవ్వడానికి ఆది నుండి అంతిమం వరకు ఎంత తోడును ఇచ్చారు. బాబా వరదానంలో చెప్పారు, నా ఈ సంతానము సదా తోడుగా నిలిచారు మరియు సాక్షిగా అయ్యి పాత్రను నిర్వహిస్తున్నారు. ఈ రెండు మాటలు మా జీవిత యాత్రలో ఎంతగా తోడుగా నిలుస్తున్నాయంటే, బాబా నా తోడుగా ఉన్నారు, ఏ నిమిషంకానీ, క్షణంకానీ నేను ఒంటరిగా ఉన్నది లేదు. చిన్నని ఆత్మ, అందులో 84 జన్మల పాత్ర నిండి ఉంది.

ఈరోజు మురళిలో సేవా ప్రకారాలు వివరించారు, అన్ని రకాల సేవలను చేసే అదృష్టాన్ని బాబా నాకిచ్చారు. ఈ ఆత్మతో ఈ ఫలానా సేవ బాబా చేయించుకోలేదు అన్న సేవ లేనేలేదు. బాబా ఏ డైరెక్షన్లు ఇస్తారో, అర్థం చేయిస్తారో, అది వెళ్ళి ఇతరులకు అర్థం చేయించకపోతే బాబా టిఫిన్ తిననిచ్చే వారు కాదు. జ్ఞాన భోజనాన్ని చెవులతో విన్నారు, నోటితో బ్రహ్మా భోజనాన్ని స్వీకరించారు, ఆ శక్తి మనందరినీ నడిపిస్తుంది. మన తోడు, ఆధారము, సహయోగి బాబా, బాబా తోడు లేకపోతే ఒంటరి ఆత్మ అయిన మనం పరంధామానికి ఎలా వెళ్తాము.

ఇంటికి వెళ్ళాలంటే కలిసి వెళ్ళాలి, బాబాతో కలిసి వెళ్ళాలి, ఊరేగింపులో కాదు. కలిసి వెళ్ళడంలోనే రాయల్టీ ఉంది. బాబా నాకు తోడుగా ఉన్నారు, నేను కలిసి వెళ్తాను. ఇప్పుడు సమయం కొద్దిగా ఉంది. సమయానికి చాలా విలువను ఉంచాలి. ఏ సమయమైనా వినాశకాలం రావచ్చు. మనం వినాశకాలే నిశ్చయబుద్ధితో విజయులుగా అయ్యి వైజయంతి మాలలోకి వస్తున్నాము. నిశ్చయబుద్ధితో, నిశ్చిత విధి గురించి నిశ్చలంగా ఉంటూ సుఖము, శాంతి, ఆనందము, ప్రేమతో సంపన్నమైన జీవితాన్ని తయారు చేసుకుంటున్నాము. మీరందరూ అనుభవం చేసారు, బాబా ఏదీ మిస్ కానివ్వరు. ఇది కూడా బాబా అద్భుతము. అచ్చా. ఓం శాంతి.

ప్రాణప్రదమైన అవ్యక్తమూర్త తల్లితండ్రి బాప్‌దాదాకు అతి గారాల పిల్లలు, సదా బాప్‌దాదా ప్రేమలో ఇమిడిపోయే దేశవిదేశాలలో ఉన్న సర్వ బ్రాహ్మణకులభూషణులైన సోదరసోదరీలు,

ఈశ్వరీయ స్నేహ సంపన్నమైన స్మృతిని స్వీకరించండి.

తర్వాత సమాచారము - మీరందరూ ఈరోజు విశేషంగా బాప్‌దాదాను ఆహ్వానించడానికి తమ తమ స్థానాలలో ఛాత్రకులై సాకారంలో అవ్యక్త మిలనం జరుపుకునే ఆశతో కూర్చుని ఉండవచ్చు. కానీ డ్రామాలోని విధి, బాప్‌దాదా సమయానుసారంగా పిల్లలైన మన స్థితిని అచలంగా నిశ్చలంగా చేసుకోమని, అవ్యక్త వతనవాసులై అవ్యక్త రూపంలో మిలనము చేసుకోమని విశేషమైన సూచనను ఇస్తున్నారు. అదే విధంగా ఈరోజు మనమందరమూ అనుభూతి చేస్తున్నాము. దాదీ గుల్జార్‌గారి ఆరోగ్యం మంచిగా ఉన్నప్పటికీ చాలా బలహీనంగా ఉన్నారు, అయినా కానీ ఎంతో ధైర్యంతో సభలోకి వచ్చారు, బాప్‌దాదాను ఆహ్వానించే పాటను పెట్టారు, కానీ కొద్ది సమయంలోనే దాదీగారికి ఆ ఆల్‌మైటీను తమలో ధారణ చేసుకోవడం కష్టంగా అనిపించింది, కనుక దాదీగారిని స్టేజీ మీదనుండి గదిలోకి తీసుకువెళ్ళారు. అప్పుడు మనమందరమూ బాప్‌దాదా అవతరించిన పాత వీడియోను చూసాము. ఇదంతా డైరెక్టుగా చూస్తూ, వింటూ ఉన్నవారందరికీ తెలుసు. దాదీలు మరియు ముఖ్యమైన సోదరులు స్టేజీపైన యోగం చేయిస్తూ ఉన్నారు. గుజరాత్‌వారి సేవా టర్న్, దేశవిదేశాల నుండి షుమారుగా 20-21వేలమంది సోదరసోదరీలు శాంతివనానికి చేరుకున్నారు. రెండు హాళ్ళు నిండిపోయాయి. అందరూ ఎంతో ఏకాగ్రచిత్తంతో, శక్తిశాలి వాతావరణంలో బాప్‌దాదా యొక్క అవ్యక్త మహావాక్యాల పాత వీడియో చూస్తున్నారు. కొద్ది సమయం తర్వాత దాదీగారు సభలోకి వస్తున్నారన్న సందేశం వచ్చింది. దాదీగారు తిరిగి సభలోకి వచ్చిన సంతోషంలో సభ అంతా చప్పట్లతో మారుమ్రోగిపోయింది. అందరూ సంతోషంతో నాట్యం చేస్తున్నారు. తర్వాత దాదీగారు బాబాకు భోగ్ స్వీకరింపజేసారు, బాప్‌దాదా సభలోకి విచ్చేసారు, ఎంతో ప్రేమతో చేయి ఊపుతూ అందరికీ వరదానీ దృష్టిని ఇచ్చారు. ఆ తర్వాత ఈ మహావాక్యాలను ఉచ్ఛరించారు:

**"సదా సంతోషంగా ఉండే అదృష్టవంతులైన పిల్లలకు చాలా-చాలా-చాలా-చాలా ప్రియస్మృతులు. సదా సంతోషంగా ఉండండి మరియు చాలా సంతోషాలను పంచండి. ఒక్కొక్కరికి బాప్‌దాదా విశేషమైన ప్రేమను ఇస్తున్నారు. సర్వులకు ప్రియులుగా దేహభానము నుండి అతీతులుగా అయ్యి బాబాను తమ హృదయంలో ఇముడ్చుకుని ప్రతి అడుగును వేయండి. దేశం కావచ్చు, విదేశం కావచ్చు అందరికీ, పిల్లలు ఒక్కొక్కరికీ బాప్‌దాదా ప్రియస్మృతులు అందగలవు. అందరితోపాటు గుజరాత్ నివాసులకు కూడా విశ్వంలోని సర్వాత్మలతో కలిపి ప్రియస్మృతులు."**

**"పాత సంవత్సరానికి వీడ్కోలు చెప్పడంతో పాటు స్వప్నమాత్రంలోనైనా ఉన్న బలహీనతను విడిచిపెట్టి ఉల్లాస-ఉత్సాహాల గుణాలను ధారణ చేసుకునేందుకు దృఢతా సంపన్న సంకల్పం చేసి సదా వాహ్ వాహ్‌గా ఉండండి, రోజూ అమృతవేళ ఆ సంకల్పాన్ని రిపీట్ చేసుకున్నట్లయితే బాప్‌దాదా నుండి ఎక్స్‌ట్రా సహాయం లభిస్తుంది"**

బాప్‌దాదా పిల్లలందరినీ చూసి సంతోషిస్తున్నారు. మెజారిటీ పిల్లలందరూ సంతోషంగా కనిపిస్తున్నారు. ప్రతి ఒక్కరి హృదయంలో బాప్‌దాదా ఉన్నారు. ఎలా అయితే పిల్లలు స్నేహమనే విమానంలో ఇక్కడకు చేరుకున్నారో అలాగే బాప్‌దాదా కూడా పిల్లలందరి స్నేహ మూర్తిని చూసి సంతోషిస్తున్నారు. వాహ్ స్నేహీ పిల్లలూ వాహ్! పిల్లలు ప్రతి ఒక్కరి మస్తకంలో ప్రకాశిస్తున్న సంతోషం కనిపిస్తుంది. ఇటువంటి సంతోషమయ పిల్లలను చూసి బాబా కూడా మనసులో వాహ్ పిల్లలూ వాహ్! అని పాటను పాడుతున్నారు. ప్రతి ఒక్కరి మస్తకంలో మెరుస్తున్న బిందు ఆత్మ కనిపిస్తుంది. ప్రతి ఒక్కరి హృదయాలలో దిలారాముడైన బాబా కనిపిస్తున్నారు. బాప్‌దాదా కూడా పిల్లలు ప్రతి ఒక్కరినీ చూసి సంతోషిస్తున్నారు మరియు మనసులో వాహ్ పిల్లలూ వాహ్! అని పాటను పాడుతున్నారు. ప్రతి ఒక్కరి మనసులలో స్నేహము ఉంది.

అందరూ ఈరోజు పాత సంవత్సరానికి వీడ్కోలు చెప్పి క్రొత్త సంవత్సరాన్ని నయనాలలో నింపుకున్నారు. బాప్‌దాదా అడుగుతున్నారు – అందరూ ఈరోజు తమలో ఏదో ఒక విశేషతను ధారణ చేసుకుని సాధారణతను విడిచిపెట్టారా? ఈ క్రొత్త సంవత్సరంలో పురుషార్థీ జీవితానికి అవసరమైన విశేషతను సంకల్పంలోకి, స్మృతిలోకి తీసుకువచ్చారా? పాతది విడిచి క్రొత్తది ధారణ చేసారా? ప్రతి ఒక్కరూ తమ సంస్కారాలలో నవీనతను ఆలోచించారా? లేక ధారణ చేసారా? విడిచిపెట్టడం కూడా వచ్చు, ధారణ చేసుకోవడం కూడా వచ్చు.

బాప్‌దాదాకు ప్రతి ఒక్కరి ముఖంలో ఇప్పుడు ఈ సమయంలో స్నేహము, మిలనము యొక్క దృశ్యాలు కనిపిస్తున్నాయి. మీరందరూ కూడా ఈరోజంతటిలో ఏదైనా విడిచి ఏదైనా ధారణ చేసారా? బాప్‌దాదా మెజారిటీ పిల్లలను ఈ సమయంలో సంతోషంగా చూస్తున్నారు మరియు ఏ పాటను పాడుతున్నారు? వాహ్ పిల్లలూ వాహ్! ఈరోజు పిల్లలు ప్రతి ఒక్కరూ ఏదో ఒకటి విడిచిపెట్టాలి మరియు ఏదో ఒక క్రొత్త గుణాన్ని ధారణ కూడా చెయ్యాలి. చెయ్యగలరా? చెయ్యగలము అని అనుకునేవారు చేతులెత్తండి, చెయ్యగలరా? ఇప్పటినుండి అందరి మస్తకంలో ఉల్లాస ఉత్సాహాల అలను చూస్తున్నాము. ఇప్పుడున్న ఈ అల సదా ఉండాలి, ఈ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ ఉంచండి. మీ మనసులో ఏదో ఒక విశేష ఉల్లాసాన్ని తీసుకురండి మరియు ఆ ఉల్లాసము సదా ఉంటుందా లేక మారుతుందా అని పరిశీలించుకుంటూ ఉండండి. పిల్లలు ప్రతి ఒక్కరి ముఖంలో సదా ఏదో ఒక గుణాన్ని ధారణ చెయ్యాలన్న ఉల్లాసాన్ని బాప్‌దాదా చూడాలనుకుంటున్నారు, గుణాలు ధారణ చేసినప్పుడు అవగుణాలు సమాప్తం అయిపోతాయి కదా. బాప్‌దాదా ఈరోజు సంతోషంగా ఉన్నారు. పిల్లలందరూ ఏదైనా విశేషమైన బలహీనతను, ఏదైతే మీరు వద్దనుకుంటున్నా కానీ వచ్చేస్తుందో, ఆ సంకల్పాన్ని, ధారణను ఈరోజు, ఈ సమయంలో దృఢ సంకల్పం ద్వారా విడిచిపెట్టగలరా? విడిచిపెట్టగలరా? విడిచిపెట్టగలము అని భావించేవారు చేతులెత్తండి. చేతులైతే బాగా ఎత్తుతున్నారు, ధైర్యమును ఉంచారు మరియు బాబా సహాయము కూడా మీకు తోడుగా ఉంటుంది. అందరూ దేనినైతే మనస్ఫూర్తిగా వదలాలి అని అనుకుంటున్నా కానీ ఆలోచనలలోనే ఉండిపోతుందో దానిని ఈరోజు దృఢ సంకల్పంతో బాబాకు ఇవ్వగలరా? ఇవ్వగలరా? చేతులెత్తండి. ఇవ్వగలిగితే మళ్ళీ తిరిగి తీసుకోవద్దు. దానికోసం బాప్‌దాదా విశేషంగా అమృతవేళ విశేషమైన సహాయాన్ని అందిస్తారు ఎందుకంటే పిల్లలు ప్రతి ఒక్కరూ ఏదో ఒకటి వదలాలని అనుకుంటున్నారు, కానీ..., కానీలో చాలా విషయాలు ఉన్నాయి. ఈరోజు ఎవరిలో ఏ బలహీనత అయితే ఉందో, ఏమీ లేకపోతే అభినందనలు. ఒకవేళ కొంచెమైనా స్వప్నమాత్రంలోనైనా ఉంటే ఈరోజు దృఢ సంకల్పంతో బాబాకు ఇచ్చేయండి. ఇవ్వడం వచ్చు కదా! సంకల్పం చెయ్యండి, ఈరోజు ఈ దృఢ సంకల్పం చేసినట్లయితే ఈరోజు చేసిన దృఢ సంకల్పానికి మీ అందరికీ ఎక్స్‌ట్రా సహాయం లభిస్తుంది. ఉదయం అమృతవేళ, అమృతవేళ చేసాక సంకల్పాలను పరిశీలించుకోండి మరియు మనసులో దృఢ సంకల్పం చేసుకోండి అప్పుడు బాప్‌దాదా నుండి ఎక్స్‌ట్రా సహాయం లభిస్తుంది. సత్యమైన హృదయంతో, అంతే కానీ అవుతుందో లేదో చూస్తాను అని అనుకుని చెయ్యద్దు! సత్యమైన హృదయంతో ఒకవేళ సంకల్పం చేసినట్లయితే తప్పకుండా ఎక్స్‌ట్రా సహాయం లభిస్తుంది ఎందుకంటే క్రొత్త సంవత్సరం ప్రారంభమవుతుంది. బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారంటే పిల్లలందరూ క్రొత్త సంవత్సరం ఆరంభం అవ్వగానే ఉదయమే తమ హృదయంతో పురుషార్థం చెయ్యండి అప్పుడు సహాయం కూడా లభిస్తుంది. రేపు ఉదయం దృఢ సంకల్పం చెయ్యండి, విడిచిపెట్టాలి అని దృఢతా సంపన్న సంకల్పం చెయ్యండి ఎందుకంటే బాప్‌దాదా ఏమి చూసారంటే సంకల్పం అయితే అందరూ చేస్తారు, కానీ సంకల్పంతో పాటు రోజూ ఆ బలహీనతను బాబాకిచ్చేసి దృఢ సంకల్పం చెయ్యడము, ఉల్లాస ఉత్సాహాల గుణాలు ధారణ చేసుకుని 'చెయ్యాల్సిందే' అన్న దృఢ సంకల్పం చేసి, చేసి

చూపించాల్సిందే, చెయ్యాల్సిందే, ఇందులో ఎవరైనా మహారథుల సహాయం కావాలంటే కూడా తీసుకోవచ్చు.

ఈరోజు దృఢత దివసంగా జరుపుకోండి. జరగాల్సిందే, చెయ్యాల్సిందే. చేద్దాములే అని అనద్దు, చెయ్యాల్సిందే, ఇందులో బాప్‌దాదా మీకు సహాయకులుగా ఉన్నారు. ఉత్సాహాన్ని ఢీలాపర్చవద్దు, రోజూ రిపీట్ చేసుకోండి. బలహీనతను బాబాకు ఇచ్చేయండి, ఇచ్చిన వస్తువును మళ్ళీ తిరిగి తీసుకోరు. మెజారిటీ పిల్లలు కోరుకుంటున్నారు, అది బాప్‌దాదా చూసారు, కానీ మీ బలహీనతను బాబాకు ఇచ్చేయండి, ఇచ్చిన వస్తువును మళ్ళీ తిరిగి తీసుకోకూడదు. మెజారిటీ పిల్లలు కోరుకుంటున్నారు, అందుకు బాప్‌దాదా సంతోషిస్తున్నారు కానీ కోరికతో పాటు కావలసిన శక్తి వైపుకు అటెన్షన్‌ను తక్కువగా ఇస్తున్నారు. అయిపోతుందిలే... ఇది మధ్యలో విఘ్నం వేస్తుంది. దృఢ సంకల్పాలను మీ తోడుగా పెట్టుకోండి. మరి ఈరోజు పాత సంవత్సరం వెళ్ళిపోతుంది, క్రొత్తది వస్తుంది, ప్రతి ఒక్కరూ తమ మనసులో ఏదో ఒక దృఢ సంకల్పాన్ని చెయ్యండి, విడిచిపెట్టాలి, మీ మనసులో ఆలోచించండి కానీ, నేను చేసిన సంకల్పం దృఢంగా ఉన్నదా అని రోజూ అమృతవేళ తర్వాత దానిని పరిశీలించుకుంటూ ఉండండి. ఎందుకంటే ఇందులో అలక్ష్యము కూడా వస్తుంది. మరి ఈరోజు ఏదో ఒక శ్రేష్ఠ ధారణ మీ మనసులో చేసుకోండి మరియు రోజూ అమృతవేళ దానిని రిపీట్ చేసుకోండి, ఇచ్చిన వస్తువును మళ్ళీ తిరిగి తీసుకోకూడదు ఎందుకంటే బాప్‌దాదా రానున్న సమయాన్ని చూసి ప్రతి ఒక్కరి సంకల్పంలో దృఢత్వం కావాలి అని చెప్తున్నారు, చేసిన సంకల్పం ఎంత వరకు పూర్తయ్యింది అని రిజల్టు చూసుకోండి. ఒకవేళ పర్సంటేజ్ తక్కువగా ఉంటే, మొదట్లో ఉత్సాహం ఎంతగానో ఉంటుంది తర్వాత కొంచెం కొంచెంగా ఢీలా అవుతూ ఉంటుంది. ఢీలా అవ్వనివ్వద్దు. చేసి చూపించాల్సిందే అన్న దృఢ సంకల్పం చెయ్యండి. మీరు మాస్టర్ సర్వశక్తిమంతులు, సాధారణమైనవారు కాదు. కావున రేపు ఏదో ఒక దృఢ సంకల్పాన్ని ఎదురుగా తీసుకుని రండి మరియు రోజూ అమృతవేళ రిపీట్ చేసుకోండి, పరిశీలించుకోండి. బాప్‌దాదా నుండి సహాయాన్ని తీసుకుంటూ ఉండండి.

మరి అందరూ ఇప్పుడు సంతోషంగా కనిపిస్తున్నారు. ఇప్పుడు అందరూ సంతోషంగా ఉన్నారు కదా, చేతులెత్తండి. ఇప్పుడెలా అయితే ఉన్నారో అలాగే మీ స్థితిని గుర్తు తెచ్చుకుంటూ ఉండండి. ఇప్పుడు బాప్‌దాదా తోడు ఉంది, ఇలాగే మనసులో ఎప్పుడూ కలిసి ఉండండి. హృదయం యొక్క హృదయాభిరాముడు కదా. మరి ఈరోజు ప్రతి ఒక్కరూ తమ స్వ ఉన్నతి అనుసారంగా ఏదో ఒకటి పరిశీలించుకుని సంకల్పంలో పెట్టుకోండి మరియు రోజూ ఉదయం అమృతవేళ తర్వాత రిపీట్ చేసుకోండి. అచ్ఛా.

అందరూ సంతోషంగా ఉన్నారు కదా! ఇప్పుడు ఎలా అయితే సంతోషంగా ఉన్నారో, ఇప్పుడు సంతోషంగా ఉన్నారు కదా! సంతోషంగా ఉన్నట్లయితే చేతులెత్తండి. ఈ సమయాన్ని గుర్తుంచుకోండి. సంతోషంగా ఉన్న ఈ సమయాన్ని గుర్తుకు తెచ్చుకుంటూ ఉండండి. బాప్‌దాదా పిల్లలందరి ఫోటో తీస్తారు. ఆ ఫోటో సాధారణమైనదిగా ఉండదు. మరి సదా సంతోషంగా, సదా సంతోషంగా ఉంటారా? పక్కా? ఎంత పక్కా? సంతోషాన్ని అస్సలు వెళ్ళనివ్వద్దు. సంతోషంగా ఉండండి, సంతోషాన్ని పంచండి. బ్రహ్మాకుమార్, బ్రహ్మాకుమారీలు మీరు. మీ టైటిల్ ఏమిటి! నేను బ్రహ్మాకుమార్, బ్రహ్మాకుమారిని అని గుర్తుంచుకోండి. నేను సాధారణం కాదు. బ్రహ్మాబాబాను తెలుసుకున్నారు, వారిని చూడకపోయినా తెలుసుకున్నారు కదా! నా బాబా, ఎంతగా బాబాపై నావారు అని తీసుకువస్తారో, నా బాబా, నా బాబా, అంత సహజంగా గుర్తుంటుంది ఎందుకంటే నాది అన్నది ఎన్నటికీ మరపు రాదు. కావున బాబాను నావారిగా చేసుకోండి, నాది అన్నది మర్చిపోరు. బాప్‌దాదా ఇదే కోరుకుంటున్నారు, ఉదయాన్నే లేచి మీ ముఖాన్ని చూసుకోండి, మనసు యొక్క ముఖము, ఈ ముఖము కాదు. మనసు యొక్క ముఖాన్ని చూసుకోండి, బాబాకు నచ్చినట్లుగా ఉన్నదా? అచ్ఛా.

పిల్లలందరినీ చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు, వాహ్ పిల్లలూ వాహ్! అందరూ వాహ్ వాహ్ కదా. అవునా? వాహ్ వాహ్ కదా? రెండు రెండు చేతులెత్తండి. మరి సదా ఉంటారా లేక ఇప్పుడేనా? సదా వాహ్ వాహ్. బాబా సదా వాహ్ వాహ్‌గా అనిపిస్తారు కదా అందుకే గుర్తు చేసుకుంటారు కదా. మరి బాబా వాహ్ వాహ్ అయితే పిల్లలు కూడా వాహ్ వాహ్. ఉదయాన్నే లేచి నేను ఎటువంటి సంతానమును అని గుర్తు చేసుకోండి. వాహ్ వాహ్ సంతానమును. అచ్ఛా. సదా వాహ్ వాహ్ అంటారు కదా! ఇందులో అటెన్షన్ ఇవ్వాల్సి ఉంది, ఇందులో చేతులెత్తండి. ఉదయం లేవగానే ఈ వాహ్ వాహ్ పదాన్ని గుర్తు తెచ్చుకోండి. బాబా చూసి వాహ్ వాహ్. అచ్ఛా.

ఇక్కడకు వచ్చిన పిల్లలందరికీ బాప్‌దాదా విశేషంగా దృష్టినిస్తున్నారు, ఎందుకోసం? వాహ్ వాహ్‌గా ఉంటున్నందుకు. ఉంటారా? ఉంటారా? చేతులెత్తండి. ఉంటారు. కావున వాహ్ వాహ్ పదాన్ని మర్చిపోవద్దు. ఈ సభలో చేతులెత్తారు, మర్చిపోవద్దు. నేను ఎవరిని? వాహ్ వాహ్. సులభం కదా. నేనున్నదే వాహ్ వాహ్, అప్పుడేమవుతుంది? సంతోషము. ఏమి జరిగినా కానీ, అది వస్తుంది వెళ్తుంది, మీరెందుకు దానిని పట్టుకుని ఉంటారు? ఏ విషయమూ నిలవదు, వెళ్ళిపోతుంది. మీరెందుకు పట్టుకుంటారు? మరి రేపటినుండి రోజూ అమృతవేళ మీ ముఖాన్ని చూసుకోండి, లోపలి ముఖాన్ని, బయటి ముఖాన్ని కాదు. వాహ్ వాహ్‌గా ఉన్నానా అని పరిశీలించుకోండి. ఎందుకు? బాప్‌దాదా వాహ్ వాహ్ అయితే పిల్లలు ఏమవుతారు? వాహ్ వాహ్! కేవలం వాహ్ వాహ్ పదాన్ని గుర్తుంచుకోండి. ఎప్పుడైనా మూడ్ ఆఫ్ అయితే, వాహ్ వాహ్ పదాన్ని గుర్తుకు తెచ్చుకోండి. అచ్ఛా.

బాప్‌దాదా కలిసారు కదా! బాబాకు కూడా పిల్లలు లేనిదే శాంతి ఉండదు. బాప్‌దాదా అమృతవేళ అంతటా తిరుగుతూ పూర్తి పరివారానికి దృష్టిని ఇస్తారు. బాప్‌దాదాకు చుట్టి రావడానికి ఎంత సమయం పడుతుంది? ఎందుకంటే పిల్లలంటే ప్రేమ కదా! కావున రోజూ అమృతవేళ తర్వాత బాప్‌దాదా చుట్టి వస్తారు, అందరినీ చూస్తారు. అప్పుడు ఎలా కనిపిస్తారు? వాహ్ వాహ్! ఈ వాహ్ వాహ్ పదాన్ని మర్చిపోవద్దు. వాహ్ వాహ్! అచ్ఛా – పిల్లలు ఎవరు ఎక్కడున్నా, బాప్‌దాదా అందరినీ వాహ్ వాహ్ పిల్లలూ అంటూ తిరిగి వస్తారు. రోజూ అమృతవేళ లేచి ఏమని గుర్తు చేసుకోవాలి, నేను ఎవరిని? వాహ్ వాహ్ సంతానమును. ఏ విషయము వచ్చినా కానీ, దానిని వాహ్ వాహ్‌లో కలిపేయండి. విషయాన్ని ఉంచకండి. బాబా మరియు కేవలం మీరు. అచ్ఛా. గుడ్ నైట్.

ఈరోజు బాప్‌దాదా గుడ్‌నైట్ చెప్పారు. మీరూ పరస్పరంలో గుడ్‌నైట్ చెప్పుకుని పడుకోండి. పిల్లలందరూ ఎవరు ఎక్కడున్నా, అందరినీ బాప్‌దాదా చూస్తున్నారు. ఎంత సమయంలో చుట్టి రాగలరు? అందరికీ, నలువైపుల ఉన్న పిల్లలకు బాప్‌దాదా గుడ్‌నైట్ చెప్తున్నారు.

**సేవా టర్న్ మహారాష్ట్ర వారిది, మహారాష్ట్ర, ఆంధ్ర మరియు బాంబే నుండి 13 వేలమంది వచ్చారు:–** మంచిది, పేరే మహారాష్ట్ర, కనుక మహాన్‌గా ఉంటారు. ఉన్నారు, కానీ కొంచెం కొంచెం మర్చిపోతారు, కానీ ఉన్నారు. అచ్ఛా – గుడ్‌నైట్. ఈరోజు వెళ్ళి తిని పడుకోండి, గుడ్‌నైట్ గుర్తుంచుకోండి.

**డబుల్ విదేశీ సోదరసోదరీలు మరియు సింధీ సోదరసోదరీలు షుమారుగా 500మంది వచ్చారు:–** చూసాము. చాలా మంచి స్నేహీలు. సహయోగులు కూడా, స్నేహీలు కూడా. అచ్ఛా.

**మొదటిసారి వచ్చినవారు:–** (బాప్‌దాదా చేయి ఊపి అందరికీ దృష్టిని ఇచ్చారు)

**అచ్ఛా, నలువైపుల ఉన్న దేశవిదేశాల పిల్లలందరినీ బాప్‌దాదా ఎదురుగా పెట్టుకుని ప్రియస్మృతులు తెలుపుతున్నారు. బాప్‌దాదా ఎదురుగా అందరూ ఒక్క సెకండులో ఇమర్జ్ అయిపోతారు, అన్ని వైపులనూ బాబా చుట్టి వచ్చి పూర్తి బ్రాహ్మణ పరివారానికి ప్రియస్మృతులను తెలుపుతున్నారు.**

**నీలూ అక్కయ్యతో:–** వీరు మంచి సేవను చేసారు. వీరు చేసిన సేవా లాభము అందరికీ లభిస్తుంది. అన్ని సెంటర్లలో ఉన్న బ్రాహ్మణులకు లభిస్తుంది, మరియు ప్రేమతో చేస్తారు. వీరి మనసులో అందరి పట్ల ఎంతో ప్రేమ ఉంది. (మీరు వస్తూ ఉండండి, మేము ప్రేమతో సేవ చేస్తూ ఉంటాము) సరే. సంతోషంగా ఉన్నారు కదా! సదా సంతోషంగా ఉండండి.

**రేపు మోహిని అక్కయ్య పుట్టినరోజు:–** శుభాకాంక్షలు. ముందుకు వెళ్తున్నందుకు అభినందనలు.

ఎవరైతే వచ్చారో అందరికీ ప్రత్యేకమైన అభినందనలు.

**నిర్వైర్ అన్నయ్యతో:–** అందరూ సేవను బాగా చేసారు. సేవ యొక్క మేవ అందరికీ లభిస్తుంది.

**రమేష్ అన్నయ్యతో:–** (స్త్రీ శక్తిపై సీరియల్ తీసాము) సరే, చూస్తాము. (చాలా మంది స్మృతిని తెలిపారు) ఎవరెవరు స్మృతిని తెలిపారో వారిని బాప్‌దాదా గుర్తు చేసారని పేరు తీసుకుని చెప్పండి.

**డా. బనారసీ అన్నయ్యతో:–** వీరు కూడా రథానికి మంచి సేవను చేసారు. మనస్ఫూర్తిగా సేవ చేస్తారు, ఇది కూడా అందరికీ అనిపిస్తుంది. పేషంట్లకు భాసన కలుగుతుంది.